ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 38, పేజీలు : 12 వెల : 6.50

**నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు** 9లో

**ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి**



### జైల్లో ఉన్న సిసోడియా
# మళ్లీ అరెస్టు
**బెయిల్ పిటిషన్ విచారణ దశలో మరోకేసుకింద అరెస్టు చేసిన ఇడి**

**న్యూఢిల్లీ, మార్చి 9:** మద్యం కుంభకోణంలో సిబిఐ అరెస్టుచేసి ప్రస్తుతం తీహార్‌జైలులో ఉన్న మనీష్ సిసోడియాను మరో కేంద్ర దర్యాప్తుసంస్థ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన్ను అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి సిసోడియా బెయిల్ పిటిషన్ విచారణకు రానున్నతరుణంలో ఈ కీలకపరిణామం చోటుచేసుకుంది. రెండురోజులపాటు ఆయన్ను జైలులోనే విచారించిన ఇడి అధికారులు ఆయన్ను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త మద్యం విధానం రూపకల్పనలో చేతులు మారిన కోట్లాది రూపాయలను దారిమళ్లించారన్న అభియోగాలపై ఆయన్ను రెండురోజులపాటు ప్రశ్నించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రద్దుచేసిన ఈ పాలసీపై సిబిఐ ఇడి దర్యాప్తులకు సైతం ఆదేశాలు జారీచేయడంతో ఈ కుంభకోణంలో మహామహులందరి పేర్లు బయటికి వస్తున్నాయి.

సిబిఐ కోర్టునుంచి బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలుచేసిన తరుణంలో ఇడి అరెస్టు సిసోడియాకు మరింత సమస్యాత్మకం కానున్నది. శుక్రవారం ఆయన్ను మనీలాండరింగ్ కేసుల విచారణకోర్టులో హాజరుపరుస్తారు. అదేరోజు సిబిఐ కోర్టులో ఆయన బెయిల్‌పిటిషన్ విచారణకు రానున్నది. ప్రస్తుతం సిసోడియా తీహార్ జైలులో ≫2



గురువారం అహ్మదాబాద్‌లోని మోతెరా స్టేడియంలో సందడి చేసిన ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్

# సందడే సందడి..
### మోతెరా స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన ఉభయ దేశాల పిఎంలు మోడీ, ఆల్బనీస్

**అహ్మదాబాద్, మార్చి 9:** భారత్,ఆస్ట్రేలియాలమధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయిన నాలుగోటెస్టును రెండుదేశాల ప్రధాన మంత్రులు అర్థగంటసేపు వీక్షించారు. ప్రధాని మోడీతోపాటు భారత్ పర్యటనకు వచ్చిన ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్‌కూడా స్టేడియంకు వచ్చారు. ఇద్దరూ కలిసి మ్యాచ్ టాస్‌కి ముందు మైదానంలోప్రత్యేక వాహనంలో తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదంచేసారు. వాస్తవానికి మోడీ, ఆంటోనిలు ఇరుజట్ల కెప్టెన్లతోకలిసి టాస్ వేస్తారన్న వార్తలు వచ్చాయి. కామెంట్రీ బాక్స్‌లోకూర్చుని కాసేపు మ్యాచ్ కామెంట్రీ కూడా చెప్తారన్న పుకార్లు వచ్చాయి. కానీ ఇద్దరూ టాస్‌కి ముందు మైదానంలోకి వచ్చారు. తర్వాత గ్యాలరీలోకూర్చుని కాసేపు మ్యాచ్‌ని వీక్షించారు. మ్యాచ్ మొదలైన అర్థగంట తర్వాత నరేంద్రమోడీ స్టేడియంనుంచి వెలుపలికి ≫2

# విశ్వనగరంగా విజయవాడ
**● ఎత్తైన అంబేద్కర్ విగ్రహంతో పెరగనున్న నగర ప్రతిష్ట ● విగ్రహం తయారీకి 352 టన్నుల ఉక్కు,112 టన్నుల ఇత్తడి ● స్మృతివనంలో అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్ ● విజయవాడలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై సిఎం జగన్ సమీక్ష**



**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవ్యాప్తంగా విజయవాడ నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో భారతరత్న బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. అనుకున్నది అనుకున్నట్లు అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 నాటికి ఈ విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసే దిశలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. విగ్రహంతో పాటుగా స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. అత్యంత త్వరితగతిన ఈ విగ్రహం, స్మృతివనం విజయవాడ నగరానికే కాదు,రాష్ట్రానికి వన్నె తీసుకుని వచ్చే దిశలో తీర్చిదిద్దుతామన్నారు. విజయివాడలోని స్వరాజ్‌మైదానంలో 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు.విగ్రహ పీఠంతో కలిపి మరో 10అడుగులకు పైనే ఉండే విధంగా విగ్రహం రూపుదిద్దుకుంటుంది.ప్రపంచ నగరాల స్థాయిలో విజయవాడను చేర్చే విధంగా ఈ విగ్రహ నిర్మాణం జరుగుతుంది.

విస్తారమైన స్మృతివనం,రెండువేల మందికిపైగా కూర్చునే విధంగా ఇండోర్ ఆడిటోరియంను (కన్వెన్షన్ సెంటర్),గ్రంథాలయం,పలు స్మృతి అంశాల ప్రదర్శన, బహిరంగ సభా నిర్వహణకు అనువైన ప్రాంతాలను ఏర్పాటు చేసే ప్రణాళికను మైదానం ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోంది. సమావేశంలో స్మృతివనంలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయని వారు సిఎం జగన్‌కు వివరించారు. అన్ని స్లాబు వర్కులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు. విగ్రహానికి సంబంధించి దాదాపుగా పనులు పూర్తి అయ్యే స్థితికి వచ్చాయని, ఎందుకంటే ఈ విగ్రహానికి సంబంధించిన విగ్రహ విడిభాగాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. విగ్రహ విడి భాగాలు ఇప్పటికి సిద్ధంగా ఉన్నందున వీటిని ఒక్కొక్కటిగా అమర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పనిని ప్రారంభించి 13 దశల్లో విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. విగ్రహ నిర్మాణానికి 352 మెట్రిక్ టన్నుల ఉక్కు,112 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విగ్రహం తయారీతో పాటు దాని చుట్టూ సివిల్ వర్క్స్, సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే పనులను అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విగ్రహం నిర్దేశిత లక్ష్యానికి పూర్తవుతుందని అధికారులు స్పష్టం చేసారు. అధికారుల వివరణకు స్పందన సిఎం జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రగతిలో శాశ్వతంగా నిలిచిపోయే శాశ్వతమైన ప్రాజెక్టు అన్నారు. అందువలన విగ్రహ నిర్మాణంతో సహా మిగిలిన నిర్మాణాలు అంతే నాణ్యతతో ఉండాలన్నారు.స్మృతివనంలో ఏర్పాటవుతున్న కన్వెన్షన్ సెంటరు కుడా అత్యంత ప్రధానమైనదన్నారు.నిర్మాణంలో నాణ్యతతో పాటుగా సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అధికారులు పనులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.పనుల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. అంబేద్కర్ ఎత్తయిన విగ్రహం, స్మృతివనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఉండాలన్నారు.రాజధాని విజయవాడ నగరం నడిబొడ్డున మనం నిర్మిస్తున్న ఈవిగ్రహం అధికసంఖ్యలో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తుందన్న ఆంక్షాంక్షను సిఎం జగన్ వ్యక్తంగా చేసారు.భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించడంతో పాటు చదువు విలువను, పరిశ్రమ విలువను తెలిపిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన స్మృతులను విజయవాడ నగరంలోను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పరిశోధక విద్యార్థులకు అంబేద్కర్ స్మృతివనం అధ్యయనానికి, ≫2



సిఎం జగన్‌నుంచి బిఫారాలు అందుకున్న అధికార పార్టీకి చెందిన ఏడుగురు ఎంఎల్‌సి అభ్యర్థులు

### ఎమ్మెల్సీ ఎన్నికలకు
# నామినేషన్లు దాఖలు
**వైఎస్సార్సీ అభ్యర్థులకు బిఫారాలు అందజేసిన సిఎం జగన్**

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎమ్మెల్యే కోటా నుంచి శాసనమండలికి పోటీ చేసే ఏడుగురు అభ్యర్థులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బిఫారాలను గురువారం అందజేసారు.రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 6వ నోటిఫికేషన్ విడుదలైంది.మార్చి 13 వరకు నామినేషన్ల స్వీకరణ,14న పరిశీలన,16వ తేది నామినేషన్లు ఉపసంహారణకు తుది గడువుగా కమిషన్ పేర్కొంది,మార్చి 23వతేదిన పోలింగ్, అదే రోజు కౌంటింగ్ కుడా జరుగనుంది. మార్చి25వ తేదితో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. వైఎస్సార్సీ అభ్యర్థులుగా పెనుమత్స సురేష్, కోలా గురువులు, ఇజ్రాయిల్, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత, చంద్రగిరి యేసురత్నంలను సిఎం జగన్ ప్రకటించారు. గురువారం వీరు నామినేషన్ దాఖలుచేసే ముందు సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.అభ్యర్థులు ఏడుగురు సిఎం జగన్‌ను కలుసుకున్న తరువాత వారిని అభినందించిన ఆయన బిఫారాలను అందజేసారు. అనంతరంవారు మండలి ప్రాంగణానికి చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్‌లు దాఖలుచేసారు.నామినేషన్ సందర్భంగా అభ్యర్థులతో ప్రభుత్వ సలహాదారులు సజ్జల, మంత్రి అంబటి, ఎంపీలు అయోధ్య రామిరెడ్డి పిల్లి సుభాష్‌చంద్రబోస్, లావు శ్రీకృష్ణదేవరాయలు,నందిగం సురేష్, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి,నంబూరి శంకర్‌రావు,ఉండవల్లి శ్రీదేవి,దూలం నాగేశ్వరరావు,ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటశ్వర్లు,తలసిల రఘురామ్,జంగా కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నేడు జంతర్‌మంతర్ వద్ద
# యధావిధిగా కవిత దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి ,హైదరాబాద్, మార్చి9:** మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో భారత్ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన దీక్షకు పోలీసులు అనుమతిచ్చారు. జంతర్ మంతర్ వద్ద దీక్షకు సాంకేతిక కారణాలతో పర్మిషన్‌రద్దు చేస్తున్నట్లు మధ్యాహ్నం పోలీసులు కవితకు సమాచారం అందించారు. దీంతో జాగృతి ప్రతినిధులు పోలీసులతో సంప్రదింపులు జరపగా... చర్చల అనంతరం దీక్షకు ఒకే చెప్పారు. ఈ మేరకు మౌఖికంగా అనుమతి ఇచ్చారు. పోలీసుల అనుమతి లభించడంతో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్ష యధావిధిగా జరగనుంది.

### వార్డు, గ్రామ సచివాలయాల్లో
# 13,995 పోస్టులు ఖాళీ

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వార్డు,గ్రామ సచివాలయాల్లో 13,995 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని భర్తీ చేసేందుకు సన్నాహకాలను ప్రారంభించింది. వార్డు, గ్రామ సచివాలయాలను మరింత బలీయంగా తీర్చిదిద్దే క్రమంలో ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని భావిస్తోంది.అంతేకాకుండా ఇప్పటి వరకు జాబ్‌చార్ట్ ఖరారు కానీ పోస్టులకు విధులపై దశాదిశను నిర్దేశనం చేయనున్నది. సాంఘిక సంక్షేమం పరిధిలోని సంక్షేమం-విద్య సహాయకులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించే దిశలో చర్యలుచేపట్టింది. వ్యవసాయం, ఉద్యానం,విద్యుత్తు,అంగన్ వాడీ పోస్టుల జాబ్ చార్టులను సిద్ధం ≫2

### నైపుణ్యాభివృద్ధి స్కాంలో మరో కీలక నిందితుడు
# భాస్కర్ అరెస్టు

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణంలో మరో కీలక నిందితునిగా ఉన్న సీమెన్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడి అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయన్ని కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వస్తున్నారు.విజయవాడలోని సిఐడి కోర్టులో ఆయనను హాజరు పరుస్తారు., జివిఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని సిఐడి అరెస్ట్‌చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణ ≫2



గురువారం మదనపల్లెలో చేనేతలతో మాట్లాడుతున్న నారాలోకేష్

### టిడిపి అధికారంలోకి రాగానే
# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం
### జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతాం
### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

**మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలు అన్నీ పరిష్కారం చేయడంతో పాటు జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. నారాలోకేష్ చేపడు తున్న యువగళం పాదయాత్ర గురువారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు చేరింది. యువగళం పాదయాత్ర ఉదయం రూరల్ మండలంలోని కాశీరావుపేట నుంచి సిటిఎం మార్గం ద్వారా పట్టణ సమీపంలోని దేవతానగర్ వరకు సాగింది. మార్గమద్యంలోని సిటిఎం వద్ద 500 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎనుములవారిపల్లె వద్ద చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సదస్సులో నారాలోకేష్ కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా సమస్యలతో పాటు వారు చెల్లిస్తున్న పన్నులు, జిఎస్‌టి, పెన్షన్, మగ్గాలకు విధిస్తున్న పన్ను, ముడిసరుకుల ధరలు, సబ్సిడీలపై అడిగితెలుసుకొన్నారు. అనం ≫2

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

### టిడిపి వామపక్ష ప్రయత్నాలు ఫలించేనా?
### పిడిఎఫ్ అభ్యర్థులకు జనసేన మద్దతు
### ఏపిటిఎఫ్ అభ్యర్థులకు టిడిపి మద్దతు
### వైఎస్సార్సీ ఒంటరి పోరాటంలో నెగ్గుకొస్తుందా?
### ఈ నెల 13న ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

**ఆర్.బోగేశ్వర్‌రెడ్డి /అనంతపురం**

రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఐక్య సంఘటన ద్వారా అధికార వైఎస్సార్సీ అభ్యర్థులను ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఓడించాలని సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. ఎపిటిఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల కింద పని చేసే ఉపాధ్యా ఓట్లు చీలకుండా ఆ ఓట్లు అన్ని టిడిపి, పిడిఎఫ్, ఏపిటిఎఫ్ (257) పక్షాన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఆ ఓట్లు పడే విధంగా ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు ఓ కొలిక్కి తీసుకొచ్చి అందరి ఆమోదంతో నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించాలని ముఖ్యులు భావిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిడిఎఫ్ నాయకులు సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు కూడా ఈ చర్చల్లో కీలక పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు అయితే మొదటి రెండవ ప్రాధాన్యత ఓట్లు ఓ పథకం ప్రకారం వేసే విధంగా ప్లాన్ రూపొందించి ప్రచారం చేయాలని నేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో టిడిపి సానుభూతి పరులు మొదటి ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని ఓ ప్రతిపాదన.

అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో పిడిఎఫ్ అనుకూల ఓటర్లు మొదటి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికివేసి రెండవ ఓటును టిడిపి అభ్యర్థికి వేయాలని ప్రతిపాదన. ఇదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగేఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి మద్దతు దారులు, పిడిఎఫ్ మద్దతు దారులు రెండవ ఓటును ఏపిటిఎఫ్ (257) అభ్యర్థికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ≫2

# నాపై చర్యలొద్దు.. సిబిఐని ఆదేశించండి
### హైకోర్టులో ఎంపి అవినాష్‌రెడ్డి పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి9:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని ప్రశ్నించిన సిబిఐ నిజానిజాలే లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వైఎస్ అవినాష్ శుక్రవారం ఉదయం 11 గంటలకు సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అవినాష్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో,వీడియో చిత్రీకరణ జరిపేలా ఆదేశించాలని పిటీషన్‌లో ఆయన కోరారు. తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సిబిఐని ఆదేశించాలని అవినాష్‌రెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా తనతో పాటు న్యాయవాదిని కూడా అనుమతించాలని, సిబిఐ నమోదు చేసిన వాంగ్మూలం ప్రతిని ఇచ్చేలా ఆదేశించాలని ఆయన కోరారు. 160 సిఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారు కాబట్టి సిబిఐ ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్‌లో అవినాష్‌రెడ్డి కోరారు. దస్తగిరి అక్కడ... ఇక్కడ విని చెప్పిన మాటల ఆధారంగానే సిబిఐ విచారణ కొనసాగుతోందని,నాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినప్పటికీ ఈ కేసులో నన్ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారి పనితీరు పక్షపాతంగా ఉందని, వివేకా హత్య ఎలా జరిగిందో ముందుగానే నిర్ణయించుకుని అదే కోణంలో విచారణ చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు చెప్పేలా విచారణాధికారి కొందరిపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. విచారణలో చెప్పిన విషయాలను కూడా విచారణ అధికారి మార్చేస్తున్నారని ఆయన పిటీషన్‌లో వెల్లడించారు.




అహ్మదాబాద్‌లో గురువారం భారత్, ఆస్ట్రేలియా నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు వచ్చిన ఉభయ ప్రధానులు మోదీ, అల్బెనీస్

# విశ్వనగరంగా విజయవాడ

అవగాహన కల్పించే పలు అంశాలతో అందుబాటులో ఉంటుందన్నారు.కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శ్రేష్ఠంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతాంశాలను అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకొల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నీ ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెల్పిచ్చారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నదన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాల పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తున్నదన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరైన్నా అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుం దన్నారు. డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఫ్యామిలీ ఎక్స్‌అఫిషియో సెక్రటరి జి.విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి,సృజన,విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



రాష్ట్రపతి ముర్ముకు విమానాశ్రయంవద్ద స్వాగతం పలుకుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

# సందడే సందడి..

వచ్చేసారు. మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ జట్టుకి మోడీ స్టేడియంలో ఉన్నపుడే ఆసీస్ ఫస్ట్ వికెట్‌తీసే ఛాన్స్ వచ్చింది. కానీ వికెట్ కీపర్ కెఎస్‌భరత్ ఆవికెట్‌ను చేజార్చాడు. ఫాస్ట్‌బౌలర్ ఉమేష్ యాదవ్ బౌలింగ్‌లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ని భరత్ నేలపాలుచేసాడు. దాంతోమోడీ నిరాశతో స్టేడియం బయటికి వెళ్లిపోయారు. మ్యాచ్‌కి ముందు భారత ఆటగాళ్లను ప్రధానిమోడీకి కెప్టెన్ రోహిత్‌శర్మ పరిచయం చేయగా రోహిత్‌కి టీమిండియా టెస్టు క్యాప్‌ని మోడీ అందచేసారు. కాగా స్టేడియంకు వచ్చిన ఇద్దరుప్రధానులను బిసిసిఐ ఘనంగా సత్కరించింది. బిసిసిఐ తరపున అధ్యక్షుడు రోజర్‌బిన్నీ ఆసీస్ ప్రధానికి ప్రత్యేక మెమోంటోను అందచేసారు. బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రధాని మోడీకి జ్ఞాపికను అందించారు. ఇరుదేశాలమధ్య 75 ఏళ్ల స్నేహబంధానికి గుర్తుగా ఇరువురుప్రధానులు గురువారం మోతేరా స్టేడియంలో సందడిచేసారు. మ్యాచ్‌కు ముందు ఇరుదేశాలప్రధానులు ఇరుజట్ల కెప్టెన్లకు కెప్టెన్సీ టోపీలను అందచేసారు. రెండుజట్లలోని సభ్యులను ఇరుదేశాల ప్రధానమంత్రులకు జట్టు కెప్టెన్లు పరిచయంచేసారు.

# ఒకరిద్దరి చేతుల్లోనే దేశ సంపద

## భారీ బహిరంగసభలో ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ భగేల్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి పాలనతో దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకి వెళ్లిందని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ విమర్శించారు. నిరంకుశ పాలన నుంచి పేదలు, రైతులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విముక్తి కలగాలని తెలిపారు. ప్రజా సంక్షేమ తెలంగాణ ఏర్పాటు దిశగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తోందన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర 23వ రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం కొనసాగింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ భారీ బహిరంగ సభలో ఛత్తీస్ ఘడ్ సిఎం భూపేష్ భగేల్, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో సిఎం భూపేష్ భగేల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినా నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధిఅవకాశాలు లభించలేదన్నారు. కెసిఆర్ కుటుంబానికి మాత్రం తెలంగాణలో ఉపాధి లభించిందని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు బిఆర్‌ఎస్ పార్టీ మోడల్‌గా మారిందన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో రైతులకు మద్దతు ధర కల్పించి వారి జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు నింపిందన్నారు. దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రాల్లో అధికారంలోకివస్తే అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు సోనియా తెలంగాణ ఇచ్చారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్‌లు ఇద్దరూ దొందూ దొందే అని ఎద్దేవా చేశారు.

# నేడు హైదరాబాద్‌లో బిజెపి భరోసా దీక్ష

**హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలకు చేసినమోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యవత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంన గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబంమే అధికారంలో ఉందన్నారు.

అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగానీ, మహిళా సమస్యలపైగానీ స్పందించలేదన్నారు.

# మళ్లీ అరెస్టు

జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. తన సహచరుడిని జైలులోనే ఉంచాలన్న ఏకైక లక్ష్యంతోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కేంద్రం అరెస్టులుచేయిస్తోందని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. మనిష్ సిసోడియాను ముందు సిబిఐ అరెస్టుచేసింది. ఆనాటికి సిబిఐ ఎలాంటి ఆధారాలు సేకరించలేకపోయింది. దాడుల్లోకూడా ఆయనవద్ద ఎలాంటి నగదును రాబట్టలేక పోయింది. అయితే శుక్రవారం ఆయన అరెస్టుకేసులో బెయిల్ పిటిషన్ విచారణకు వస్తోంది. మనీష్ శుక్రవారం ఎట్టిపరిస్థితుల్లోను విడుదలవుతారన్న నమ్మకం కేజ్రీవాల్ వ్యక్తంచేసారు. అందువల్లనే గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసారని కేజ్రీవాల్ ఆరోపించారు.

# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

తరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చేనేతలకు అభివృద్ధి శూన్యం అన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. మూడు సంవత్సరాల 9నెలల జగన్ పాలనలో చేనేతల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా విస్మరించారన్నారు. చేతగాని ప్రభుత్వంలో చేనేతలు పడుతున్న కష్టాలు కళ్లారా చూస్తున్నామన్నారు. నేతన్న నేస్తం పేరుతో కార్మికులకు కడుపుకొడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం మంది కార్మికులకు అనర్హత పేరుతో నేతన్న నేస్తానికి మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది చేనేతలు ఉంటే కేవలం 86వేలమందికి మాత్రమే నేతన్ననేస్తం ఇవ్వడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల కోరిక మేరకు నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఉండేలా గుర్తింపు తెస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడ ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలు భూ కబ్జాలకు పాల్పడుతూ దోచుకోవడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. డీజల్, పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు, వాల్మీకి భోయలు, పాల ఏకరి సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎస్‌టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న వాల్మీకుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అందరి సమస్యలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి అభ్యర్థి గంటా నరహరి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువతరాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాటకొండ బాబురెడ్డి, డిఆర్.తులసీప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, ఎస్‌ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, మార్పూరి సుధాకర్‌నాయుడు, భవాని ప్రసాద్, మోడెం సిద్దప్ప,పఠాన్‌ఖాదర్‌ఖాన్ అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13,995 పోస్టులు ఖాళీ

చేస్తోంది. ఆ దిశలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంలోనే ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టుల్లో పశుసంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు 4,765,ఉద్యానశాఖ సహాయకుల పోస్టులు 1496,ఎనర్జీ అసిస్టెంట్లు 1127 పోస్టులు,మహిళా పోస్టులు 1,092, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు 982, పంచాయతీ అసిస్టెంట్లు 731,సంక్షేమ-విద్య అసిస్టెంట 543,వార్డు సౌకర్యాల అసిస్టెంట్ 459,వార్డు ప్లానింగ్ సెక్రటరీ 436 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ ఖాళీలన్నింటిపైన ప్రభుత్వం దృష్టి పెట్టింది.వీటన్నింటికి భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే దిశలో చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - SINGAM SERIES Dr No:177 | DAY - KUIL SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 252816 | 1st Prize Rs.100000/- 189935 |
| 2nd Prize Rs.7000/- 56013 | 2nd Prize Rs.7000/- 38894 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06006 08264 22223 44736 44898 | 05292 10976 19143 25240 40050 |
| 69987 75552 83297 92522 95621 | 44000 49793 59404 91762 96430 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0876 2234 4039 4090 6365 6953 8826 | 1324 1540 1944 4135 5093 5714 8899 |
| 8874 9359 9822 | 9409 9694 9726 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1156 1647 3951 4840 5571 5959 6066 | 0399 0703 1700 2994 3826 3834 4347 |
| 6082 7343 9993 | 8272 8587 9882 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0211 1330 2882 4613 6335 7745 9008 | 0115 1592 3358 4871 6241 8287 9259 |
| 0238 1658 2891 4669 6474 7762 9282 | 0118 1623 3414 4919 6279 8321 9288 |
| 0350 1686 2898 4767 6665 7766 9435 | 0288 1749 3441 5049 6294 8356 9484 |
| 0483 1734 3103 4790 6744 7801 9580 | 0342 1816 3510 5072 6305 8449 9494 |
| 0621 1815 3275 4791 6745 7844 9693 | 0587 1952 3987 5082 6353 8474 9522 |
| 0636 1862 3288 4792 6747 8004 9694 | 0635 1966 4103 5134 6385 8680 9554 |
| 0660 1987 3299 4867 6776 8006 9794 | 0645 2242 4159 5201 6484 8690 9654 |
| 0737 2106 3307 4940 7130 8103 9850 | 0742 2301 4189 5324 6767 8697 9880 |
| 0862 2168 3329 5079 7356 8425 9875 | 1015 2358 4379 5570 6786 8749 9903 |
| 1056 2233 3501 5516 7358 8432 9933 | 1127 2363 4392 5588 6984 8759 9997 |
| 1070 2523 3534 5582 7421 8464 | 1214 2496 4419 5653 7073 8781 |
| 1081 2544 3610 5596 7429 8482 | 1304 2756 4512 5837 7253 8871 |
| 1109 2600 3690 5605 7431 8514 | 1358 2851 4567 5839 7316 8909 |
| 1195 2664 4025 6007 7465 8597 | 1421 2940 4789 5974 7367 8940 |
| 1303 2866 4068 6325 7498 8811 | 1457 3057 4869 6233 7602 9211 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - ROSA SERIES Dr No:177 | DAY - DEAR SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 451748 | 1st Prize Rs.100000/- 637392 |
| 2nd Prize Rs.7000/- 68884 | 2nd Prize Rs.7000/- 39865 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02383 10417 11520 13991 32016 | 16113 25226 26316 31286 37529 |
| 35975 44460 47123 60989 98790 | 78177 81867 83980 87397 94776 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0985 1845 2450 2591 4316 4786 5341 | 0957 2633 2957 4105 4139 4650 6131 |
| 7357 7832 9375 | 7587 9310 9785 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0145 2538 3006 4035 4736 7226 8553 | 0133 0475 3778 4066 4567 6082 6513 |
| 9913 9949 9986 | 8017 9066 9533 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1570 2785 5130 6670 7634 9557 | 0120 1784 3602 5136 6722 8146 9373 |
| 0144 1577 2922 5329 6712 7650 9560 | 0181 2053 3616 5187 6765 8275 9515 |
| 0301 1734 2951 5362 6863 8029 9605 | 0294 2116 3634 5460 6809 8296 9519 |
| 0547 1819 3214 5673 6906 8265 9615 | 0337 2189 4058 5580 6837 8419 9561 |
| 0592 2106 3236 5696 6914 8341 9628 | 0686 2332 4079 5663 7015 8558 9622 |
| 0705 2115 3579 5852 6939 8380 9629 | 0703 2436 4152 6041 7193 8651 9702 |
| 0736 2211 3768 5883 7026 8502 9638 | 0723 2615 4187 6121 7243 8680 9852 |
| 0793 2314 3806 5958 7127 8519 9768 | 0740 2663 4203 6185 7341 8733 9898 |
| 0835 2447 3832 5989 7137 8982 9789 | 0748 2927 4354 6324 7378 8819 9904 |
| 1012 2475 3860 5997 7138 9069 9960 | 0785 2947 4536 6411 7428 8941 9972 |
| 1164 2551 3912 6112 7165 9153 | 0965 3013 4587 6468 7488 9070 |
| 1350 2597 4340 6233 7436 9222 | 0994 3147 4609 6539 7623 9141 |
| 1423 2610 4436 6384 7455 9303 | 1046 3318 4674 6555 7632 9318 |
| 1433 2675 4495 6448 7507 9424 | 1049 3359 4794 6585 7925 9351 |
| 1555 2783 5058 6549 7579 9527 | 1077 3375 4841 6638 8131 9359 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - THANGAM SERIES Dr No:177 | DAY - VAIRAM SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.100000/- 156324 | 1st Prize Rs.50000/- 469587 |
| 2nd Prize Rs.7000/- 37848 | 2nd Prize Rs.7000/- 58467 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10656 36440 44718 64743 67735 | 01241 12338 15739 35542 37162 |
| 67979 78863 87501 88898 91375 | 42848 42898 43984 46532 71302 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3499 3953 4178 4787 7287 7956 9256 | 0109 3322 3457 4520 4904 4995 6484 |
| 9424 9631 9916 | 6624 7683 7697 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3469 4099 4156 4336 5579 5898 6251 | 1250 2759 4414 4772 5534 6047 6553 |
| 6984 7922 8464 | 7018 7040 7689 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 2079 3507 4421 5510 7025 8913 | 0031 1191 2999 4392 5381 6921 8809 |
| 0164 2222 3692 4530 5774 7028 8926 | 0126 1233 3010 4393 5637 6943 9262 |
| 0268 2267 3710 4651 5833 7039 9132 | 0236 1572 3159 4404 5670 7083 9278 |
| 0548 2329 3719 4756 5837 7257 9206 | 0244 1627 3423 4436 5812 7170 9510 |
| 0550 2425 3774 4831 5992 7430 9281 | 0248 1698 3605 4443 5900 7176 9642 |
| 0608 2491 3884 4968 6052 8068 9575 | 0258 1839 3630 4456 5966 7274 9659 |
| 0614 2603 3894 5056 6101 8111 9616 | 0397 1977 3646 4700 5986 7384 9672 |
| 0835 2699 4026 5105 6137 8166 9761 | 0589 2141 3654 4847 6051 7650 9894 |
| 0894 2743 4114 5137 6222 8179 9812 | 0645 2252 3808 4925 6232 7878 9949 |
| 1073 2917 4131 5235 6271 8188 9894 | 0713 2400 3833 4930 6449 7956 9988 |
| 1180 3260 4166 5387 6467 8260 | 0937 2462 4017 4935 6540 8001 |
| 1324 3344 4172 5403 6508 8330 | 0974 2677 4061 4973 6547 8019 |
| 1413 3379 4264 5411 6816 8364 | 1137 2756 4211 5047 6621 8097 |
| 1928 3436 4278 5462 6956 8484 | 1170 2781 4337 5183 6893 8654 |
| 2078 3473 4330 5484 6987 8772 | 1180 2836 4372 5204 6906 8718 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:177 | DAY - MANI SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 335112 | 1st Prize Rs.50000/- 578418 |
| 2nd Prize Rs.7000/- 10463 | 2nd Prize Rs.7000/- 18045 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06472 28037 43292 49669 54988 | 13880 46735 53549 60000 62678 |
| 60881 75658 77013 85882 91462 | 64399 82504 86020 99199 99254 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0561 1242 6293 6927 7407 7607 7651 | 1289 1798 3249 3683 5462 6437 7736 |
| 9220 9228 9617 | 7879 8682 9124 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1047 1173 2346 7223 7653 8118 8121 | 1749 2317 3524 4779 4825 6452 6489 |
| 8129 8232 8675 | 8027 9134 9759 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1933 3772 4905 6593 7952 9330 | 0147 1516 3056 5037 6929 8301 9133 |
| 0243 1962 3840 4993 6708 8054 9448 | 0226 1576 3176 5558 7010 8427 9177 |
| 0313 1994 3913 5141 6772 8080 9572 | 0256 1638 3713 5805 7086 8447 9236 |
| 0364 2046 4116 5145 7016 8146 9647 | 0657 1660 3810 5990 7417 8471 9241 |
| 0544 2228 4127 5374 7144 8152 9775 | 0722 1682 3875 6047 7476 8659 9316 |
| 0629 2249 4214 5462 7153 8154 9871 | 0781 2036 3878 6123 7543 8676 9459 |
| 0644 2580 4252 5535 7498 8235 9879 | 0790 2127 3968 6209 7575 8775 9775 |
| 0851 2614 4336 5582 7518 8352 9959 | 0928 2181 4200 6296 7685 8780 9841 |
| 0946 2672 4365 5646 7573 8385 9977 | 0945 2401 4342 6332 7733 8820 9928 |
| 1189 2841 4397 6027 7706 8421 9999 | 1010 2668 4510 6454 8015 8865 9991 |
| 1258 2939 4436 6160 7734 8477 | 1075 2699 4541 6628 8049 8899 |
| 1502 3302 4472 6298 7769 8879 | 1109 2712 4726 6706 8053 9024 |
| 1547 3479 4579 6326 7870 8901 | 1221 2804 4750 6823 8097 9060 |
| 1656 3639 4640 6568 7913 9012 | 1308 2891 4829 6864 8177 9079 |
| 1711 3709 4832 6584 7923 9153 | 1384 2966 4880 6895 8190 9122 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - KUMARAN SERIES Dr No:177 | DAY - VISHNU SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.50000/- 844335 | 1st Prize Rs.50000/- 662646 |
| 2nd Prize Rs.7000/- 22712 | 2nd Prize Rs.7000/- 48424 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14485 15282 17587 45824 55523 | 00401 05222 15332 25082 25722 |
| 72179 74633 89246 98951 99840 | 31149 44716 54229 84951 87486 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0907 3051 4206 4560 5464 6967 7659 | 1390 1707 2645 3181 4053 4678 5273 |
| 8253 9220 9621 | 6559 7872 7897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0249 2314 3477 3513 3557 4925 5379 | 0294 1919 2751 4435 4919 5295 5677 |
| 6655 7013 7294 | 6604 8326 9360 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 1744 2839 3850 5500 6825 8462 | 0186 1487 3229 4274 5439 6809 9018 |
| 0149 1894 2876 3915 5526 6896 8521 | 0262 1551 3269 4381 5572 6830 9131 |
| 0169 2058 2902 4157 5543 7103 8630 | 0310 1830 3428 4428 5600 6833 9181 |
| 0189 2145 2960 4232 5546 7188 8947 | 0476 1857 3680 4484 5639 6851 9208 |
| 0317 2148 2977 4356 5689 7226 9244 | 0554 1942 3685 4536 5676 6983 9257 |
| 0485 2233 3081 4475 5701 7349 9274 | 0590 2148 3718 4555 5809 7199 9271 |
| 0817 2526 3098 4497 5742 7669 9436 | 0680 2154 3752 4796 5824 7205 9282 |
| 0876 2540 3140 4557 5809 7794 9753 | 0704 2313 3872 4821 5984 7332 9420 |
| 0987 2542 3207 4585 5841 7866 9958 | 0715 2540 3887 4830 6017 7557 9774 |
| 1023 2606 3438 4682 6018 7890 9973 | 0889 2547 3963 4978 6050 7822 9844 |
| 1254 2627 3495 4868 6024 8125 | 0927 2702 4100 5010 6279 7833 |
| 1533 2644 3582 4897 6087 8202 | 1081 2713 4126 5052 6338 7987 |
| 1568 2781 3594 4904 6520 8365 | 1249 2721 4163 5099 6449 8349 |
| 1591 2802 3713 5127 6618 8373 | 1298 2814 4187 5149 6469 8551 |
| 1617 2836 3734 5172 6778 8422 | 1333 2826 4218 5265 6641 8898 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:09/03/23

| SWARNALAXMI SERIES Dr No:177 | DAY - LION SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173834 | 1st Prize Rs.50000/- 315130 |
| 2nd Prize Rs.7000/- 51245 | 2nd Prize Rs.7000/- 94392 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16381 16789 27320 38449 49131 | 15586 26531 37355 37944 48546 |
| 51808 62914 73712 84894 95640 | 59301 59930 61926 72648 83930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 1036 1094 3787 4611 5870 5895 | 2022 2309 3169 3295 6014 7302 7827 |
| 6269 8057 8373 | 7831 8353 8414 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0624 1177 3003 4236 4810 4963 5354 | 1937 2218 3061 3101 4830 8341 9351 |
| 7137 8190 8285 | 9628 9781 9959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1178 2879 4925 5898 7379 8944 | 0028 1413 3506 4947 6572 8220 9297 |
| 0024 1317 3148 5011 5986 7734 9057 | 0064 1521 3517 4971 6643 8287 9307 |
| 0244 1574 3368 5018 6006 7884 9066 | 0165 1603 3730 5146 6784 8322 9525 |
| 0270 1628 3571 5115 6198 8003 9075 | 0557 1906 3774 5228 7167 8361 9600 |
| 0500 1721 3830 5120 6305 8039 9345 | 0583 2334 3876 5360 7196 8382 9626 |
| 0680 1878 3904 5246 6327 8092 9363 | 0712 2397 4058 5515 7220 8453 9627 |
| 0707 1915 3996 5282 6606 8110 9537 | 0754 2554 4239 5533 7230 8470 9868 |
| 0768 2190 4035 5346 6663 8145 9606 | 0796 2789 4311 5723 7356 8534 9960 |
| 0802 2207 4123 5381 6712 8187 9634 | 0800 2956 4322 5940 7419 8663 9980 |
| 0876 2353 4462 5579 6803 8648 9786 | 0910 3033 4424 6142 7482 8717 9994 |
| 0936 2421 4517 5654 6841 8652 | 0963 3065 4538 6332 7548 8837 |
| 0938 2483 4535 5701 7013 8699 | 1058 3292 4716 6365 7724 8954 |
| 0943 2583 4637 5736 7115 8761 | 1117 3336 4763 6380 7813 9007 |
| 0986 2600 4691 5738 7267 8783 | 1231 3393 4881 6421 7847 9046 |
| 1014 2795 4913 5844 7312 8854 | 1335 3471 4942 6505 7852 9262 |

# భాస్కర్ అరెస్టు

లున్నాయి,ఈ స్కామ్‌లో జివిఎస్‌భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సిఐడి దర్యాప్తులో వెల్లడించింది. టిడిపి ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మక్కై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ తంతు అంతా భాస్కరే నడిపారని సీఐడీ అభియోగం,ఇక ప్రాజెక్ట్ వ్యయాన్ని థర్డ్‌పార్టీ పరిశీలన నేపంతో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్(సీఐటీడీ)కు నివేదించారు.ఇక్కడ కుడా భాస్కర్ సహా నిందితులతో కలిసి అనుకూల నివేదిక తెప్పించుకున్నారని సిఐడి అభియోగం, భాస్కర్ తన కుట్రను నడిపేందుకు వీలుగా భార్య అపర్ణను ఎపీఎస్ఎస్‌డీసీగా తీసుకున్నారు. ఆమెద్వారా స్కామ్ నడిపించారు. ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న గంటా సుబ్బారావుతో భాస్కర్ స్కామ్ నడిపించారని సీఐడీ వాధిస్తోంది. ప్రస్తుతం నోయిడా నుంచి భాస్కర్‌ను సిఐడి విజయవాడ తరలిస్తుంది. ఇదే కేసులో మూడు రోజుల కితమే ఇదే కేసులో సిఐడి మాజీ ఐఆర్డీఎస్ ఆఫీసర్ అర్జా శ్రీకాంత్‌ను విచారణకు రావాలని ఆదేశించింది.దాంతో ఆయన నేడు విచారణకు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

జరిగే ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి నాగరాజుకు ఓటు వేయాలని ప్రతిపాదిస్తున్నారు. అదే విధంగా పిడిఎఫ్ మద్దతు దారులు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు వేసి, రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయ, వామపక్ష నాయకులు టిడిపి ముఖ్యులతో చర్చిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు ఏ మేరకు సక్సెస్ అయి ఐక్య సంఘటన ఏర్పడుతుందో వేచి చూడాలి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన తరహాలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఇటీవల కాలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్(257) అభ్యర్థులకు అధికారికంగా మద్దతు ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి ఎపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న డా.వేపాడ చిరంజీవిరావుకు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి ఏపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న ఎల్‌సి.రమణారెడ్డికి టిడిపి మద్దతు ప్రకటిస్తున్నట్లు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల చిత్తూరులో జరిగిన సమావేశంలో ఎల్‌సి రమణారెడ్డికి టిడిపి నాయకుల సమక్షంలోనే మద్దతు ప్రకటించారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపిటిఎఫ్ (257) తరుపున పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డికి కూడా టిడిపి బహిరంగంగానే మద్దతు ప్రకటించింది. ఈ విధంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా టిడిపి సన్నాహాలు చేస్తోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన ఏర్పడేందుకు వ్యతికిస్తున్న సందర్భాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు జిల్లా ఓటర్లు ఉన్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో కొంత ప్రతిష్టంభన ఏర్పడుతున్నట్లు తెలియ వచ్చింది. పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో కొందరు ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఐక్య సంఘటన ఏర్పాటు ప్రతిపాదనకు వ్యతిరేకిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఎన్నో ఏళ్ల పోరాట చరిత్ర ఉన్న ఏపిటిఎఫ్ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ రాజకీయ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా టిడిపి, పిడిఎఫ్ ఏపిటిఎఫ్ మధ్య ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పాటు అయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నార అక్కడక్కడ ప్రతిష్టంభన ఏర్పాడుతోంది. చర్చల ద్వారా కొలిక్కి తీసుకురావాలని టిడిపి, వామపక్ష పార్టీల నతేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సినీ నటుడు పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలరాదన్న కారణంతో రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కూడా ఒక ప్రకటనలో ప్రకటించడం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పడితే ప్రతిపక్షాలు సక్సెస్ అయినట్లేనని ఇది అధికార వైసీపీకి పెద్ద షాక్ లాంటిదేనని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల 13వ తేదిన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు మొత్తం ఐదు చోట్ల ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ ఐదు స్థానాల్లో అధికార వైసిపి ఒంటరి పోరుకు సిద్దమై తమ అభ్యర్థులను బరిలోదించి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఇందుకు వైఎస్సార్సీ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని ఒకవైపు వైఎస్సార్సీ జోరుగా ప్రయత్నాలు చేస్తుంటే.. ! ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల కుండా ఐక్య సంఘటన ద్వారా సత్తా చాటాలని టిడిపి, జనసేన, వామపక్ష పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ ఓటర్లు ఎవరివైపు మొగ్గ చూపుతారో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

**10-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
తదియ రా.08-20; చిత్త తె.06-01
వర్జ్యం మ.01-28 ల 03-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ లాభం. శుభ కార్యాల కోసం అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు ఆర్థిక లాభాలుంటాయి.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తవుతాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ సౌఖ్యం. ఉన్నతాధికారులతో సహనంతో ప్రవర్తించండి.

**ధనుస్సు:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మానసిక ఆందోళన.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎవర్‌గ్రీన్ రంగం ఇంజినీరింగ్

**- సృజనాత్మకతతో అపార ఉపాధి అవకాశాలు**

**- వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబు**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వెల్లూరు( తమిళనాడు)లోని విట్ స్కోప్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు సూచించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం' రీసెంట్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఆచార్య రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది ఎవర్‌గ్రీన్ రంగంగా నిలుస్తుందన్నారు. ఈ కోర్సు దశాబ్దాల నుంచి మనుగడ సాగిస్తుందన్నారు. విద్యార్థులు, నైపుణ్యంను, సృజనాత్మకతను పెంపొందించు కోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అనేది నిరంతరం ఉంటుందని దానిలో వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడైతే కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నతంగా రాణించవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటి, బ్లాక్‌చైన్, బయో ఇన్ఫర్‌మేటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ వంటి కోర్సులకు అధికంగా డిమాండ్ పెరుగుతుందన్నారు. వాటిపై నాలెడ్జ్ సాధించిన వారికి అపార ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వీటిల్లో వచ్చే వేతనాలు సైతం అత్యధికంగానే ఉంటాయని పేర్కొన్నారు. దీనికి కారణం వ్యాపార, ఉత్పత్తి రంగాల్లో రోజుకో క్రొ ఆవిష్కరణ వస్తుందన్నారు. కొత్త కొత్త ఉత్పత్తి వినియోగదారుల ముందు ఉంటోందని పేర్కొన్నారు. వీటి తయారీ వెనుక ఎంతో శ్రమ, పరిశోధన ఇమిడి ఉంటాయని వాటికి సంబందించిన రీసెర్చ్ అ ండ్ డెవలప్‌మెంట్ నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే సాంకేతికత వృద్ధి చెందుతుందని అవసరాలకు తగినట్లుగానే సాంకేతికతను వినియోగించుకోవాలని సూచిం చారు. వాటికి బానిసలుగా కాకూడ దన్నారు. వర్సిటీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యో గాలతో వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. అందులోబాగంగా నిరంతరం ఆయా రంగా ల్లో నిష్ణాతులైన వారిని ఆహ్వానించి సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటిపై అవ గాహన పెంచుతున్నా మన్నారు. ఇటువంటి కార్యక్రమా లను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితే సాధించవచ్చు అంటారు కానీ అందులో ఇష్టం కూడా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలి

**- ఓటర్ స్లిప్‌తోపాటు గుర్తింపు కార్డు తప్పనిసరి - ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ - రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో :** ప్రిసైడింగ్ అధికారులు ఈనెల 13వ తేదిన జరిగే శాసనమండలి ఎన్నికల నిర్వహణకి సంబంధించి నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహిస్తున్న రెండవ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రిసైడింగ్ అధజకారులు ఎన్నికల నిర్వహణకు సంబంధజంచిన మెటీరియల్‌లోని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలోనే అధికారులు తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ తీసుకుని వెళ్లే సమయంలో వారికి అందిస్తున్న మెటీరియల్‌ని రిసెప్షన్ కౌంటర్‌లోనే సరి చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారులతోపాటు ఇతర సిబ్బంది సైతం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లలోనూ మైక్రో అబ్జర్వర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. కాబట్టి వారు వారి పోలింగ్ కేంద్రాల్లోనే ఉండాలని, ఎక్కడ బయట తిరగరాదని తెలిపారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఎక్కడ ఉంచాలో చూసుకోవాలని అక్కడ తగిన వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉదయం ఏడున్నర గంటలకల్లా పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలకు పంపాలని అభ్యర్థులకు చెప్పడం జరిగిందన్నారు. అంతకు ముందే పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సం బంధించి అన్ని విధాలా సన్నద్ధమై ఉండా లన్నారు. పోలింగ్ ఏజెంట్లు వచ్చాక వారికి బాలెట్ బాక్సులు చూపించి, ఖాళీగా ఉందని ధ్రువీకరించి, డిక్లరేషన్‌లో వారితో సంతకం తీసుకుని సీల్ చేయాలన్నారు. ఈ నెల 13వ తేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వచ్చే ఓటర్లను అనుమతించాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో అంతలోపు క్యూలో నిలబడి ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి వారికి మాత్రమే ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా, ఎలోటు వేయాలో తెలిపే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లుఓటర్ స్లిప్పుతోపాటు ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఓటు వేయడం కోసం రెండు కాంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సు ఒకటే ఉంటుందన్నారు. ఓటర్ కంపార్ట్‌మెంట్‌కి వెళ్లి తనకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో అంకెలు వేసి, బ్యాలెట్ పేపర్‌ను సక్రమంగా మడిచి బ్యాలెట్ బాక్సులోకి వేయాల న్నారు. ఓటు పోలింగ్ కేంద్రంలోని వచ్చే టప్పుడు తనతోపాటు సెల్‌ఫోన్ తీసుకు రాకూడదని తెలిపారు. పిఓ ఇచ్చిన పెన్‌తో బ్యాలెట్ పేపర్‌లో ప్రాధాన్యత అంకెలను వేసి తిరిగి ఆ పెన్నును అధికారికి అప్పగించేలా సిబ్బంది తగిన జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సీలింగ్, ఇతర మెటీరియల్ ప్యాకింగ్ చేసుకోవాలన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్ అకౌంట్, పిఓ డైరీ, సక్రమంగా సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్లు ఎన్ని ఉన్నాయి..? ఎన్ని వాడారు.. వాడనివి ఎన్ని పరిశీలించి బ్యాలెట్ పేపర్ అకౌంట్‌తోపాటు సరి చూసుకోవాలన్నారు. పిఓ డైరీ సక్రమంగా పూరించి ఉండాలన్నారు. ఫార్మాట్‌లన్ని సక్రమంగా పూరించాలన్నారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్, ఎన్నికల శిక్షణ అధికారి నరసింహారెడ్డి, ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డిఆర్ఓ గాయత్రిదేవి, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డిఓలు ఏ.నిశాంత్‌రెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రగతికి ఆర్థిక క్రమశిక్షణ దోహదం

**- ఏఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** ఆయా దేశాల అభివృద్ధిలో ఆర్థిక ప్రగతే కీలకంగా ఉంటుందని, ఆర్థిక క్రమశిక్షణ కలిగిఉంటే ఏదేశమైనా అభివృద్ధిలో పయనిస్తుందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో' 75ఏళ్ళ భారతదేశ ఆర్థిక వ్యవస్థ -ఆర్థికవృద్ధి- పంపిణీ సమన్యాయం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ నేటి సమాజంలో సామాజిక సమన్యాయం చూడాలంటే అది కేవలం ఆర్థిక సమన్యాయంతోనే సాధ్యమౌతుందన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాన్ని పెంపొందిండానికి పటిష్టమైన ఆర్థిక విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన నిష్పత్తిలో కనీస అవసరాలను పెంపొందించడమే సమన్యాయ పంపిణీ లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ప్రక్రియ విఫలం చెందితే దాని దుష్పరిణామాలు సమాజంపై పడతాయన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్తలు జాన్‌రాల్స్, రాబర్ట్ నాజిక్‌లు స్వేచ్ఛాయుత ఆస్థిహక్కు సమన్యాయం పంపిణీలో ఒక భాగమేనని అభిప్రాయపడ్డట్లు పేర్కొన్నారు.

భారతప్రభుత్వం ఎగుమతులను పెంచి దిగుమతులను తగ్గించుకోవడం ద్వారా కోవిడ్ కారణంగా క్షీణించిన దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు. కీలకోపన్యాకులుగా పాల్గొన్న భువనేశ్వర్‌లోని బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండా మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళికల అమలుతోనే భారతదేశ అభివృద్ధి మెరుగుపడుతూ వస్తున్నదన్నారు. కరోనా వంటి సమయంలో దేశంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి విద్యా వైద్య, ఆర్థిక రంగాల్లో తన సత్తాను చాటిందన్నారు. 75ఏళ్ళ నుంచి ప్రభుత్వాలు ఆర్థిక ప్రణాళికలను రూపొందిస్తూ అభివృద్ధి సాధిస్తూ వచ్చాయనా న్నరు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పంచవర్ష ప్రణాళికలను రూపకల్పన చేశారని గుర్తుచేస్తూ అందులో వ్యవసాయం, పరిశ్రమలు వంటి వాటిని అభివృద్ధి చేసుకుంటూ వచ్చారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకులను సామాన్యులకు అందుబాటులో ఉంచాలని జాతీయీకరణ చేశారన్నారు. ఎన్‌డిఏ హయాంలో వాజ్‌పేయి, మోడిలు మేక్‌ఇన్




బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండాను సన్మానిస్తున్న ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, జన్‌ధన్ యోజన వంటి వాటిని అమలుచేశారన్నారు. సదస్సు డైరెక్టర్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి, సిడిసి డీన్ ఆచార్య కమిడి మధుబాబు మాట్లాడుతూ సదస్సులో ఎంచుకున్న లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజుఅయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం



**కర్నూలు న్యూసిటి, మార్చి 9, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన అచ్చెంనాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం ఏర్పడిందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఈసందర భ్ంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చెంనాయుడు మాట్లాడుతూ పట్టభద్రుల తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని ఖచ్చితంగా గెలిపించాలని ఆయన కోరారు. జిల్లాల వారిగా పర్యటనలు నిర్వహించి ముఖ్యమైన నాయకులు కలిసి వారి అభిప్రాయాలు సేకరించి దిశనిర్ధేశనం చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ముందుండి సహకరించాలని జగన్ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకు ఎన్నో వాగ్దానాలు నేరవేర్చలేదని ఈ విషయాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం నింపి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి దోహదపడేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులకు, యువతను మోసపూరిత వాగ్దానాలుచేసి మభ్యపెట్టిందన్నారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిటి నాయుడు, ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ, మాజీ ఎమ్మెల్యేలు బిసి జనార్ధన్‌రెడ్డి,బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి, జయనాగేశ్వర్‌రెడ్డి, అకెపోగు ప్రభాకర్, గౌరుచరితారెడ్డి, తిక్కారెడ్డి, సుజాతమ్మలు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో వైసీపీకి కనువిప్పు కలగాలని పేర్కొన్నారు.



గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

## పారవశ్యంలో భక్తులు

**కిట కిట లాడిన ఆలయం**

**శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజ రైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# టిటిడికి ఐడిబిఐ బ్యాంకు బ్యాటరీ వాహనం విరాళం

**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు... వడ్డీకాసుల వేంకన్న దర్శనార్ధమ్ కలియుగవైకుంఠమ్ తిరుమలకు వచ్చే వృద్ధులు, దివ్యాంగ భక్తుల రవాణాకు వీలుగా బ్యాటరీ వాహనాన్ని ఐడిబిఐ బ్యాంకు విరాళంగా అందించింది. ఆ బ్యాంకు ఛైర్మన్ రాకేష్‌శర్మ 7.67లక్షల రూపాయలు విలువైన 6 సీట్లు కలిగిన బ్యాటరీ వాహనాన్ని ఆలయం ముందుకు తీసుకువచ్చారు. ఈ వాహనానికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఐడిబిఐ బ్యాంకు ఛైర్మన్ శర్మ పూజలు చేశారు. అనంతరం వాహనతాళాలను డిఐ జానకిరామిరెడ్డికి అందజేశారు.



# 'శోభకృత్' ఉగాదికి దివ్యదర్శనం టోకెన్లు!

**- ఎలాంటి దర్శన టిక్కెట్లు లేకుండా కాలినడక భక్తులకే అవకాశం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు మూడుసంవత్సరాల క్రిందట కరోనా వైరస్ లాక్‌డౌన్‌తో ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని దర్శనార్థమ్ కాలినడకన విచ్చేసే భక్తులకు రద్దయిన "దివ్యదర్శనం"టోకెన్లు పునరుద్దరించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ, ఆఫ్‌లైన్‌లోగానీ,ఆన్‌లైన్‌లో గానీ ఎలాంటి దర్శన టిక్కెట్లు,టోకెన్లు లేకుండా తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చే భక్తులకు ఈ టోకెన్లు అవకాశం కలగనుంది. ఇప్పటికే రోజువారీగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేలు, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో రద్దీలేని రోజుల్లో రోజుకు 15వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు, వారాంతం, రద్దీరోజుల్లో రోజుకు 25వేల టోకెన్లు కేటాయిస్తున్నారు. ఈ టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తమ దర్శన సమయానికి రెండు గంటల ముందు తిరుమలకు చేరుకుంటే నాలుగైదు గంటల్లోపే ఏడుకొండలస్వామి దర్శనం సంతృప్తిగా చేసుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదేగాక ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు,సిఫార్సు లేఖలపై ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజువి 300 రూపాయలు ప్రత్యేక దర్శన టిక్కెట్లు, వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్లు తదితరాలు కలిపి మరో ఐదువేలమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇవేవీ కూడా దొరకని సామాన్యభక్తులకు ,తమ కష్టాలు తీరాయనో, తమ ఆపదలు తొలగిపోయాయని ముడుపుకట్టి కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేకంగా ఎలాంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు లేనివారికో "దివ్యదర్శనం"టోకెన్లు జారీచేయాలనేది టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆలోచన. దీనివల్ల సామాన్యభక్తులు మరికొంతమంది వరకు అదనంగా ఈ దివ్యదర్శనంలో స్వామివారిని దర్శించుకునే వీలుకలుగుతుంది. వీరికి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనుంచి ప్రవేశం కల్పిస్తారు.


**దివ్యదర్శనం"పై పలువురు భక్తుల ఆసక్తి!** 2020 వ సంవత్సరానికి ముందు (కరోనా వైరస్ లాక్‌డౌన్‌కు ముందు)పరిస్థితుల్లో తిరుమలకు వచ్చే భక్తులకు పలురకాలుగాదర్శనాల టిక్కెట్లు అమలయ్యేవి. అంతేగాక ఈ టిక్కెట్లపై లడ్డూప్రసాదాల జారీ కూడా రకరకాలుగా ఉండేది. దీనివల్ల కంపార్టుమెంట్లలో గంటలుగంటలు సామాన్యభక్తులు వేచివుండేవారు. వీరికి అప్పట్లో 4 లడ్డూలను 70రూపాయలకే అందించిన సందర్భాలు ఉన్నాయి. ఇంకా కాలినడకన వచ్చిన "దివ్యదర్శనం"టోకెన్లు కలిగిన భక్తులకు 40రూపాయలకే 2లడ్డూలు అందుకున్నారు. అంతేగాక దర్శన సమయం కూడా కొండపైకి చేరుకున్న రెండుమూడుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శనం చేసుకునేవారు. ఈ దివ్యదర్శనంలో భక్తులు కేవలం లడ్డూలకోసమే నడచివచ్చేవారనే విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి. అయితే చివరకు టోకెన్లు రద్దుచేసినా కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య మాత్రం తగ్గలేదు. ఆ తరువాత టిటిడి పాలకమండలి తీసుకువచ్చిన సంస్కరణలు, మార్పులతో తిరుమలకు వచ్చిన అన్ని దర్శనాల భక్తులకు ప్రతిఒక్కరికీ ఒక ఉచితలడ్డూ అందజేయాలని నిర్ణయం తీసుకుని ప్రస్తుతం అమలవుతోంది.అయితే కరోనా లాక్‌డౌన్ తరువాత ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అన్ని దర్శనాలు పునఃప్రారంభించడం, దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఈ నేపథ్యంలో దివ్యదర్శనం టోకెన్లు జారీచేయాలని పలువురు భక్తులు "డయల్ యువర్ ఇఓ"కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇఓ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగానే స్పందించారు. సామాన్యభక్తులకు వీలైనంత వరకు సాధ్యమైన సదుపాయాలు కల్పించే దిశగానే ఆయన పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నారు. ఈ సమయంలో టోకెన్లు జారీపై సమగ్ర నివేదిక తయారుచేసి, విధివిధానాలు ఖరారుచేస్తామని వెల్లడించారు. ఎలాంటి దర్శనం టిక్కెట్లు, టోకెన్లు లేకుండా తిరుమలకు వచ్చేభక్తులకే ఈటోకెన్లు జారీచేసేలా టిటిడి యాప్‌లో సాఫ్ట్‌వేర్ రూపొందించే దిశగా చూస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా 22వతేదీ తెలుగునూతన సంవత్సరం శోభకృత్ ఉగాది పర్వదినం ముందుగానీ ఆ రోజునుంచిగానీ అమలయ్యే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో ఎలక్షన్లు అన్నీ సెలక్షన్లే!

**- అధికారులు వైఎస్సార్సీ అనుచరులుగా మారిపోయారు**

**- కనీసం ఎమ్మెల్సీ ఎన్నికలైనా పారదర్శకంగా జరగనివ్వండి**

**-కలెక్టర్‌కు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి వినతి**




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 9 ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు జరిగిన ఎన్నికలను ఎలక్షన్లుగా కాకుండా కేవలం సెలక్షన్లుగా చేసుకుని గెలిచామని జబ్బలు చరుచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలు,తరువాత జరిగిన పార్లమెంట్ ఉప ఎన్నిక,అలాగే టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో వేలాది దొంగ ఓట్లు సృష్టించి,రిగ్గింగ్ చేసుకుని గెలిచారని దుయ్యబట్టారు.సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు వైసిపి ప్రభుత్వానికి తాము సహచరులమని మరచిపోయి అనుచరులుగా మారిపోయారని ఆరోపించారు.గతంలో వైఎస్ఆర్ సిఎంగా ఉన్న సమయంలో ఈ విధంగా చేసినందుకే ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు జైలుకు వెళ్లారు.ఆ సంఘటన ఇప్పుడు పునరావృతం అవుతుందని అన్నారు.గతంలో పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ పక్క జిల్లాల నుండి వేలాది మంది దొంగ ఓటర్లను బస్సుల్లో తిరుపతిలో దింపి అధికారులను,పోలీసులను వారి తొత్తులుగా మార్చుకుని ఏ విధంగా అయితే దొంగ ఓట్లు వేసుకుని గెలిచారో,అదే పరిస్థితి నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొనసాగుతోంది.దీనికి నిదర్శనమే ఖాళీ స్థలంలో 10 ఓట్లు నమోదు,వైసిపి కార్యాలయంలో 36 దొంగ ఓట్లు,ఒకే ఓటరు కానీ..అతనికి తండ్రులు 11 మంది.ఇలా చిత్ర విచిత్రంగా ఆటో డ్రైవర్లు,తోపుడు బండ్లపై కూరగాయలు అమ్మేవారు కూడా పట్టభద్ర ఓటర్లేనని ఎద్దేవా చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం. 126/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 09.03.2023
డ్రైనేజి డివిజన్, గుడివాడ పరిధిలో 2022-23 సంవత్సరపు ఆపరేషన్ & నిర్వహణ క్రింద, స్పెషల్ డ్రైనేజ్ సబ్-డివిజన్, పల్లవల్లి ఆఫీస్ భవనము పున నిర్మాణం పనిని చేయుటకుగాను రూ. 19.98 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 13.03.2023 ఉ.11గం. నుండి 27.03.2023 సా.5గం. వరకు దాఖలు చేయుగలరు. వివరాలు www.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్: 7569752030.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, డ్రైనేజి డివిజన్, గుడివాడ.
DIPR.No. 8042/CL/Advt/1/1/2022-23 తేది: 09.03.2023

వార్త

ప్రసంగం అంటే నాగరికతయే. ప్రసంగం పరిచయాన్ని కాపాడుతుంది. నిశ్శబ్దం వేరు చేస్తుంది.

–థామస్ మాన్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. హామీలిచ్చి మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజలహృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు న్నాయా? తదితర అంశాలను పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటను నిలబెట్టుకోలేకపోతున్నారు. అందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. కరోనా రక్కసి ప్రభావం నుండి విద్యారంగం ఇంకా బయటపడలేదనే చెప్పొచ్చు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు ప్రధానంగా నిరుపేదల పిల్లలు బడిబాట మానివేసి బాలకార్మికుల అవతారం ఎత్తారు. వారిని తిరిగి బడిబాట పట్టించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. మొన్న ఉత్తర భారతదేశం నుంచి వచ్చి తెలుగు రాష్ట్రాల్లో బాలకార్మికులుగా పనిచేస్తున్న దాదాపు యాభై, అరవై మంది పిల్లలకు విముక్తి కల్పించి వారి వారి రాష్ట్రాలకు పంపారు. గతంలో కూడా ఎన్నోసార్లు ఇలా బాలకార్మికులను ఆ వెట్టిచాకిరి నుంచికాపాడి స్వస్థలాలకు పంపిన సంఘటనలు ఎన్నో వెలుగుచూశాయి. కంప్యూటర్, వాట్సాప్ ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేక ఇవన్నీ ఉంటే ఆయా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయ పనుల్లోనో, పరిశ్రమల్లోనో ప్రధానంగా ఇటుకబట్టీల్లో కార్మికులుగా జీవనం గడుపుతున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికిపైగా అదనంగా ఈ కరోనా సమయంలో బాల కార్మికవ్యవస్థలో చేరుకున్నట్లు సమాచారం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు చేయడం, ఆ తర్వాత ఆచరణలో ఆ శ్రద్ధ కన్పించకపోవడం జరుగుతున్నది. చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాతచట్టాలకు పదును పెట్టి, కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు పాలకులు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలున్నట్లు ఏదోఒక మార్గంలో,ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడంతో ఆ ఊబి నుంచి బయటకు వచ్చినా తిరిగి అక్కడికే చేరుకుంటున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా అధికారులకు తెలిసినా పాలకులకు నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. బాలకార్మికులను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేతవయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. చివరకు తల్లిదండ్రులు కూడా తమ ఆర్థికఅవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారంపనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అయినా నేటికీ కోట్లాది మంది బాలబాలికలతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే బాలకార్మికుల సంఖ్య తక్కువేమీకాదు. వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలబాలికలను ఎందరినో బయటకు తీసుకువచ్చి వారి వారి రాష్ట్రాలకు పంపడంలో కొందరు పోలీసు అధికారులు ఎంతో కృషి చేస్తున్నారు. కానీ ఆ కూపం నుండి బయటకు వచ్చిన వారికి సరైన పునరావాసం కల్పించకపోవడంతో పాత పనులవైపే మొగ్గుచూపుతున్నారు. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటి పనుల్లో చేరుస్తున్నారనే వాదనను తోసిపుచ్చలేం. పాలకులు మనసుపెట్టి ఒక విషయాన్ని ఆలోచించాలి. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక వేదనకు గురవుతుంటారో వేరే చెప్పక్కర్లేదు. ఏ తల్లిదండ్రులు అయినా పిల్లలను మనస్ఫూర్తిగా ఆపనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితేనన్నది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయకూడని, చేయలేని పనులెన్నో చేస్తూ ఎన్నో బాధలు అనుభవిస్తున్నారనేది తల్లిదండ్రులకు కూడా తెలియందికాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు వారిని నోరువిప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై వారి ప్రేమావాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు,ఇటు పిల్లలకు ఇష్టంలేని వ్యవస్థలోకి బలవంతంగా ప్రవేశించకతప్పడం లేదు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్నిపట్టి పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకు అయినా సమస్యకు పరిష్కారం దొరుతుంది. అంతేకానీ మూలాలు వదిలిపెట్టి చట్టాలు చేశాం,అమలు చేస్తున్నాం,సమావేశాలు, సమీక్షలు చేస్తున్నాం, లక్ష్యాన్ని చేరుకుంటున్నాం అంటూ ప్రకటనలు ఇచ్చుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ రాతవల్ల సంభవించలేదు. నోటి మాట ద్వారానే అవి సాధ్యం.



హిట్లర్

## ప్రజావాక్కు



### బాల్య వివాహాలను అరికట్టాలి

బాలికలు ఆరోగ్యంగా పెరిగినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారు. చిన్నవయసులో జరిగే వావాహాలు, గర్భదారణవలన అనేక ఆరోగ్యసమస్యలువస్తాయి. కాబట్టి అమ్మాయికి 18 ఏళ్ల వరకు పెండ్లిచేయకుండా అంటే బాల్య వివాహాలు జరగకుండా చూడటం కూడా సమాజ బాధ్యత. ఇందుకోసం ప్రభుత్వంతోపాటు,స్వచ్ఛందసంస్థలు, ఉపాధ్యాయులు, మేధావులు ఇతోధికంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజంలో నెలకొన్ని ఉన్న కట్నాలు వంటి దురాచారాల వలనతల్లీదండ్రులు ఆడపిల్లల్ని కనడానికి భయపడుతున్నారు. ఆడపిల్ల పుట్టిందని తెలియగానే వడ్లగింజ గొంతులో వేసి చంపేయడం, ఏముళ్లపొదలోనో పారేయడం వంటి అమానత్వ సంఘటనలకు నేటికీ పాల్పడుతున్నారు. ఇంకా వైద్య శాస్త్రంలోని టెక్నాలజీని వాడుకొని కడుపులో ఉన్నబిడ్డ ఆడా మగా అని తెలుసుకొని ఆడబిడ్డల్ని చంపేసేవారు ఎందరో ఉన్నారు. ఫలితంగాజీవసమతుల్యతలోఆడపిల్లలు తగ్గిపోయికేవలం మగ పిల్లలుమాత్రమేఉంటే సమాజంలో సమతుల్యత లోపి స్తుంది.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వండి!

రాష్ట్ర శాసనమండలికి పట్టభద్రుల, ఉపాధ్యాయుల, స్థానిక సంస్థల ప్రతినిధుల నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో పాలకపార్టీ ప్రజావ్యతిరేక పోకడలకు నిరసనగా ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ తమ తీర్పునివ్వాలి. ఒకసారి షాక్‌ట్రీట్‌మెంట్ ఇస్తేపాలకులు భూమ్మీదకు దిగివస్తారు. ఎటువంటి ప్రలోభాలకు, సంకుచిత ఆలోచన లకు తావివ్వకుండా మీఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలరు. అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న పాలకులకు మీ తీర్పు కనువిప్పుకావాలి.

–జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### రాయలసీమలో నీటి కొరత

రాయలసీమలో గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధి లేక గ్రామాలకుగ్రామాలు వలసపోతున్నాయని గతఇరవై సంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతి బీరకాయ చందంగా మారింది. నీటి వృధాను అరికట్టేందుకు మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడు దశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు.

–ఎన్.సత్యనారాయ, శ్రీకాకుళం

### బాధ్యులు ఎవరు?

విశాఖ విమానాశ్రయంలో నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్‌రెడ్డి గారిపై దాడి జరిగితే ఇంత వరకు కేసు విచారణ దశకు చేరుకోలేదు. అంటే కేంద్ర జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్.ఐ.ఎ పనితీరు పూర్తిగా లోపభూయిష్టం అని చెప్పాలి. ఇంకా న్యాయస్థానం స్వాధీనం చేసుకున్న వస్తువులుకోర్టుముందుఉంచమని అడుగుతుందంటే అసలుఈ సంస్థ ఉనికే ప్రశ్నార్థకం. ఘటనలో బాధితుడిని కోర్టులో ప్రవేశ పెట్టే విషయంపైనా సదరు సంస్థలకు స్పష్టత లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపనిచేస్తున్నాయా అన్న అనుమానం సామాన్యుడికి సైతం కలుగుతుంది. రాజధాని కేసులను సత్వరమే పరిష్కరించమని అడుగుతున్న పాలకులు ఇటువంటి కేసుల విషయంలో దాగుడుమూతలు ఆడటం, కేసులవిచారణ ముందుకుసాగకుండాచేయడంపలుఅనుమానాలకు తావిస్తోంది.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఇస్రో శాస్త్రవేత్తల సత్తా

ఇప్పటివరకు శాటిలైట్లుప్రయోగించడమే చూశాం. ఇప్పుడు శాటిలైట్లు కూల్చివేత కూడా చూస్తున్నాం. భూకక్ష్యలో పరిభ్రమిస్తున్న మెఘ– ట్రోపిక్స్–1 ఉపగ్రహాన్ని విజయవంతంగా ధ్వంసం చేసి ఇస్రో శాస్త్రవేత్తలకు సత్తాను చటారు. వాతావరణంలో మార్పులు,పర్యావరణ అధ్యయనం కోసం 2011లో ప్రయోగించిన వెయ్యి కిలోలు బరువున్న ఈ బాహుబలి శాటిలైట్ పనితీరు 2021 తర్వాత నిలిచిపోయింది. చైనా ఉపగ్రహాలు తరచూ భూ వాతావరణంలోకి ప్రవేశించి ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో భారతఉపగ్రహాల వల్ల అలాంటి పరిస్థితులు తలెత్తకుండా నివారించాలని ఇస్రోశాస్త్రవేత్తలు నిర్ణయించి శాటిలైట్‌ను విజయవంతంగా ధ్వంసం చేశారు. ఈ ఉపగ్రహాన్ని ధ్వంసం చేయడంద్వారా గతితప్పినకాలం చెల్లిన ఉపగ్రహాలను కూల్చేసే సత్తాకలిగినఅమెరికా, రష్యా, చైనాల సరసన ఇస్రోకూడా చేరింది.

–చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేక ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం, బ్రహ్మంగారి మఠం,యాగంటి, మహానంది, కాళహస్తి, ద్వారకాతిరుమల, అన్నవరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈపుణ్యక్షేత్రాలకు దేశంలో అన్నిప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి.

–ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ర్యాగింగ్ రోగానికి మందే లేదా?

**ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనేవారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్యలే అంతిమ మార్గం కారాదు. మనస్సు నుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు, మహోన్నత ఆశయాలు, లక్ష్యాల ముందు క్షణికావేశానికి లోను కారాదు. ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే అది ప్రాణం ఒక్కటే. కావున అంత విలువైన జీవితకాలాన్ని చేజార్చుకోవద్దు. జీవన ప్రయాణంలో పారిపోవద్దు. పోరాడుదాం. సమస్యలను పరిష్కరించుకుందాం. ఒత్తిళ్లను తరిమేద్దాం అనే దీమాతో ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ర్యాగింగ్, ఆత్మహత్యల ఘటనల సందర్భంలో కుల, మత, రాజకీయ, ప్రాంతీయ కోణంలో చూడకుండా ఈ అమానవీయ పైశాచిక మృగ సంస్కృతిని తుదముట్టించి, మరో సంఘటన పునరావృతం కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి.**

మేకిరి దామోదర్

విద్యాలయాలు విలువలకు నిలయాలు. చదువులు సంస్కారాలద్దాల్సిన చోట ర్యాగింగ్ విష సంస్కృతి జడలు విప్పి యువత జీవితాలతో చెలగాటమాడుతున్న సంఘటనల నేపథ్యంలో వీటికి ఎవరు బాధ్యత వహించాలి? యజమానులా, ప్రభుత్వాలా, సమాజమా. ఓసారి తాజా పరిస్థితులను పరిశీలిద్దాం. ఉన్నత వృత్తి విద్య, వైద్య కళాశాలలో ర్యాగింగ్ విషసంస్కృతి, వేధింపుల కబంధహస్తాల్లో ఎందరో యువతీ, యువకులు అర్థాంతరంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలతో ఉన్నత చదువుల కోసం వచ్చి ర్యాగింగ్ బారినపడుతున్నారు. తప్పు చేసిన వాళ్లకు శిక్షలు పడే సంగతేమో కానీ భరించలేని బాధితులు వాళ్లకు వాళ్లే శిక్షలు వేసుకుంటున్నారు. వాళ్ల తల్లిదండ్రులకు వారిపై ఆధారపడ్డ బంధువులకు కడుపుకోతను మిగుల్చుతున్నారు. ఆయా రంగాల్లో సమాజానికి ఎంతో చేయూతను ఇవ్వాల్సిన యువతరం వారి బంగారు భవిష్యత్తును బలి చేసుకుంటున్నారు. ఇలా ఈ మధ్య ఇద్దరు అమ్మాయిలు వైద్య, ఇంజినీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్ వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఎంతో ఆదర్శంగా ఉండాల్సిన బాధ్యతలను విస్మరించి, ర్యాగింగ్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం ముమ్మాటికి మంచి పద్ధతికాదు. శృతిమించుతున్న సీనియర్ల ఆగడాలు, బరితెగింపులు వ్యాఖ్యలు, వికృత చేష్టల గురించి కళాశాల యాజమాన్యాలు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంవల్ల ఇటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక సీనియర్ల ఆగడాలు తట్టుకోలేక ఆత్మహత్యలకు లోనవుతున్నారు. ఇటువంటిపరిస్థితుల్లో ఈ సమాజం, ప్రభుత్వాలు లోపాన్ని సరిదిద్దడంలో ఉదాసీనత వీడాలి. ప్రజల ఆరోగ్యాలకు భరోసా ఇచ్చే వైద్యులను కనిపించే దేవుళ్లగా ప్రాణ బిక్ష పెట్టే ప్రాణప్రదాతలుగా గౌరవిస్తారు. ఇలాంటి పవిత్రమైన బాధ్యతాయుతమైన వైద్య విద్యార్థులు ఎంతో ఓర్పును, నేర్పును కలిగి ఉండాలి. తమ తోటి వైద్య విద్యార్థుల పట్ల కిరాతకంగా, అమానవీయంగా ప్రవర్తించే వాళ్ల భవిష్యత్తులో వైద్యపట్టాలు పుచ్చుకున్నాక, రోగులకు సాంత్వన, ఆరోగ్య భరోసా, నమ్మకం ఏర్పరచగలరా! ఈ పైశాచిక విష సంస్కృతి మూలంగా ఉన్నత చదువులు చదివి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమాజానికి ఎంతో సేవలు చేయాలనే సదాశయాలను మరిచి తమ జీవితాలను అంతం చేసుకుంటున్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో సీనియర్ల దౌర్జన్యాలను, తీవ్రమైన పనిభారాన్ని వైద్యవిద్యార్థులు తట్టుకోలేక 119 మంది ఆత్మహత్యలకు పాల్పడినట్లు జాతీయ వైద్యమండలి (ఎన్.ఎం.సి) గణాంకాలు చెప్తున్నాయి. సీనియర్ల వికృత చేష్టలు, కళాశాలలో, వసతి గృహాల్లో పరాకాష్ఠకు చేరి హద్దులు దాటిపోతుంది. గుంజీలు తీయించడం, గోడకుర్చీలు వేయించడం, ఆహారం, మద్యం తెమ్మనడం, ఒత్తిళ్లు, శారీరక హింసలు చేస్తూ ఉన్నట్లు ఇంతకుముందే ఈ బాహ్య ప్రపంచానికి సామాజిక మాధ్యమాల్లో వైరలైన విషయం అందరికీ తెలిసిందే. వాటి నుంచైనా కఠినశిక్షలు, కౌన్సిలింగ్ చేసిజాగ్రత్తలు తీసుకుంటే నేడు ఈ పరిస్థితులు దాపురించేవికావు. ఇంకొందరి మరణాలు జరిగేవి కావు. ఈ నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు? ఇంకెంతమంది ఈ



ర్యాగింగ్ భూతానికి బలవాలి!అని బాధిత కుటుంబాలు, సమాజం దిగ్భ్రాంతికి గురవుతోంది. ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో వసతి గృహాల్లో, భోజనశాలల్లో తదితర చోట్ల సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉంచాలి. వాటిని ఎప్పటికప్పుడు పనిచేసేలా ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలి. జాతీయ వైద్య కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వైద్య కళాశాలలో ర్యాగింగ్ నిరోధక బృందాన్ని ఏర్పరిచి పర్యవేక్షణ పెంచాలి. ఇవి ఉత్సవ విగ్రహం కారాదు. ర్యాగింగ్ బాధితులు ఫిర్యాదు చేయడానికి వీలుగా ఫిర్యాదు పెట్టెలను, ఫోన్ నెంబర్లను కనబడేలా ఉంచాలి. కొత్త,పాత విద్యార్థుల మధ్య ప్రత్యక్షంగా పరిచయాలు చేయాలి. ర్యాగింగ్ చర్యలకు పాల్పడితే శిక్షలు, జరిమానాలు, కఠినచట్టాల గూర్చి అవగాహన పరచాలి. అనునిత్యం కౌన్సిల్ నిర్వహిస్తూ గాడి తప్పుతున్న విధానాలను, గురుతర బాధ్యతలను, ఒకరినొకరు గౌరవించుకునే విధానాన్ని నైతిక విలువలను కళాశాలలో పెంపొందించాలి. అన్ని చోట్ల సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన, తోడ్పడిన వారిని వైద్యవిద్యకు అనర్హులుగా ప్రకటించాలనే చట్టాన్ని ఈ మధ్య జరుగుతున్న వరుస అమానవీయ ఆత్మహత్య సంఘటనలతో అమలు చేయాలనే డిమాండ్ ముందుకొస్తున్నదని విద్యార్థులను హెచ్చరించాలి. విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందని మానవీయ దృక్పథంతో ఉపేక్షించడం వల్ల వీరి ఆగడాలు మితిమీరిపోతున్నాయి. మితిమీరుతున్న వరుసల సంఘటనల దృష్ట్యా ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు, కళాశాల యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఉదాసీనత వీడి కఠిన చర్యలకు పూనుకోవాలి. ర్యాగింగ్‌ను ఆత్మహత్యలను తగ్గించడానికి ఎప్పటికప్పుడు కళాశాలలో విద్యార్థుల మధ్య కౌన్సిలింగ్ శిబిరాలు నిర్వహించాలి. ర్యాగింగ్ శృతిమించి పరాకాష్ఠకు చేరి హత్యలు, ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి. కావున ర్యాగింగ్‌కు ఆస్కారం ఉన్న కళాశాలలపై, కార్యాలయాలపైన, వసతి గృహాలైన, పబ్లిక్ ప్రదేశాలైన ర్యాగింగ్ వేధింపులను నివారించడానికి బలమైన యంత్రాంగం, ఫిర్యాదు అందగానే ఆ ప్రదేశానికి చేరి బాధితులను రక్షించడం, బాధ్యులను శిక్షించేలా నిఘాయంత్రాంగాన్ని పెంచాలి. ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనేవారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్యలే అంతిమమార్గం కారాదు. మనస్సునుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు,మహోన్నత ఆశయాలు, లక్ష్యాలముందు క్షణికావేశానికి లోనుకారాదు. ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే అదిప్రాణం ఒక్కటే. కావున అంత విలువైన జీవిత కాలాన్ని చేజార్చుకోవద్దు. జీవన ప్రయాణంలో పారిపోవద్దు. పోరాడుదాం. సమస్యలను పరిష్కరించుకుందాం. ఒత్తిళ్లను తరిమేద్దాం అనే దీమాతో ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ర్యాగింగ్, ఆత్మహత్యల ఘటనల సందర్భంలో కుల,మత, రాజకీయ ప్రాంతీయ కోణంలో చూడకుండా ఈ అమానవీయ పైశాచిక మృగ సంస్కృతిని తుదముట్టించి, మరో సంఘటన పునరావృతం కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. బాధ్యులను శిక్షించాలి. అంతేకాదు ఇంత విపరీతంగా జరుగుతున్న పరిణామాలకు మూలాలను గుర్తించి చరమగీతం పాడాలి. సెన్సును సైన్సును బ్యాలెన్స్‌చేసి సమాజంలో నైతికవిలువలు పెంపొందించేదే సోషల్ సైన్స్. కాని నేడు ప్రభుత్వాలు, సమాజం, సామాజిక శాస్త్రాలకు తిలోదకాలు ఇవ్వడం వల్ల పాఠశాల విద్య నుండి ఉన్నత, విశ్వవిద్యాలయాల వరకు విద్యావ్యాపారీకరణ, సైన్స్ విద్యకు పోటీ పెరిగిపోవడం వల్ల విద్యార్థులు సామర్థ్యానికి మించిన ఒత్తిళ్లు పెంచుకుంటూ సమాజంలో నైతిక విలువలను ఆశించడం అనేది ఇసుక నుండి తైలం తీయడం లాంటిదే. కావున ఆత్మహత్యలకు, ర్యాగింగ్‌కు మూలాలను గుర్తించి అన్ని దశల్లో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు దిద్దుబాటు చర్యలు చేపడితేనే సామాజిక విలువలతో కూడిన సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుంది. వెంటనే ప్రభుత్వాలు, సమాజం, తల్లిదండ్రులు ఆలోచించి పోరాడుతూ ముందుకుసాగాలి. ●

# ‘గ్లాకోమా’ పట్ల అప్రమత్తత అవసరం

బుర్ర మధుసూదన్‌రెడ్డి

ప్రకృతి అందాల విందు ఆరగించడానికి రెండు కళ్లు చాలవు. కంటిచూపు ఉన్నప్పుడే సప్తవర్ణ సింగిడి రంగుల ప్రపంచాన్ని దర్శించవచ్చు. భగవంతుడి సృష్టిని కళ్లారా చూడగలగడమే ఓ అపూర్వమైన ఆస్తి. దృష్టి దోషమున్న అభాగ్యుల జీవితాల్లో కారు చీకట్లే రాజ్యమేలుతాయి. కంటిచూపును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలను విధిగా తీసుకోవాలి. చికిత్సకన్న నివారణే మిన్న అని భావించాలి. తరచుగా నేత్రపరీక్షలు చేయించుకుంటూ, ప్రమాదకర అంధత్వ కారణ గ్లాకోమా దుస్థితి నుంచి దూరంగా ఉండే ప్రయత్నాలు చేయాలి. కంటిచూపు క్రమంగా మందగించడంతో ఏర్పడే దృష్టి లోపాన్ని గ్లాకోమా వ్యాధిగా గుర్తించాలి. ప్రపంచవ్యాప్తంగా అంధత్వానికి కారణమైన రెండవ అతిపెద్ద వ్యాధి అయిన గ్లాకోమా అనే నేత్ర సంబంధలోపాన్ని నివారించడానికి తరచుగా కంటి పరీక్షలు చేసుకోవడం,తొలి దశలోనే గుర్తించడం,వైద్యంతో నయం చేసుకోవడం జరగాలి. గ్లాకోమా ముదిరితే కంటిచూపు తగ్గిపోతూ, వైద్యులు కూడా నయం చేయలేని నిస్సహాయ దుస్థితికి చేరి, చివరకు కోలుకోలేని అంధత్వం ఆవహిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2.3 శాతం ప్రజలు గ్లాకోమా సమస్యతో సతమతం అవుతున్నారని, 4.5మిలియన్ల గ్లాకోమా రోగులు దృష్టి కోల్పోయారని, 2020నాటికే వీరి సంఖ్య 11.2 మిలియన్లకు చేరి ఉండవచ్చునని అంచనా వేశారు. ఇండియాలో కనీసం 12 మిలియన్ల ప్రజలు గ్లాకోమా సమస్యతో బాధపడుతున్నారని, వీరిలో 1.2 మిలియన్లు అంధత్వం పొందారని తేలింది. తెలంగాణలో ఐదు లక్షల గ్లాకోమా బాధితులు ఉన్నారని అంచనా. సాధారణంగా 90 శాతం కేసుల్లో గ్లాకోమా సమస్య ఉందని కూడా తెలియదు. వయసు పెరిగిన కొద్దీ గ్లాకోమా వ్యాధిబారిన పడే అవకాశం పెరుగుతుంది. ఇలాంటి ప్రమాదకర దృష్టిదోష సమస్య తీవ్రతను గుర్తించిన ప్రపంచ గ్లాకోమా అసోసియేషన్ నిరంతర కృషితో గ్లాకోమా వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో ప్రతి యేటా మార్చి ఆరు నుంచి 12 వరకు ప్రపంచ గ్లాకోమా వారం (వరల్డ్ గ్లాకోమా వీక్) పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. ‘ది వరల్డ్ ఈజ్ బ్రైట్, సేవ్ యువర్ సైట్’ అనబడే అంశం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత దశాబ్దకాలంగా గ్లాకోమా సంబంధ దృష్టి లోపాన్ని అనుభవిస్తున్న ప్రజల్లో ముఖ్యంగా వృద్ధులలో 30శాతం పెరిగిందని తేలింది. కంటిచూపుకు ప్రధానమైన దృష్టి నాడి దెబ్బతినడం కారణంగా బయటపడే దృష్టిలోపాన్ని గ్లాకోమాగా పిలుస్తారు. నేత్రాలు సక్రమంగా విధులు నిర్వహించడానికి నేత్ర నిర్దిష్ట ఆకారం నిలవడానికి కనీస నేత్ర పీడనం (11–21 యం యం మెర్క్యురీ) అవసరం అవుతుంది. దృష్టి నాడి బలహీన పడడం లేదా దెబ్బతినడంతో నేత్ర పీడనం అతిగా పెరిగినప్పుడు దృష్టి నాడి దెబ్బతిని కంటిచూపు క్రమంగా తగ్గిపోతూ, సకాలంలో గుర్తించని యెడల శాశ్వత అంధత్వం రావచ్చు. నేత్ర వ్యవస్థలో నిరంతరం నియమిత పరిమాణంలో జలద్రవాలు ఊరుతూ, కొంత ద్రవం కంటిలోంచి బయటకు వస్తుంది. ఈ జలద్రవం అవసరం కన్న తక్కువ ఉత్పత్తి అయినప్పుడు కంటి వ్యాధులకు దారితీస్తుంది. పుట్టుకతో, నవజాత శిశువుల్లో, చిన్నతనంలోనూ వచ్చే అవకాశం ఉన్నగ్లాకోమా వ్యాధి 40ఏళ్ల పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. గ్లాకోమా వ్యాధికి తీవ్రమైన లక్షణాలు ఏవీ కనిపించని కారణంగా కంటినొప్పి లాంటి లక్షణాలు అనుభవంలోకి వచ్చినప్పుడు నేత్ర వైద్యున్ని సంప్రదించాలి. తరుచుగా కంటి పరీక్షలు చేయించుకోవడం అనే మాత్రమే గ్లాకోమా ఎదుర్కొనే ఏకైకమార్గమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్లాకోమా వ్యాధిలో దీర్ఘకాలిక (క్రోనిక్) తీవ్రమైన (అక్యూట్) గ్లాకోమా రకాలు ఉన్నాయి. వయస్సు, మానవజాతి, బిపి, షుగర్, ఇతర వ్యాధులు, కుటుంబ నేపథ్యం హ్రస్వదృష్టి లాంటి అంశాలపై దీర్ఘకాలిక గ్లాకోమా ఆధారపడి ఉంటుంది. నేత్రపీడనం అతిగా పెరిగినప్పుడు తీవ్రమైనగ్లాకోమా లక్షణాలకు దారితీస్తూ, అంధత్వం రావచ్చు. గ్లాకోమా సమస్య వచ్చిన తరువాత తిరిగి నయం చేయడం అసాధ్యం కావడంతో ఈ వ్యాధిని నిశ్శబ్ద అంధత్వవ్యాధి లేదా చూపును దోచుకునే దొంగ వ్యాధిగా వర్ణిస్తారు. తొలిదశలో గ్లాకోమాను గుర్తిస్తే నయం చేసి దృష్టిని కాపాడవచ్చు. వ్యాధి ముదిరితే నయం చేయడం వీలుకాదని తెలుసుకుందాం. తొలిదశలో గుర్తించబడిన రోగులకు కంటి చుక్కలు, ఔషధాలు, శస్త్రచికిత్స విధానంతో నయంచేసే ప్రయత్నాలు చేస్తారు. గ్లాకోమా ప్రమాదం 40 ఏళ్లు దాటిన ప్రజల్లో సాధారణంగా కనిపిస్తాయని తెలుసుకొని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా నేత్ర పరీక్షలు చేసుకొని గ్లాకోమాకు దూరంగా, వెలుగులకు దగ్గరగా ఉండటానికి ప్రయత్నం చేద్దాం. ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకపోవడంతో గ్లాకోమా పట్ల ప్రజలకు జాగరూకత అత్యవసరం. ప్రపంచగ్లాకోమా వారం సందర్భంగా సమాజంలో ఉచిత నేత్ర పరీక్షల నిర్వహణ, గ్లాకోమా రోగులకు అవసరం చికిత్స,అవగాహన వేదికలు, ఉపన్యాసాలు, ప్రసారమాధ్యమాల ద్వారాప్రచారం,విద్యాలయాలలో వ్యాధి పట్ల సంపూర్ణఅవగాహన కల్పించడం జరగాలి. అదృశ్యశత్రువుగ్లాకోమా, ముందుచూపుతో తరుచుగా పరీక్షలు చేయించుకోవాలి. ●

# సమాన విద్యకోసం పరితపించిన ‘సావిత్రి’

తండ సదానందం

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు బాల్యంలోనే సమాజ సేవ, పోరాడే తత్వం, ధైర్యం, నాయకత్వ లక్షణాలుగల ధీరవనిత. తాడిత, పీడిత ప్రజల బాగుకోసం, వారిని చైతన్యం చేయడం కోసం ఆజన్మాంతం కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి, మహిళ చైతన్యమూర్తి, విద్య ద్వారానే మహిళ అభివృద్ధి సాధ్యమని నమ్మి భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా స్త్రీవిద్యను ప్రవేశపెట్టిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. విద్యనుంచి దూరం పెట్టబడి శూద్రులు, దళితులు, స్త్రీలకు సంబంధించిన విద్యపై ఎన్నో ఆంక్షలున్నా, వాటన్నింటిని ధైర్యంగా ఎదుర్కొని ప్రాణాలను పణంగా పెట్టి విద్యను అందించిన మహిళా విద్యాప్రదాత. చదువుల తల్లి అణగారిన వర్గాల మహిళలపట్ల వారి అభివృద్ధి పట్ల హక్కుల పట్ల నిరంతరం ఆలోచిస్తూనే విద్యావిషయంలో మాత్రం కుల ప్రసక్తి లేకుండా అన్ని కులాల వారికి బ్రాహ్మణ స్త్రీల కోసం కూడా విద్యను అందించడానికి, సమాన విద్యకు ఆనాడే నాందివేసిన విద్యాజ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే దక్షిణ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయగావు అనే చిన్న పల్లెటూరులో లక్ష్మీబాయి, కండోజి నేవసే పాటిల్ దంపతులకు మాలికులంలో జన్మించారు. ఆనాటి కాలంలో ఆడపిల్లకు ఆరేళ్లు రాగానే వివాహం చేసేవారు. సావిత్రిబాయికి తొమ్మిదవ యేటా 13సంవత్సరాల జ్యోతిబా పూలేతో వివాహం జరిగింది. జ్యోతిబా పూలే స్త్రీ విద్యావ్యాప్తి కోసం తన పొలంలోని మామిడి చెట్టు కింద పాఠశాల ప్రారంభించాడు. అందులో మొదటగా సుగుణబాయి, సావిత్రిబాయిలు విద్యార్థులు. ఇది స్త్రీవిద్యా ప్రయోగశాలగా చరిత్రలో నిలిచిపోయింది. పొలం పనులు పూర్తి అయ్యాక భోజనాలు ముగించుకొని ఆ మామిడి చెట్టు కింద భాషా సాహిత్యం, గణితం, సామాన్యశాస్త్రం వంటి అంశాలను అధ్యయనం చేయడం నేర్చుకోవడం జరిగింది. స్త్రీ విద్య పాపమని భావించే రోజుల్లో స్త్రీ విద్యావ్యాప్తి కోసం 1948లో పూణెలోని ఒక భవంతిలో స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. ఆనాడు భారతీయులు అనేక కులాలుగా విభజించబడి అందరికంటే దయనీయమైన స్థితిలో స్త్రీ జీవించేది. స్త్రీలపట్ల నీచమైన అభిప్రాయాలు కలిగి ఉండడాన్ని గ్రహించిన సావిత్రిబాయి పూలే, ఆ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఆమె విద్యను అస్త్రంగా చేసుకుంది. జ్యోతిబాపూలే తోడుగా స్త్రీ విద్య, స్వేచ్ఛ రెండు లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు అడుగు వేసింది. 1851 సెప్టెంబర్ 18న పూణెలోని రాస్తాపేటలో అమ్మాయిల కోసం మరొక పాఠశాలను ప్రారంభించారు. ఇది సహించని వారు పూలే దంపతులపై దాడులు చేయడం, ఉపాధ్యాయులను పాఠశాలకు రాకుండా చేయడం వంటి కుట్రలు చేశారు. దీంతో సావిత్రిబాయిపాఠాలు చెప్పేందుకు స్కూల్‌కి వెళ్లగా ఆ విషయం తెలిసి కోపోద్రిక్తులైన శత్రువర్గం స్కూల్‌కి



నేడు సావిత్రిబాయి పూలే వర్ధంతి

వెళ్తున్నప్పుడు సావిత్రిబాయిపై పేడ, రాళ్లు విసరడం వంటి అవమానాలకు గురి చేయగా, చదువు చెప్పేందుకు వెళుతున్న నాపై పేడ రాళ్లు విసురుతున్నారా? ఇవి నాకు పూలతో సమానం. ఇలా ప్రోత్సాహం అందిస్తున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది అని లెక్కలేనటువంటి అవమానాలను, కష్టాలను భరిస్తూ సమాన విద్యకోసం కృషిచేశారు. ఈ క్రమంలోనే శాస్త్ర విరుద్ధమైన కార్యక్రమాలు జ్యోతిబా పూలే దంపతులు చేస్తున్నారని, జ్యోతిబాపూలే తండ్రి గోవిందరావుకు కోపంవచ్చేలా చెప్పి వారిని ఇంటి నుండి గెంటివేయించడం జరిగింది. సమాజం కోసం సర్వస్వం త్యాగం చేయాలని నిశ్చయించుకొని లక్ష్యం కోసం కష్టాలకు భయపడకుండా భర్తతోపాటే నడిచి విద్యాభివృద్ధికోసం, ప్రజలందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం సుఖసంతోషాలను త్యాగం చేశారు. సమాజంలో జరుగుతున్న దురాచారాలను, బాల్య వివాహాలను అరికట్టి, వితంతు వివాహాలను ప్రోత్సహించి స్త్రీలకు అండగా నిలిచారు. కాశీబాయి అనే బ్రాహ్మణ వితంతు గర్భిణీ మహిళ ఆత్మహత్య చేసుకోబోగా ఆమెను రక్షించి, వారి ఇంటిలోనే ప్రసవం పోసి పుట్టిన మగ బిడ్డను దత్తత తీసుకొని చదివించి డాక్టర్ను చేశారు. యశ్వంతరావు పేదవారికి ఉచితంగా వైద్యం అందించేవాడు. 1876–77లోమహారాష్ట్రలో భయంకరమైన కరవు వచ్చి తిండి గింజలన్నీ పూర్తి అయిపోయి అంతా ఆకలితో అలమటిస్తున్నటువంటి సందర్భంలో పూలే దంపతుల హృదయం ద్రవించి, అలాంటి విపత్కర పరిస్థితిలో సత్యశోధక్ సమాజ్ అనే సంస్థ ద్వారా అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేసి నిరాశ్రయులైన పిల్లలకు భోజనం ఏర్పాటుచేశారు. వీరిఉత్సాహం, ధైర్యం, పట్టుదల సహకార భావాన్ని చూసిన మిత్రులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. శారీరకంగా బలహీనులైనా మానసిక ధైర్యంతో ఉండి సమాజ సేవకు సావిత్రిబాయి పూలేని ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే 1890నవంబరు 28న తుదిశ్వాసవిడిచారు. అయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన సావిత్రిబాయి పూలే 1897 సంవత్సరంలో పూణె నగరాన్ని ప్లేగు మహమ్మారి చుట్టుముట్టినప్పుడు విలవిల్లాడుతున్న ప్రజానీకానికి నిరంతర సపర్యాలు చేసి ఆమె కూడా అదే వ్యాధికి గురై 1897 మార్చి 10వ తేదీన 66 సంవత్సరాల రెండు నెలల ఏడురోజుల వయసులో మరణించింది. దేశం కోసం పనిచేసిన వారు మరణించినా జీవించి ఉంటారని భగత్‌సింగ్ అన్నట్లు ఆమె జీవితం నిలువెత్తు నిదర్శనం. ఆకాలంలోనే విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని, మరి ముఖ్యంగా మహిళల విద్యఅవశ్యకమని భావించిన పూలే దంపతులు ఆ దిశగా కృషిచేయడం అద్వితీయం. నేటి పరిస్థితులు పరిశీలించినట్లయితే ప్రజాస్వామిక పాలక ప్రభుత్వాలు విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. సావిత్రిబాయిపూలే ఆశయాలను గాలికి వదిలేయడమే. మహనీయులను మరవకుండా,వారి ఆశయాలను కొనసాగించేలా ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు, మేధావులు కృషి చేయాలి. ●

విజయవాడ వార్త

### నిత్యావసర ధరలు పెరుగుతుండటంతో
# సామాన్యుడి జీవనం ప్రాణసంకటం

**చాట్రాయి,మార్చి9,ప్రభాతవార్త**

నిత్యావసర వస్తువుల ధరలకు తోడు గ్యాస్ రేటు కూడా పెరుగుతుండటంతో సామాన్యుడి జీవనం దుర్భమవుతోంది.నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలు రావటంతోపాటు గ్యాస్ బండ ధర కూడా గణనీయంగా పెరగటంతో పొయ్యికింద బండ భారం, పొయ్యి మీద కుండ భారంగా సామాన్యుడి జీవనం మారిపోయింది. ఇప్పటికే కరోనా వచ్చిన నాటి నుండి నిత్యావసర వస్తువులు పెరుగుతుండటం, దీనికి తోడు వ్యాపారులు కూడా కృత్రిమ కొరత సృష్టించటంతో సామాన్యుడి పరిస్థితి దయనీయంగా మారింది. సామాన్యుడు పచ్చడి మెతుకులు తప్ప కూరతో భోజనం చేయలేని పరిస్థితి ఉంది. నిత్యావసర సరుకులతోపాటు కూరగాయల ధరలకు కూడా రెక్కలు రావటంతో పేదవాడి జీవనం చెప్పనలివికాకుండా మారిపోతోంది. దీనితో పాటు గ్యాస్ బండ ధర వెయ్యి రూపాయిలు కావటంతో కట్టెల పొయ్యే శరణ్యమయ్యే అయిందని పలువురు పేదలు గగ్గోలు పెడుతున్నారు. గతంలో కట్టెలు బయట అటవీ ప్రాంతంలో తీసుకువచ్చేవారమని ఇప్పుడు అవికూడా కరువయ్యాయని జీవన పరిస్థితి ఏమిటో అర్థకం కాకుండా ఉందని పొయ్యి కింద భారమై చిధ్రమైన జీవనం సాగిస్తున్నామని పలువురు వాపోతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఉండి పేదవాడికి భారం కాకుండా పాలన సాగించాల్సిన అవసరం ఉందని విలాసాల మీద ట్యాక్సులు పెంచినా పేదోడికి ఎటువంటి ఇబ్బంది ఉండదని నిత్యావసర వస్తువులపై నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.



గ్యాస్ బండ

# హివాగా స్కిన్ హెయిర్ బ్యూటీ సెలూన్ అధినేతకు నేషనల్ బిజినెస్ మింట్ అవార్డు

**విజయవాడ, మార్చి 9, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కరెన్సీ కాలనీలో "హివాగా స్కిన్ హెయిర్ బ్యూటీ సెలూన్ అండ్ ఈస్తటిక్స్' వ్యవస్థాపకురాలు ఎస్.హరిత సౌందర్యం మరియు వ్యక్తిగత సంరక్షణ క్రింద నేషనల్ వైడ్ బిజినెస్ మింట్ అవార్డు అందుకున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఆ క్రమంలో ఎస్ హరిత మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజు తన విజయం మహిళా లోకంతో పంచుకుంటూ, మహిళలు మహిళా సాధికారతతో విస్తృత అభిప్రాయాలు కలిగి ప్రతి స్త్రీ తమ ఆలోచనలు, అభిరుచులను ఆశక్తితో కన్న కలలను సాధించాలని ఆమె అన్నారు.



# నేడు "దర్పణం" పుస్తకావిష్కరణ, "పాకుడురాళ్ళు" నాటక ప్రదర్శన

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :**

గుంటూరు కళాపరిషత్ రజతోత్సవ ప్రత్యేక సంచిక "దర్పణం" పుస్తకావిష్ఠ మహోత్సవం శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమం దిరంలో జరుగుతుందని గుంటూరు కళాపరిషత్ అధ్యక్ష,కార్యర్శులు వల్లూరు తాండవ కృష్ణ,బి.పూర్ణ తెలిపారు.విజ్ఞానమందిరం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారన్నారు.ముఖ్యఅతిదిగా ప్రఖ్యాత నాటక రచయిత,ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సంస్కృతి సమితి విశ్రాంత ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ హాజరవుతారని తెలిపారు.అదేవిధంగా ప్రముఖ సాహితీవేత్త,హిందూ కళాశాల తెలుగుశాఖాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు పుస్తక పరిచయం చేస్తారని వివరించారు.ప్రముఖ నాటక రచయిత దర్పణం సంపాదకులు,అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ అతిధిగా హాజరుకానున్నట్లు తెలిపారు.సభానంతరం నస్రీన్ ఇషాక్ దర్శకత్వం వహించిన డాక్టర్ రావూరి భరద్వాజ 'పాకుడురాళ్ళు" నాటక ప్రదర్శన జరుగుతుందని,600పేజీల నవలను 10యూనిట్లుగా కుదిచి 1.40నిమిషాల నాటకంగా మలచినట్లు తెలిపారు.మంజరీ అనే ఆశాజీని సినీపరి శ్రమలోనికి అడుగుపెట్టే సన్నివేశాలతో పాటు అడుగుపెట్టాక ఎదురయ్యే పరిస్థితులు వాటి పరిణామాలనూ ఈ నాటకం ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చెప్పారు.ఈ సమావేశం లో గుంటూరు కళాపరిషత్ ఉపాధ్యక్షులు పివి మల్లికార్జునరావు,నాయుడు గోపి పాల్గొన్నారు.

# ప్రతి మహిళా రోజు యుద్ధం చేయాల్సిన పరిస్థితి

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :**

21వ శతాబ్ధంలో ఉన్నా నేటికీ మహిళలు వివక్షనిండిన సమాజంలో జీవిస్తున్నారని స్థిరమైన ప్రశాంతమైన భవిష్యత్తుకోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి మహిళా ప్రతిరోజూ యుద్ధం చేయాల్సి వస్తుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్న మహిళా మేధావులు,సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త వి.జయ మాట్లాడుతూ ఎన్నో అద్భుతాలకు భిన్నంగా నిలుస్తున్నా సమాజం ఆమెపట్ల చూపిస్తున్న దోరణి మాత్రం మారటం లేదన్నారు.ప్రముఖ రచయిత్రి ఎ.వి.కె. సుజాత మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవమని అమానవీయ పని పరిస్థితులకు వ్యతిరేకంగా ఉపాధి భద్రత,8గంటల పని,కనీసవేతనం ఓటుహక్కు కోసం పోరుసల్పిన మహిళా స్ఫూర్తిని మననం చేసుకోవాల్సిన రోజన్నారు.మహిళా మేధావులు జయ,సుజాతలను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కారించారు.

# జిల్లా క్రీడా ప్రాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం 7గంటలకు స్థానిక బి.ఆర్.స్టేడియం నుండి ర్యాలీని జిల్లా క్రీడా ప్రాధికర సంస్థ,ముఖ్యకార్యనిర్వాహణాధికారి ఎస్.పల్లవి ప్రారంభించారు.ర్యాలీలో మహేష్ బాబు,చీఫ్ కోచ్, నరసింహారెడ్డి సో ఎర్ట్ స ఆఫీసర్ శాప్ శ్రీనివాసరావు,సూపరింటెండెంట్,స్టేఫ్ మరియు క్రీడా శిక్షకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.గురువారం ఉదయం బి.ఆర్.స్టేడియంలో మహిళా క్రీడాకారులకు 100,200,400మీటర్ల అథ్లెటిక్స్ రన్ పోటీలను నిర్వహించారు.

# మత్తు పదార్ధాలకు దూరంగా ఉండటం కౌమార బాలల బాధ్యత

**పెదకాకాని,మార్చి9,ప్రభతవార్త:** మండల పరిధిలోని కొప్పురావురు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలనందు ఛైల్డ్‌రైట్స్ అడ్వోకేసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో మంచి అలవాట్లు సంపూర్ణజీవితం మత్తుపదార్ధాలకు దూరంగా ఉండటం కౌమారబాలల బాధ్యత అవగాహన కారర్యక్రమం గురువారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎస్.రామాంజిరెడ్డి వైద్యాధికారి మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు ఆలవాటు పడినవిధ్యార్ధులు,యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతన్నారని,ఒక్కసారి దినికి బానిసలైన తరువాత నేరాలుచేయటానికి వెనకాడరని,బాలలు వారి బంగారు భవిష్యత్తునుపాడు చేసుకోవడంజరుగుతుందాని తెలిపారు.మత్తు పదార్ధలను వాడటం ద్వారా డిప్రెషన్,ఆందోళన,మానసిక సమ్యసలు,గుండెసంబంధిత,శ్వాసకోశ వ్యాధులువస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆలాసాంబశివరావు, సంధ్యారాణి,ఎ.ఎన్.యమ్.రాజ్యలక్ష్మి పాఠశాల హ్చ్.యమ్.డీ.ప్రభాకరావు,పాఠశాలసిబ్బంది, బాల.బాలికలు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి ఈఏపిసెట్ దరఖాస్తుల స్వీకరణ

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** ఇంజనీరింగ్,వ్యవసాయం,ఫార్మసీ కోరు స ల్లో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపిసెట్ ధరఖాస్తుల స్వీకరణకు ఈనెల 10న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.ఈనెల 11 నుంచి ఏప్రిల్ 15వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరిస్తారు.అపరాధ రుసుములతో మే14 వరకు అవకాశం ఉంటుంది.మే 5నుంచి అభ్యర్ధులు హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఎంపిసీ విభాగం వారికి మే 15నుంచి 18వరకు ప్రవేశ పరీక్ష ఉంటుంది.ఈసెట్‌కు బుధవారం ప్రకటన విడుదల చేయగా...ఐసెట్‌కు 17న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

# 14న నులిపురుగుల నివారణ ట్యాబెట్ల పంపిణీ

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఈనెల 14న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యా సంస్థల్లో నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు డీఈవో పి.శైలజ తెలిపారు.ఒకటి నుండి 18ఏళ్ళలోపు వయస్సుగల పిల్లలతో పాటు కిశోర బాలలందరికీ ఈనెల 14న అల్బెండజోల్ 400ఎంజి మాత్రలను అన్ని అంగన్‌వాడీ ప్రాధమిక,ఉన్నత పాఠశాలలు,కళాశాలలో ఉచితంగా అందజేస్తామని తెలిపారు.దీనిపై విద్యార్ధులకు,వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్క విద్యార్థి నులి పురుగుల నివారణ మాత్రలను తీసుకునే విధంగా చూడాలని ఉప విద్యాశాఖాధికారులు,ఎంఈఓలతో పాటు అన్ని యాజమాన్యాల్లో ని పాఠశాలల హెచ్‌ఎంలను ఆదేశించారు.ఆరోజున అందుబాటులో లేకుండా ఉన్న పిల్లలకు ఈనెల 18న జరిగే మాస్ ఆప్ కార్యక్రమంలో మాత్రలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఏదైనా అత్యవసర వైద్య సహాయానికి 104నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

# శాసన మండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**బాపట్ల,మార్చి9,ప్రభాతవార్త :**

గాడ్యుయేట్,ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో గురువారం విలేకరుల సమావేవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలి ఎన్కిల్లో ఓటర్లరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్వహించుకోవాలాన్నారు.ఓట్లు వేయడానికి వెల్లెటువంటి ఓటర్ల తప్పని సరిగా తీసుకు వెళ్ళాలన్నారు. చిత్తూరు,నెల్లూరు ప్రకాశం గ్రాడ్యుయేట్ నియోకవర్గానికి 22 మంది అభ్యర్ధులు పోటీ చేస్తున్నారన్నారు. బాటప్ల జిల్లాలోని 13 మండలాల్లో 26,390 మంది గ్ర్యాడ్యుయేట్ ఓటర్ల కోసం 27 పోలింగ్ కేంద్రానలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఉపాధ్యాయ నియోజకరర్గం నుంచి 8 మంది అభ్యర్ధులు పోటీ చేస్తుండగా బాపట్లలో 1,789 మంది ఓటర్లు ఉన్నారని వీరికోసం 13 పోలింగ్ కేంద్రానలు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్ధుల ప్రచారం 12వ తేది సాయింత్రం 6 గంటలకు ముగుస్తుందన్నారు. ఓటర్లు ఏవిధంగా ఓటువేయాలనే అంశంపై మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే 90 శాతం స్లీప్‌లు అందించామన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు9 ప్రత్యేక సాధారణసెలవు అనుమతి ఉందన్నారు. ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహిండానికి 400 మంది ఉద్యోగులు నియమించామన్నారు. బందోభస్తు కోసం 666 మంది పోలీసు సిబ్బందిని నియమించామన్నారు.ఎన్నికల సామగ్రిని పరిశీలించడానికి మైక్రో అబ్జర్వలను నియమించామన్నారు.13 ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు 6 స్టాస్టికల్ సర్వే బృందాలు పనిచేస్తున్నాయన్నారు.

ఈ నెల 12వ తేది ఎన్నికల సామగ్రిని పంపిణి చేస్తున్నామన్నారు. దీనకోసం 5 సెక్టార్లను ఏర్పాఉ చేయడం జరిగిందన్నారు. సామగ్రిని ఎన్నికల సిబ్బ ందిని తరలిండానికి నిర్దేశించి రూట్లలోనే వాహనాలు వేలతాయన్నారు. పోలింగ్ బూత్‌లలో సీసీకెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.విధుల్లో ఉన్నపోలీసులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తున్నామన్నారు.దీని కొసం చీరాల ఆర్డీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ఎన్నికల రోజు మద్యం దుకాణాలకు అనుమతి లేదన్నారు.బాపట్ల పరిదిలోరెండు తీవ్ర సమస్మాత్మక,7 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అయా కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,అడిషనల్ ఎస్పీ పి.మహేష్,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# నగరపాలక సంస్థ కాల్‌సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 9,ప్రభాతవార్త :** నగర ప్రజల నుండి స్థానిక సమస్యల పరంగా అందే ఫిర్యాదులు పక్కాగా నమోదుచేసి,సంబంధిత అధికారులకు పంపాలని నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ సిబ్బందిని కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు.గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాల్ సెంటర్‌ను కమీషనర్ తనిఖీ చేసి,రిజిస్టర్‌లో నమోదు చేసిన ఫిర్యాదుదారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు.నగర ప్రజలు తమ స్థానిక సమస్యలపై కాల్ సెంటర్ లేదా వాట్స యాప్ కు ఇచ్చే ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయా సమస్యల వారిగా విభాగాధికారుల కు పంపాల న్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఫిర్యాదుదారులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదును క్లోజ్ చేయాలని స్పష్టంచేశారు.అందిన ఫిర్యాదుల్లో పట్టాభిపురం,కృష్ణనగర్ ల నుండి ఫిర్యాదు చేసినవారికి కమీషనర్ నేరుగా ఫోన్ చేసి వారి సమస్య తెలుసుకొన్నారు.నగరంలో ఇంకనూ తాగునీటి సమస్యపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని ఏఈల వారీగా తాగునీటి సరఫరా పై పిన్ పాయింట్ నివేదిక ఇవ్వాలని ఎస్ఈ ని ఆదేశించారు.కాల్‌సెంటర్‌కి అందే ఫిర్యాదు ల పరిష్కారం సత్వరంగా సంపూర్ణంగా ఉండాలని,సదరు ప్రాంతాలను ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు.నగర ప్రజలు కూడా తమ స్థానిక సమస్యలపై అందుబాటులోని వార్డు సచివాలయంలో ఫిర్యాదు చేయవచ్చని లేదా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ 0863-2345103, 104,105 నంబర్లకు లేదా 98499 08391కు వాట్స్ అప్ చేయవచ్చని తెలిపారు.



కాల్ సెంటర్‌లోని రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్

# ఘనంగా సిబార్‌లో మహిళాదినోత్సవం వేడుకలు


**పెదకాకాని,మార్చి9,ప్రభాతవార్త:** మండలపరిధిలోని తక్కెళ్ళపాడు సిబార్‌దంతవైద్య కళాశాలలో అంతర్జాతీయమహిళాదినోత్సవం పురస్కరించుకుని గురువారం ఆర్థోడాటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈరార్యక్రమాన్నికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన వైయస్.ఆర్.ఆరోగ్యవిశ్వ విధ్యాలయరిజిస్ట్రార్ డాక్టర్‌రాధికరెడ్డి మాట్లాడుతూ సిబార్‌దంత వైద్యకళశాలలో80శాతం విధ్యార్థులు,60శాతం మహిళాఅధ్యాపకులు ఉండటం అభినందనీయమున్నారు,కుటుంబ దేశ ఆర్థికప్రగతి మహిళల భాగస్వామ్యం విశిష్టత ప్రాముఖ్యతను గూర్చి వివరించారు,మహిళలు ధైర్యంగా సవాళ్లను ఎదుర్కొనిఅన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నరు.అనంతరము 36ఎళ్ల విశ్వవిధ్యాలయం చరిత్రలో మొట్టమొదటి మహిళారిజిస్ట్రార్గ నియమించబడిన డాక్టర్ రాధికరెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో సిబార్‌దంత వైద్యకళాశాల డీన్ డాక్టర్ లింగంనేని కృష్ణప్రసాద్, డైరెక్టర్.కృష్ణమోహన్,ఎక్స్ ఈసీ మెంబర్ డాక్టర్.పి.రేవతి,ప్రిని స పాల్.డాక్టర్.బివి.రమణారెడ్డి,అధ్యాపకులు, విద్యార్ధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజయడైరీ ద్వారా కళ్యాణమస్తు

**చాట్రాయి,మార్చి9,ప్రభాతవార్త**

విజయడైరీలో పాలుపోసే వారికి అనేక బహుమతులు అందచేస్తున్నట్లు విజయడైరీ జిల్లా డైరక్టరు బొట్టు రామచంద్రరావు చెప్పారు. మండలంలో మర్లపాలెం గ్రామానికి చెందిన ఒబిల్లనేని వరప్రసాద్ కుమార్తె స్రవంతికి ఆయన కళ్యాణమస్తు పథకం క్రింద 20వేలు విలువైన బంగారు నాణెంను అందచేశారు. అదే విధంగా మండలంలోని చిత్తపూరు కమ్మటూరులోని పాలకే ంద్రంలో పాలుపోస్తున్న మామిళ్లపల్లి శ్రీనివాసరావు కుమారుడు రాముకు కూడా కళ్యాణమస్తు పథకం కింద 20వేలు విలువైన బంగారు నాణెంను ఆయన అందచేశారు. అందువల్ల విజయ డైరీలో పాలు పోసి అన్ని పధకాలను వర్తింప చేసుకోవాలని ఆయన కోరారు. పాలు ధర కూడా ఎక్కువగా ఇస్తున్నందున ప్రజలు బయట కేంద్రాలకు విజయడైరీకి తేడా తెలుసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, పాల ఉత్పత్తిదారులు, సహకారం సంఘ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# హైస్కూల్లో కూలడానికి సిద్దంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్

### పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, మార్చి 9, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం కంభంపాడు జడ్పీ హైస్కూలు గ్రౌండ్‌లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్న సంబంధిత గ్రామ పంచాయతీ శాఖ ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం పట్ల ఆ ప్రాంత చిరువ్యాపారులు, హైస్కూలు విద్యార్ధులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఓవర్ హెడ్ ట్యాంకు గత ఎన్నో ఏళ్ల నుండి శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉండడం వల్ల ఈ ట్యాంక్ ద్వారా గ్రామంలో పైప్‌లైన్ ద్వారా కుళాయిలకు నీటి సరఫరాను ఏనాడో నిలిపివేశారు. ప్రస్తుతం ఈట్యాంక్ శిథిలమై ఆ ట్యాంక్ పరిసరాల్లో ఎన్‌హెచ్-30 జాతీయ రహదారి డ్రైనేజ్ పక్కన బడ్డీకొట్లు పెట్టుకొని, బార్బర్, సైకిల్ షాపులకు సంబంధించిన స్పేర్‌పార్టులు విక్రయించే చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ ట్యాంక్ ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఇకనైనా ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ కూలి విద్యార్థులపై చిరువ్యాపారులపై పడి ప్రమాదాలు జరుగక ముందే ఈ ట్యాంక్‌ను తొలగించి, కొత్త ట్యాంకును నిర్మించి కుళాయిలకు నీటి సరఫరాను పునరుద్దరించాలని, ఈ ప్రాంత ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులుకు విజ్ఞప్తి చేశారు.



### ఎవర్‌గ్రీన్ రంగంగా
# ఇంజనీరింగ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:**

మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వెల్లూరు(తమిళనాడు)లోని విట్ స్కోప్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు సూచించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఆచార్య రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది ఎవర్‌గ్రీన్ రంగంగా నిలుస్తుందన్నారు. ఈ కోర్సు దశాబ్దాల నుంచి మనుగడ సాగిస్తుందన్నారు. విద్యార్థులు, నైపుణ్యంను, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అనేది నిరంతరం ఉంటుందని దానిలో వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడైతే కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నతంగా రాణించవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటిటి, బ్లాక్‌చైన్, బయో ఇన్ఫర్‌మేటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ వంటి కోర్సులకు అధికంగా డిమాండ్ పెరుగుతుందన్నారు. వాటిపై నాలెడ్జ్ సాధించిన వారికి అపార ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వీటిల్లో వచ్చే వేతనాలు సైతం అత్యధికంగానే ఉంటాయని పేర్కొన్నారు. దీనికి కారణం వ్యాపార, ఉత్పత్తి రంగాల్లో రోజుకో క్రొ ఆవిష్కరణ వస్తుందన్నారు. కొత్త కొత్త ఉత్పత్తి వినియోగదారుల ముందు ఉంటోందని పేర్కొన్నారు. వీటి తయారీ వెనుక ఎంతోశ్రమ, పరిశోధన ఇమిడి ఉంటాయని వాటికి సంబందించిన రీసెర్చ్ అ ండ్ డెవలప్‌మెంట్ నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే సాంకేతికత వృద్ధి చెందుతుందని అవసరాలకు తగినట్లుగానే సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. వాటికి బానిసలుగా కాకూడదన్నారు. వర్సిటీలోవిద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యోగాలతో వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులోబాగంగా నిరంతరం ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారిని ఆహ్వానించి సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటిపై అవగాహన పెంచుతున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితే సాధించవచ్చు అంటారు కానీ అందులో ఇష్టం కూడా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్ధయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- సృజనాత్మకతతో అపార ఉపాధి అవకాశాలు**
**- వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబు**





వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబును సన్మానిస్తున్న ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

# భవనం పరంజాపై నుండి జారిపడి తాపీమేస్త్రి దుర్మరణం

**ఎ కొండూరు, మార్చి 9, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన మోదుగు సోములు (56) అనే తాపీమేస్త్రీ తిరువూరులో మధిర రోడ్డులో ఇంటి నుండి వెళ్లి గురువారం కంభంపాడు గ్రామంలో స్థానికంగా ఉన్న ఒక ఆర్‌ఎంపి డాక్టర్‌కు చెందిన భవనానికి సంబందించి పరంజా నిర్మాణం చేస్తూ ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ సోములును వైద్య సౌకర్యం నిమిత్తం తిరువూరు ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## శ్రీ పార్వతీ దేవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలె ం గ్రామ సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శ్రీ పార్వతీ దేవి అమ్మవారి దేవాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు, ఎన్టీఆర్ కృష్ణా జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నెల 20వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వైఎస్సార్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను 18మందిని వెల్లడించగా వాటిలో ఎమ్మెల్యే కోటా క్రింద ఎమ్మెల్సీ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్‌ను ఖరారు చేస్తూ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో భాగంగా గురువారం రాజశేఖర్ తన నామినేషన్‌ను దాఖలు చేసేందుకు చిలకలూరిపేట పట్టణంలోని తన నివాసం నుంచి కార్యకర్తలతో కలిసి బోయపాలెం గ్రామం చేరుకొని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి నేరుగా రాష్ట్ర సచివాలయానికి వెళ్లారు. ఆయనతోపాటు నియోజక వర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## వాతావరణ సంక్షోభం అప్రమత్తత

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :** వాతావరణ సంక్షోభాలు ఇక నిత్యకృత్యం కానున్నందున వీటి దుష్ప్రభావాన్ని ధీటుగా ఎదుర్కొనేలా విధానరూపకల్పన చేయడమే తక్షణకర్తవ్యంగా పాలకులు కదలాలని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం డిమాండ్ చేసింది.స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో వాతావరణ సంక్షోభం అప్రమత్తత అంశంపై పాల్గొన్న సంస్థ సభ్యులు చర్చించారు.సమావేశంలో జనవిజ్ఞాన వేదిక నాయకుడు వలమారెడ్డి మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో పవనాల సహజమార్గం ఎల్ల ఈ ఏడాది ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరిగి వాతావరణ దోరణుల్లో సంక్షోభం తప్పకపోవచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారన్నారు. 2023లో ఉష్ణోగ్రతలు దోరిని అయిన ఎల్‌నినో విరుచుకుపడే ప్రమాదం నూటికి తొంభైపాళ్ళు ఉంటుందని తెలుస్తుందని అదే జరిగితే ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు 1.5డిగ్రీల మేర పెరుగుతాయన్నారు.జిల్లా మెడికల్ షాపుల సంఘం కార్యదర్శి సాయిరం మాట్లాడుతూ పరిస్థితి ముందే తెలియరాదడంతో నగర వ్యూహకర్తల మొదలు గ్రామీణ రైతులదాకా అందరూ ఇక నష్టనివారణ చర్యలకు దిగాలన్నారు.సమావేశంలో ఉపాధ్యాయ ఉద్యమనేత టివి సత్యనారాయణ,సంస్థ సభ్యులు మల్లికార్జునరావు,టివి ప్రసాద్‌లు ప్రసంగించారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్,కేర్‌వెల్ హాస్పటల్ అధినేత డాక్టర్ షేక్ నాగూర్‌బాషా పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్‌బాషా తెలిపారు.స్థానిక గుంటూరువారితోట 7వ లైన్‌లోని కేర్‌వెల్ హాస్పటల్ ఉదయం 10నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉచిత వైద్యశిబిరం జరుగుతొందన్నారు.నగరప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## స్టూడెంట్ అభ్యాసన ప్రక్రియకు మరింత మెరుగు

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** స్టూడెంట్ అభ్యాసన ప్రక్రియకు మరింత మెరుగు దిద్దుతున్నామని లీడ్ సమిట్ మెహతా పేర్కొన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలు గల పాఠ్యప్రణాళికతో మల్టిమోడల్ బోధన అభ్యాసన పద్ధతులతో,టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలతో నెప్ 2020కి అనుగుణమైన లీడ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అని ఆయన పేర్కొన్నారు.లోతుగా కాన్సెప్టులను అర్థం చేసుకోవడంలో అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యం సాధించడంలోనూ విద్యార్థులకు తోడుగా నిలుస్తుందని వెల్లడించారు.ఆం ధ్రప్రదేశ్‌లోని 240కి పైగా స్కూళ్ళలో లీడ్ యొక్క ఇంటిగ్రెటెడ్ స్కూల్ సిస్టం ఇప్పటికే అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో 90వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోందని వెల్లడించారు.అంతకుమించి 2500పైగా మందికి పైగా టీచర్లు ఇప్పటికే లీడ్ ద్వారా శిక్షణ పొంది సర్టిఫై అయ్యారని లీడ్ కో-ఫౌండర్,లీడ్ సమిట్ మెహతా పేర్కొన్నారు.

## మహిళలకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సుప్రసిద్ధ టెలికామ్ ఆపరేటర్ వి.జాబ్ సెర్చ్ ప్లాట్‌ఫామ్ అప్నాతో భాగస్వామ్యం చేసుకునే అర్హత గల మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని సంస్థ ప్రతినిధి తెలిపారు.ఈ యాప్ ద్వారా మహిళలు టీచర్లు,టెలికాలర్లు,రిసెప్షనిస్టుల మొదలైన ఉద్యోగాలకు కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.వీటితోపాటుగా వేలాది పార్ట్‌టైమ్,వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు సైతం వి.యాప్‌పై వి.జాబ్స్,విద్య వేదికపై లభిస్తాయని తెలిపారు.ఈ ఆఫరింగ్స్ వి యాప్‌పై మార్చి 7నుంచి 14వరకు అందుబాటులో ఉంటాయన్నారు.

## చేయి..చేయి కలుపుదాం



**గుంటూరు కలెక్టరేట్, మార్చి 9,ప్రభాతవార్త :** చేయి,చేయి కలుపుదాం స్వచ్ఛతలో గుంటూరును అగ్రస్థానంలో నిలుపుదాం అని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ "దైవత్వానికి చెన్నంటి ఉండేది పరిశుభ్రమైన పరిసరాలే" ఆరోగ్యమైన గుంటూరును ఆవిష్కరించాలంటే ప్రతి ఒక్కరూ చురుకైన భాగస్వాములు కావాలని కోరారు.ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ఉద్యమంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నప్పుడే స్వచ్ఛ గుంటూరు కల సాకారం అవుతుందని చెప్పారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు అందరూ ఆహ్వానితులే అని అప్పిరెడ్డి తెలిపారు.శు భ్రత లేనిదే భద్రత లేదు.మార్పు మనతోపాటు మన ఇల్లు,మన పరిసరాల నుండే మొదలవ్వాలన్నారు.ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు దృష్ట్యా చేపట్టే ప్రతి కార్యక్రమంలో ప్రజలు మేము సైతం అంటూ భాగస్వాములు అవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బత్తుల దేవానంద్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్,ఏంహెచ్ఓ. భానుప్రకాష్,వివిధ డివిజన్ల అధ్యక్షులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగీత సన్మండలి వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,మార్చి 9,ప్రభాతవార్త :** గాయత్రి మహిళ సంగీత సన్మండలి 26వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 11,12తేదీల్లో బృందావన్‌గార్డెన్స్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జరుపుకోనున్నట్టు సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి తెలిపారు.రెండు రోజుల పాటు సాయంత్రం ప్రముఖ విద్వాంసులచే సంగీత విభావరి కార్యక్రమం ఉంటుందన్నారు.

## కనుల పండువగా శ్రీలక్ష్మీనారాయణుల కళ్యాణం

### - మహా పూర్ణాహుతి



**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 26నుండి విశేషంగా నిర్వహిస్తున్న 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం 8 గంటల నుండి శ్రీ లక్ష్మీనారాయణుల కళ్యాణం,శ్రీలక్ష్మీనారాయణ హోమం మహా పూర్ణాహుతి,విశేష అన్నసమారాధనతో వార్షిక బ్రహ్మోత్సవాలు సుసంపన్నమైనాయి.ఆలయ నిర్వాహకులు మర్రిప్రసాద్ అర్చక బృందం నిర్వహణలో లక్ష్మీనారాయణుల కళ్యాణం వేదమంత్రాల నడుమ భక్తుల గోవిందనామంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.లక్ష్మీనారాయణులకు చామంతి, గులాబీలు,మల్లెలు, కనకాంబరాలు,సంపెంగ వంటి అనేక పుష్పాలతో,సుగంధ ద్రవ్యాలతో కనుల పండువగా పుష్పాభిషేకం.అనంతరం లక్ష్మీనారాయణ హోమం వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో మర్రిపాటి ప్రసాద్,శివాలయం అర్చకులు భాస్కర్ స్వామి కళ్యాణంలో పాల్గొన్న దంపతులు,భక్తుల సమక్షంలో స్మరణతో మహా పూర్ణాహుతి నిర్వహించి ఆలయ సంప్రోక్షణ,భక్తులకు సంప్రోక్షణ తీర్థ ప్రసాదాలను అందించారు.శివాలయ ప్రాంగణం మరియు రెండు ప్రాంతాల్లో అన్నసమారాధన విశేషంగా నిర్వహించారు.4గంటల వరకు కొనసాగిన అన్నప్రసాద వితరణలో సుమారు 10వేల మందికి పైగా అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించిన దాతలకు,భక్తులకు,ఆలయ అర్చక బృందం,సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీలు సహకరించాలి



**బాపట్ల,మార్చి9,ప్రభాతవార్త :** శాసన మండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు .గ్రాడ్యుయేట్ ,ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలపై గురువారం రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి రాజకీయ పార్టీలు వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.బీఎల్ఓల ద్వారా ఓటర్ల స్లిప్‌లను ఓటర్లకు అందిస్తున్నామన్నారు. శాసనమండలి ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాల ద్వారానే ఓట్లు వేయాల్సి ఉన్నందున ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీ ఏజెంట్లను ధృవీకరించిన తదుపరి ఎన్నికల బూత్‌లోకి గుర్తింపు కార్డులతో అనుమతిస్తామన్నారు. దీని కోసం ముందస్తుగా ఏజెంట్ల ఫోటోలు,ధృవీకరణ పత్రాలు ఎన్నికల అధికారులకు ఇవ్వాలన్నారు.పోలింగ్ బూత్‌లోని సెల్‌ఫోన్‌లు అనుమతించేది లేదన్నారు. బాపట్ల జిల్లాలోని 13 మండలాల్లో శాసనమండలి ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ నెల 13వ తేది ఉదయం 8 నుంచి 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రాథమిక సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్ల కు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో కె.లక్ష్మీశివజ్యోతి,చీరాల ఆర్‌డీవో పి.సరోజిని,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం



**బాపట్లరూరల్,మార్చి9,ప్రభాతవార్త :** దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు తెలిపారు.పట్టణంలోని గంటా అంజిబాబు స్వగృహంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుంచి మన దేశ అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. రాహుల్‌పాదయాత్ర అనంతరం ఎన్నికలు జరిగిన పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. బిజెపి అధాని వంటి వారికి అండగా ఉంటుందని తప్ప సామాన్యప్రజలకు,నిరుపేదలు,దేశ అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. అదాని లక్షల కోట్లు ఏగవేసినా ఆటువంటివారికి దేశ ప్రధాని అండగా ఉంటున్నారన్నారు. చిన్న చిన్న సా ఫ్ట్‌వేర్‌ల చేస్తున్నవారి పై కేసులు నమోదు చేస్తున్నారని,పెద్ద తిమింగలాలను వదిలివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని స్కామ్ విషయాన్ని తప్పుదోవ పట్టించడానికి లిక్కర్‌స్కామ్‌లను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్‌పార్టీని విడిన నాయకులందరిని మరలా అక్కున చేర్చుకునే విధంగా ఈ నెల 18వ తేది నుంచి పాదయాత్రను చేపడుతున్నామన్నారు. ఈ పాదయాత్రలో ఒక్కొక్క నియోజకవర్గంలో రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. కేంద్ర,రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ లేదని అది గెలవదని అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి గెలుపొందుతున్న ప్రాంతాల్లో కూడా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర పరిశీలకులు వెంకటేశ్వర్లు ,ఎస్సీసెల్‌కుమార్,బక్కా రోశయ్య,య.నక్కలరాంబాబు,పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుక,నన్నీ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ జేఏసి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ఉమారాణి



**మంగళగిరి, మార్చి 9,ప్రభాతవార్త :** మంగళగిరి రాష్ట్ర బిసి వెల్ఫేర్ జేఏసి కార్యాలయంలో గురువారం నియోజకవర్గ బిసి వెల్ఫేర్ జేఏసి మహిళా అధ్యక్షురాలిగా నగరానికిచెందిన కొడాలి ఉమారాణి నియమితులయ్యారు. కార్యాలయంలో జేఏసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.వేడుకల్లో బీసీ వెల్ఫేర్ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు చేతుల మీదుగా ఉమారాణి నియామకపత్రం అందుకున్నారు.తొలుత మహాత్మా జ్యోతిరావుఫూలే,సావిత్రిబాయి ఫూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వివిధ రంగాల్లోని బీసి మహిళలను సత్కరించారు.రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లి జగన్మోహనరావు,నియోజకవర్గ అధ్యక్షులు పుట్టపాక శ్రీనివాస్,జేఏసీలయ రిటైర్డ్ ప్రొఫెసర్ కోడాలి శివప్రసాద్,నాయకులు కొడాలి ఉమాశంకర్,కొలకలూరి గోపిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్యపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



**అమృతలూరు, మార్చి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అమృతలూరులో క్రొత్తపల్లి సీతారామయ్య-పుష్పావతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎల్‌వి ప్రసాద్ విజన్ సెంటర్ ద్వారా కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. విజన్ సెంటర్ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఆశ కార్యకర్తల అధ్యక్షురాలు డొక్కా ధనలక్ష్మీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విజన్ సెంటర్ టెక్నీషియన్ సదాశివరావు, సూపర్‌వైజర్ రంజిత్ మాట్లాడుతూ దాతల సహకారంతో విజన్ సెంటర్లో దాతలు క్రొత్తపల్లి వెంకటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలతో కంటి పరీక్షల ద్వారా ముందస్తు అంధత్వాన్ని నివారించవచ్చన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ పరికరాలద్వారా వైద్యపరీక్షలు చేయించుకుని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బర్మా ప్రవీణ్‌కుమార్, అత్తోట రమేష్, చేకూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 11న రవీంద్రనాథ్ ఠాగూర్ కవితా సంపుటి "శ్యామ" పుస్తకావిష్కరణ సభ

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :** జయ చాముండేశ్వరి పబ్లికేషన్స్ సౌజన్యంతో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల కవితా సంపుటి "శ్యామ" తెలుగు అనువాద పుస్తకాన్ని శనివారం సాయంత్రం 4గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య గ్రంధాలయ ప్రాంగణంలోని ధార్మిక విజ్ఞానపరిషత్ హాల్లో ప్రముఖ సాహితీవేత్తల సమక్షంలో ఆవిష్కరిస్తామని పుస్తక రచయిత కందిమళ్ళ శివప్రసాద్ తెలిపారు.సభాధ్యక్షులుగా ప్రముఖ కథా రచయిత,కవి కాట్రగడ్డ దయానంద్ వ్యవహరిస్తారని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంధావిష్కరణ చేస్తారని చెప్పారు.గౌరవ అతిథులుగా ప్రముఖ సాహిత్యవేత్తలు డాక్టర్ ఆరేటి కృష్ణకుమారి,డాక్టర్ రావి రంగారావు,డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు,శ్రీరామ కవచం సాగర్ పాల్గొంటారని నగరంలోని కవులు,సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా శివప్రసాద్ కోరారు.

## మంచినీటి పైప్‌లైన్ ఇన్నర్ కనెక్షన్ పనుల పరిశీలన



**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** పట్టణంలోని మంచినీటి చెరువువద్ద బైపాస్ నేషనల్ హైవేకు వెళ్ళే పైప్‌లైన్కు ఇన్నర్ కనెక్షన్ పనులు జరుగుతున్నాయి. గురువారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ మక్కలగోవిందరావు లు జరుగుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలనిసిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, మున్సిపల్ ఎఈ చల్లా శ్రీనివాసరావు,పబ్లిక్ హెల్త్ ఎఈ,డిఈ శ్రీనివాసరావు, సుబ్బరామిరెడ్డి, కృష్ణారావు,బ్రహ్మచారి పాల్గొన్నారు.

## దత్తసాయి పీఠంలో విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందచేత



**చిలకలూరిపేట, మార్చి9,ప్రభాతవార్త:** పట్టణంలోని సుబ్బయ్యతోటలో ఉన్న దత్తసాయి పీఠంలో గురువారం దత్తసాయికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 9వతరగతి చదువుతున్న విద్యార్థినికి ట్రస్ట్ చైర్మన్ పూనపాటి శ్రీనివాస్ స్కాలర్‌షిప్ అందచేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతిభగల విద్యార్థులకు స్కాలర్‌షిప్ కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమసంఘం అధ్యక్షులు జి ప్రభాకరాచారి పాల్గొని అన్నదానం కొరకు బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి హనుమంతరావు అయినవోలు హనుమంతరావు, భక్తులు పాల్గొన్నారు.

## వైఎంసిఎ ఆధ్వర్యంలో పేదలకు స్టీల్‌పాత్రలు అందచేత

**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** వైఎంసిఎ ఆధ్వర్యంలో పురుషోత్తమపట్నం ఆ బైపాస్‌లో ఉన్న నిరుపేదలకు గురువారం స్టీల్‌పాత్రలను పట్టణ ఎస్ఐలు మోహన్, లోకేశ్వరరావులు అందచేశారు. ఈ కార్య క్రమంలో వైఎంసిఎ అధ్యక్ష, కార్యదర్శులు కె రామ్మోహన్‌రావు, పులిపాటి కెనడి, మక్కా విన్సెంట్‌పాల్, అలంగార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలోకి పలువురు చేరిక



**చిలకలూరిపేట, మార్చి9,ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కోనూరి శ్రీనివాసరావు గురువారం వైసిపి నాయకుడు విడదల గోపి ఆధ్వర్యంలో యడవల్లి వైసిపి నాయకులు కొమిరెడ్డి శ్రీనివాసరావు సమక్షంలో వైసిపి కార్యాలయంలో వైసిపిలో చేరారు. కాగా శ్రీనివాసరావుకు విడదల గోపి పార్టీ కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుత్తా యామలయ్య, ఆలా కోటేశ్వరరావు, కిలారు రవి రెడ్డి, సత్యనారాయణ, పి చినబాబు, కోటేశ్వరరావు, సాంబయ్య, అమర్‌నాథ్, సుబ్బారావు, వెంకయ్య, మస్తాన్, శ్రీను, రామయ్య, ఇషాక్, సత్యనారాయణ, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధుల్ని గౌరవించండి

### ..తదుపరి సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు



**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య ఏదో సాధారణ సమావేశం ఎంపీపీ పిడతల రూప్‌సాగర్ అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధుల్ని గౌరవించే విధంగా తగు సమాచారం వారికి అందించాలన్నారు. సమావేశానికి దుమ్మా కొట్టే అధికారులపై ఇకపై నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. గౌరవ సభ్యులు కూడా ప్రభుత్వ పథకాలను ప్రతి విషయాలను సమగ్రంగా తెలుసుకుని గ్రామస్తులకు తెలపాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. శాఖల వారీగా జరిగిన చర్చలు : ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌కింద మండలంలోని 17 గ్రామాల్లో ఇంటింటికి కుళాయి ఏర్పాటుచేసే స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు నిధులు వచ్చాయని టెండర్ల అనంతరం ఆయా పనుల్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. పీఆర్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలో 11ఆర్‌బీకేలకు 5భవనాలు, 11హెల్త్‌సెంటర్‌లకు 4ప్రారంభోత్సవానికి సిద్ధంగాను, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అలాగే మండలంలోని 22స్కూళ్లలో నాడు నేడు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణీ మాట్లాడుతూ 61అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐటీడీఏ లేనిన సర్వేలో పోషకాహార లోపం కలిగిన 252మంది చిన్నారులను గుర్తించి వారికి ప్రత్యేక ఆహారం అందించే చర్యలు చేపట్టడంతో పాటు వారి పేరెంట్స్‌కు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పీహెచ్‌సీ ఏఈ సుభాషిణి మాట్లాడుతూ ఈనెల 30వరకు వారాంతపు ఉంటుందని, అలాగే ప్రస్తుతం కొలువ ఆయకట్టు భూములకు వచ్చే నీటిని తాగునీటి చెరువులకు కూడా పెట్టుకోవాలని సూచించారు. ఏపీఎం జీవన్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళాభివృద్ధికి బ్యాంకు లింకేజీతోపాటు ఉన్నతి, శ్రీనిధి ద్వారా ప్రభుత్వ రుణాలు అధికంగా ఇస్తుందని, వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టతను సాధించవచ్చన్నారు. ఏవో సరిత మాట్లాడుతూ రబీసాగు, ఈ పంట నమోదు ప్రక్రియ ప్రస్తుత సాగులో ఉన్న శనగ పంటకు ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేస్తున్నామని ఇందుకు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పంట రక్షణకు మండల పరిధిలో కోసం 40శాతం రాయితీపై డ్రోన్ యంత్రాలను ప్రభుత్వం అందిస్తుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో వి అంజనేయులు మాట్లాడుతూ ఇక్కడ ఒకటో తరగతి ప్రవేశాలకు పిల్లవాడి వయస్సు ఆరేళ్లు నిండాలన్నారు.పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ వారికి స్టడీ అవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం 7రూపాయలు అల్పాహార నిమిత్తం నిధులు ఇస్తున్నట్టు చెప్పారు. పది విద్యార్థులకు ఎఫ్ఏ4 బ్రిడ్జినల్ పరీక్షల్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అవి నేటి నుంచి ప్రారంభం అయినట్టు తెలిపారు. గతేడాది పది ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిందని, ఈ ఏడాది అలా జరగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ఎంపీపీ ప్రశ్నించగా అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయుల తప్పిదాలేనని, వెంటనే హైస్కూల్ టీచర్లతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. హెహెచ్ వైద్యాధికారి ఆర్ గోపినాయక్ మాట్లాడుతూ తమ పీహెచ్‌సీలో నాడు నేడు పనుల్ని మండలకొడిగా ఆర్‌అండ్‌బి అధికారులు చేయడంతో తాగునీటి కోసం రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆరోపించారు. నియోజకవర్గం పరిధిలో 415కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి రాష్ట్రంలో 9వ స్థానంలో ఉన్నామని, గతంలో కోతుల కేసులు వచ్చేవని, ప్రస్తుతం కుక్కకాటు కేసులు రోజుకు 30పైన నమోదవుతున్నాయని, దీనిపై పంచాయతీ అధికారులు స్పందించాలని, కుక్కకాటు మందులు వెయ్యి డోసులకు పైగా ఉందన్నారు. మాతృశిశు మరణాలు,శిశు మరణాలు జరుగకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి అధికారులు ప్రాజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు స్వీయ రక్షణ మీద కరాటే శిక్షణ



**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేట ఎంపీయూపి పాఠశాలలోని 6,7,8వ తరగతి బాలికలకు కరాటే నందు స్వీయ రక్షణమీద అవగాహన కార్యక్రమం నిర్వహించుటకు న్యాయని ఉపాధ్యాయులు రాంబాబు పేర్కొన్నారు. బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో స్వీయ రక్షణ ఎలా చేసుకోవాలి, తమని తాము ఎలా కాపాడుకోవాలి అని నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 15రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, దీనిని బాలికలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ షేక్ గౌస్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురవాయపాలెంలో వెంకటేశ్వరస్వామి పాద ప్రతిష్ఠ



**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని గురవాయపాలెం గ్రామంలో వెంకటేశ్వరస్వామి పాద ప్రతిష్ఠకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ ప్రత్యక్షదైవమైన వెంకటేశ్వరస్వామి పాదాల చెంత పూజలు నిర్వహించడం సంతోషమన్నారు. ప్రజలందరూ స్వామివారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలన్నారు. గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయడం ఎంతో సంతోషమని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## తెదేపా కార్యాలయంలో మహిళా దినోత్సవం



**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్యను ఘనంగా తెలుగు మహిళలు సత్కరించారు. అతి చిన్న వయస్సులోనే న్యూరాలజీలో గోల్డ్‌మెడల్ సాధించడం గొప్ప విశేషమని తెలిపారు. ఎంతో మంది నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యసేవలను అందిస్తున్న డాక్టర్ అరవింద్‌బాబు పేరు ప్రతిష్ఠలను పెంచే విధంగా డాక్టర్ అమూల్య ఉన్నతంగా ఎదగడం అభినందనీయమన్నారు. డాక్టర్ అమూల్య మాట్లాడుతూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసి అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి మహంకాళి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలు



**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలు జరుగుతున్నట్లు ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం పట్టణంలో అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందన్నారు. శుక్రవారం అమ్మవారికి పొంగళ్ల సమర్పణ, ఇస్సపాలెం గ్రామంలో అమ్మవారికి గ్రామోత్సవం జరుగుతుందన్నారు. 11వతేదీ శనివారం ఉత్సవ పూర్ణాహుతి, అన్నదానం, జాగరణ ఉంటాయని ఆయన తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని కనులారా దర్శించి దీవెనలు పొందాలని ఈ సందర్భంగా ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

## మహిళా దినోత్సవంలో మండలంలోని మహిళలకు సత్కారం



**నకరికల్లు, మార్చి 8 ప్రభాతవార్త :** నరసరావుపేట టౌన్‌హాల్లో నిర్వహించిన మహిళా సేవా అవార్డుల కార్యక్రమంలో నకరికల్లుకు చెందిన పలువురు మహిళలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, డాక్టర్ జి.అనూహ్యారెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి వారికి మెమోంటోలు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఎంపిటిసి ఎ.ఉమాదేవి, తిరువీధుల రమాదేవి, ఏచూరి కుమారి, మాదిశెట్టి సామ్రాజ్యం, జూలకంటి వాణి, జవ్వాజి సుజాత, జూలకంటి దీప్తి, దోసపాటి శాంతి, ఆత్మకూరి గురువర్ధిని, ఆత్మకూరి రాజీ, కాళంగి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. సన్మానం నిర్వహించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఆయా రంగాలలో మహిళలకు అవార్డులు రావడం పట్ల ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## సాగర్‌మాత తిరునాళ్ళ మహోత్సవం

**విజయపురిసౌత్, మార్చి 8 ప్రభాతవార్త :** సాగర్‌మాత తిరునాళ్ళ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. డాక్టర్ చిన్నబత్తిన భాగ్యయ్య మూడవ రోజు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరౌతున్నారు. వివరాలను ఫాదర్ ఫామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ బుధవారం తెలియజేశారు. ఎంతో చరిత్ర కలిగినటువంటి సాగర్‌మాత తిరునాళ్ళ మహోత్సవాలు ఈ నెల 7వతేదీ నుండి ప్రారంభమైనట్లు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు విజయవంతమయ్యేందుకు సహకరిస్తున్న ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మూడవ రోజు డాక్టర్ చిన్నబత్తిన భాగ్యయ్య తిరునాళ్ళ మహోత్సవాలలో పాల్గొని దేవతామూర్తుల స్వరూపాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తారని ఈ సందర్భంగా ఫాదర్ ఫామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ తెలియజేశారు.

## మంత్రి అంబటికి కాపుల గురించి మాట్లాడే హక్కు లేదు



**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** మంత్రి అంబటి రాంబాబుకు కాపుల గురించి మాట్లాడే హక్కు లేదని జనసేన నియోజకవర్గ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జనసేన నాయకులు వెంకటేశ్వరరావుతో పాటు మాణిక్యాలరావు, శిరిగిరి శ్రీనివాసరావు, నరసయ్య, తాడువాయి లక్ష్మి, రామారావు, వీరాంజనేయులు, శ్రీనివాసరావు, మణికంఠ తదితరులు పాల్గొని మాట్లాడారు. వీర మహిళలను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాపుల రాజకీయ అభివృద్ధి గురించి మంత్రి అంబటి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. లాటరీ టిక్కెట్లు, పేదవారికి నష్టపరిహారం ఇవ్వడంలో వాటా, దొంగ బంగారం, సెటిల్‌మెంట్లు సత్తెనపల్లిలో అధికారపార్టీ నాయకులు చేస్తున్నారన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి నాలుగు సార్లు శంఖుస్థాపన చేశారన్నారు. పవన్‌కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత మంత్రి అంబటి రాంబాబుకు లేదని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో ఉన్న దుర్గా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. దేవస్థానంలో అన్నపూరే ్ణశ్వరి అమ్మవారి పాదాలకు సూర్య కిరణాలతో అర్చన కార్యక్రమం జరిగింది. ప్రతి ఏడాది ఫాల్గుణ మాసంలో సూర్య కిరణాలు అమ్మవారి నుదిటిని తాకటం ఆలయ ప్రత్యేకతగా పూజారులు తెలియజేశారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పెళ్ళి కానుక రూ.30 వేలు అందజేత



**పెదకూరపాడు, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళా దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గోదరగట్ల పుల్లారావు కుమార్తె వివాహం నిమిత్తం రూ.30 వేలు పెళ్ళి కానుకను ఎఆర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని రమేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే రూ.10వేలు, నూతక్కి ఈశ్వరి రూ.10 వేలు, చిన్నరాజు రూ.5వేలు, రమేష్ రూ.5వేలు మొత్తం రూ.30 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతక్కి ఈశ్వరి, గంగినేని లీలావతి, ముంతాజ్, సుజాత, అసుముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు అపార అవకాశాలు

### : కలెక్టర్, ఎం.పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు అపార అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక టౌన్‌హాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ, వ్యాపార అవకాశాలలో మహిళలు ఎదగాలన్నారు. వారి ఆర్థికాభివృద్ధి ఎంతో ముఖ్యమన్నారు. ఐఏఎస్ శిక్షణలో ఎంతో మంది మహిళా రచయితలు, కవయిత్రిలు పుస్తకాలు చదివి స్ఫూర్తి పొందారని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. దేశ ప్రగతికి మహిళలు పోషిస్తున్న పాత్ర గొప్పదని తెలిపారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో మహిళలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్‌తో పాటు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతి నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర



**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** జాతి నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర అని బిజెపి నాయకులు అన్నారు. బుధవారం పార్టీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, వల్లెపు కృపారావు, ఇత్తడి కిరణ్, అమ్మ జిలానీ, కామినేని హనుమంతరావు, గురునాథరావు, చంద్రశేఖర్, నాగబ్రహ్మాచారి, రత్తయ్య, శ్రీనివాసగుప్తా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఆర్.కె.దుర్గపద్మజను, జొన్నలగడ్డ నాగరాజేశ్వరి, నారాయణం వసంతలను ఘనంగా సత్కరించారు. బిజెపి ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా తెలియజేశారు.

## బాలకోటిరెడ్డి ఆత్మ క్షోభించేలా టిడిపి రాజకీయ కుట్రలు



**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు తమ సొంత పార్టీ నాయకుడు బాలకోటిరెడ్డి ఆత్మ క్షోభించేలా ఆయన ఇచ్చిన మరణ వాంగ్మూలం తప్పుడు మాటలుగా ప్రచారం చేయడం అన్యాయంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడారు. స్వార్థ రాజకీయాల కోసం బాలకోటిరెడ్డి మృతిని వాడుకోవడం అసహ్యంగా ఉందన్నారు. భారతదేశ చట్టాలలో మరణ వాంగ్మూలం అనేది అత్యంత ముఖ్యమైందన్నారు. అటువంటి మరణ వాంగ్మూలాన్ని సైతం తమ స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం నీచంగా ఉందన్నారు. పదేపదే చనిపోయిన వ్యక్తిని అవమానిస్తూ మాట్లాడటం శోచనీయమన్నారు. అలవాల గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమంలో సైతం గ్రామస్తులు బాలకోటిరెడ్డి గురించి పంచిన కరపత్రాలలోనూ స్పష్టంగా ఆయనను మేనల్లుడు వరుస అయ్యే వెంకటేశ్వరరెడ్డి రెండుసార్లు తుపాకీతో కాల్చిచంపాడన్నారు. వెంకటేశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌గా పోటీ చేయడం జరిగిందని, నిందితుని సెల్‌ఫోన్‌లో ప్రొఫైల్ ఫోటో టిడిపి నాయకులదే ఉంటుందన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే పరువునష్టం దావా వేస్తామని, ఉపేక్షించబోమన్నారు. పురపాలక సంఘంలోనూ అవినీతి జరుగుతుందంటూ అడ్డగోలుగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. విశాఖ సమ్మిట్‌కు అంబానీ, ఆదాని, అరబిందో, జిందాల్ వంటి బడా పారిశ్రామికవేత్తలు తరలివచ్చి ఒప్పందాలు చేసుకున్నారన్నారు. పోలవరం పైనా తప్పుడు ప్రచారం మానుకొని కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎంపిటిసిలను కిడ్నాప్ చేయడం, ఎస్.సి,ఎస్.టి.కేసులు పెట్టి వేధించడం గత టిడిపి ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి లంచాలు తీసుకోవడం జరిగింది ప్రజలు మర్చిపోలేదని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు.

## మానస స్కిన్ కేర్‌లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### : డాక్టర్ రామకృష్ణ



**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత పల్నాడు బస్టాండ్‌లో ఉన్న మానస స్కిన్ కేర్ క్లినిక్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నవులూరి రామకృష్ణ కోరారు. బుధవారం వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ చర్మ, జుట్టు, గోళ్ళు, పిల్లల చర్మవ్యాధులు, కుష్ఠు, సుఖ వ్యాధులకు సంబంధించి సేవలు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. బట్టతలపై వెంట్రుకలు, గజ్జి, తామర, చుండ్రు, బొల్లి, ఎలర్జీ తదితర వ్యాధులకు వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలిపారు. లేజర్ ట్రీట్‌మెంట్, నాయిల్ సర్జరీ, ఎంఎన్‌ఆర్‌ఎఫ్, డెర్మరోలర్, డెర్మటో సర్జరీ, పిఆర్‌పి, ఫోటోథెరపి, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. దీంతో పాటు పులిపిర్లు, ఆనెలు, మొటిమలు, బొల్లి మచ్చలు వంటి వాటికి చికిత్సను మానస స్కిన్ కేర్ క్లినిక్ అందిస్తుందని డాక్టర్ నవులూరి రామకృష్ణ తెలియజేశారు.

## లక్ష్మిదేవి అమ్మవారి పుట్టినరోజు పండుగ



**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** లక్ష్మిదేవి అమ్మవారి పుట్టినరోజును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సామూహిక అష్టలక్ష్మి అమ్మవార్లకు పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థాన ంలో కోట నాగవరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాలు జరిగాయి. 200 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జవ్వాజి లక్ష్మి, పెరుమాళ్ళ రాజ్యలక్ష్మి, కటకం అనంతలక్ష్మి పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో జాతీయ మహిళా దినోత్సవం



**రాజుపాలెం, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు శివారు కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వృద్ధాశ్రమంలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. జెఫామ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం చేశారు. జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. చదువు, ఆర్థిక అభివృద్ధి, ఆత్మ అభిమానం మహిళలకు ఉండాలని జెడ్పీటీసీ సునీత పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గరికపాటి శంకరరావు, చెవుల ఆంజనేయులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**వినుకొండ,మార్చి8,ప్రభాతవార్త:** హోలీ పండగ సందర్భంగా వెల్లటూరు రోడ్డు నందు నిర్వహించిన సుగాలీల సమ్మేళన సంబరాల్లో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. సుగాలీల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్థానిక కారంపూడి రోడ్డులో నియోజవకర్గ తెదేపా సుగాలీ నాయకులు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. సుగాలీల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్‌ను స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం. దారునాయక్, మండల పార్టీ అధ్యక్షులు జరపాల గోవిందనాయక్, హనుమానాయక్, గుండెనాయక్, టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పెసల వెంకటనారాయణ, పి.వి సురేష్‌బాబు, పత్తి పూర్ణచంద్రరావు, బత్తుల గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



**మాజీ ఎమ్మెల్యే మక్కెన కార్యాలయంలో........**హోలీ పండుగ పురస్కరించుకొని స్థానిక కొత్తపేటలో మాజీ ఎమె ్మల్యే మక్కెన కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుగాలీల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్‌ను స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కెన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గండిగనుమల మాజీ సర్పంచ్ వాంకుడావత్ దుర్గా శ్రీనునాయక్, మాజీ ఎంపిటిసి రామావత్ చిన్ననాయక్, కె. మస్తాన్‌నాయక్, కె. రవినాయక్, విద్యాకమిటీ ఛైర్మన్ హరినాయక్ తదితరులు పాల్గొని మక్కెనను ఘనంగా సన్మానించారు.

## మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలి

### వెంకట్రామిరెడ్డిని సన్మానించిన వైసీపీ నేతలు



**కారంపూడి, మార్చి 8 ప్రభాతవార్తః** నియోజకవర్గంలో వైసీపీని బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఒకేతాటిపైకి తీసుకొస్తూ వైసీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి యూత్ జోనల్ ఇన్‌చార్జిగా పదవిని కట్టబెట్టడంతో మండల వైసీపీ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా ఆయన్ను కలిశారు. దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి మిఠాయిలు తినిపించారు. కార్యకర్తలకు అండగా ఉన్న వెంకట్రామిరెడ్డి మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ అక్బర్ జానీబాషా, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బత్తుల బైరాగి, రవి, సూరె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళి వేడుకలు



**వెల్దుర్తి, మార్చి 8 ప్రభాతవార్తః** మండలంలోని శ్రీరాంపురంతండాలో బుధవారం హోళి వేడుకలు ఘనంగా జరిగాయి. యువత రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. ఈ వేడుకలకు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. గ్రామానికి వచ్చిన వెంకట్రామిరెడ్డికి పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేరాజ్యోత్ గోవిందునాయక్, శ్రీనునాయక్, సర్పంచ్ ఏగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్తః** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో న్యాయ సేవా సమితి ఆధ్వర్యాన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు తమ హక్కులను కాపాడుకునేందుకు పోరాడాలని, అవసరమైతే న్యాయ స్థానాలను ఆశ్రయించాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతున్నారు. అలాగే పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి ఆధ్వర్యాన మహిళా జయంతిని నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యాన మహిళా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను దుశ్శాలువలతో సన్మానించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహిళలతో ముఖాముఖి జూమ్ మీటింగ్ నిర్వహించగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఈ మీటింగ్‌కు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అలాగే కష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మహిళా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్‌యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు జీవీ సత్యనారాయణ, షేక్ బాబు, పుల్లారెడ్డి, కుమార్, కోటేశ్వరరావు, టీడీపీ మహిళా నేతలు కండె పార్వతి, బండారు కష్ణవేణి, ఉన్నం అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**దుర్గి, మార్చి8, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రశాంతంగా తిరునాళ్ళను జరుపుకోవాలని కారంపూడి సి.ఐ జయకుమార్ అన్నారు. ఈ నెల 12వ తేదీన జరగనున్న శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారు తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న భజనబండ్ల నిర్వాహకులతో ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. పోలీసులు సూచనలు పాటించి భజనబండ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ళను జరుపుకోవాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిగొప్పల, ఓబులేశునిపల్లె గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భజనబండ్లు అమ్మవారి సన్నిధికి రానున్నాయని పార్టీలకతీతంగా బండ్లను ఏర్పాటు చేసుకొని పార్టీ జెండాలను బండ్లపై ఏర్పాటు చేయరాదన్నారు. నిబంధనలను వ్యతిరేకిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు చర్యలో భాగంగా ప్రతి బండిలో ఒకరు తమ వద్ద బైండోవర్ కావాలని ఎటువంటి చర్యలకు పాల్పడినా ఆ బైండోవరైన వ్యక్తులే జవాబుదారి అవుతారన్నారు. అంతకముందు దుర్గి ఎస్సై సతీష్ తిరునాళ్ళకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా గుడికెళ్లే రహదారులను పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం ప్రారంభం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా శివం సెల్యులాయిడ్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం2గా వస్తున్న సరికొత్త లవ్ యాక్షన్ డ్రామా రూపొందనుంది.. ఈచిత్రం ద్వారా విశ్వకరుణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం ప్రారంభోత్సవం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది.. హీరోపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు వివి వినాయక్



క్లాప్ ఇవ్వగా, ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేష్‌బాబు, ఎఎం రత్నం, కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాతలు కెఎస్ రామారావు, జెమినికిరణ్, శిరీష్ వల్లభనేని వంశీ, నల్లమలపు బుజ్జి, రామ్ తాళ్లూరి, దామోదర ప్రసాద్, కెకె రాధామోహన్, బెక్కం వేణుగోపాల్, ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు అతిథులుగా హాజరైసినిమా విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈనెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# సాయికుమార్ 'మూడో కన్ను' షూటింగ్ కంప్లీట్....

సెవెన్ స్టార్ క్రియేషన్స్, ఆడియెన్స్ పల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సునీత రాజేందర్, ప్లాన్‌బి డైరెక్టర్ కెవి రాజమహి నిర్మిస్తున్న చిత్రం మూడోకన్ను.. అమెరికాలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ అంథాలజీ చిత్రానికి నలుగురు కొత్త దర్శకులయిన సూరత్ రాంబాబు, కె.బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు వీళ్లని పరిచయం చేస్తున్నారు. నాలుగు కథలు, నలుగురు దర్శకులు, ఈ కథలో ప్రధానపాత్ర పోషించిన సాయికుమార్ మాట్లాడారు. కొత్త కథతో వస్తున్న కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయటానికి ఈసినిమా చేస్తున్నానని అన్నారు. ఈసినిమా చేయటం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రంలో మరో





ప్రధానపాత్రలో నటిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కథ అత్యంత ఉత్కంఠ భరితంగా ఉంటుందని అన్నారు. అలాగే తెలుగు ఫిలిం దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ, తొలిసారి తెలుగు ఫిలిం చరిత్రలో మా యూనియన్‌లో మెంబర్‌షిప్ ఉన్న నలుగురు కొత్త దర్శకులను పరిచయం చేస్తున్న మా మెంబర్ కెవి రాజమహికి ధన్యవాదాలు అన్నారు. ఈచిత్రం లో తాను కూడ భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన కెవి రాజ మహి, సునీత రాజేందర్‌లు మాట్లాడారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం ఏప్రిల్‌లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నా మన్నారు.

# 'శబ్దం'లో లైలా లుక్

డాషింగ్ హీరో ఆది పినిశెట్టి మరో ఎక్స యిటింగ్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. వైశాలి సూపర్‌హిట్ తర్వాత దర్శకుడు అరివళగన్‌తో కలిసి ఆది పినిశెట్టి చేస్తున్న చిత్రం శబ్దం.. 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మించనుండగా, ఎస్ భానుప్రియ శివ సహనిర్మాత.. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈచిత్రంలో కథానాయికగా లక్ష్మీమీనన్ నటిస్తోంది.. తాజాగా ఈచిత్రంలో సీనియర్ హీరోయిన్ లైలా కీలకపాత్రలో నటిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఇందులో మునుపెన్నడూ చూడని పాత్రలో లైలా కన్పించనున్నారు.. ఈచిత్రం కోసం ప్రముఖ నటీనటులు, ప్రతిభావంతమైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.



# వరుణ్ సందేశ్ 'చిత్రం చూడర'

వరుణ్ సందేశ్ హీరోగా ధనరాజ్, కాశీ విశ్వనాథ్ ప్రధానపాత్రల్లో ఆర్‌ఎస్ హర్షవర్ధన్ దర్శకత్వంలో రూ పొందుతున్నసినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. బిఎం సినిమాస్ బ్యానర్‌పై శేషు మారంరెడ్డి, బోయపాటి భాగ్యలక్ష్మి నిర్మిస్తు న్నారు.. ఈసినిమాకు చిత్రం



చూడర అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వరుణ్‌సందేశ్, ధనరాజ్, కాశీ విశ్వనాథ్ ఏదోతప్పు చేసి పట్టుబడిన నిందితులుగా పోలీసు స్టేషన్‌లో కూర్చోవటం క్యూరియా సిటీని పెంచుతోంది.. అల్లరి రవిబాబు, తని కెళ్ళ భరణి, రాజా రవీంద్ర, శివాజీరాజా, శీతల్ భట్, మీనాకుమారి అన్నపూర్ణమ్మ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ధన తుమ్మల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు..రాధన్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫొటోలుక్
కాజల్ అగర్వాల్

# వసంత్ రవి హీరోగా 'అశ్విన్స్'



శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం బ్యానర్‌పై వెర్సటైల్ యాక్టర్ వసంత్ రవి హీరోగా రూపొందుతున్న సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ అశ్విన్స్... తరమణి, రాకీ వంటి చిత్రాల్లో అద్భుతంగా నటించి వర్సటైల్ యాక్టర్‌గా మెప్పించిన వసంత్ రవి తాజా చిత్రమిది.. శ్రీవెంకటేశ్వర సినీ చిత్రం అధినేత , సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్ ప్రసాద్, వి.బాపినీడు సమర్పణలో అశ్విన్స్ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ప్రవీణ్ డేనియల్ ఈచిత్రానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతోంది.. విదేశాల్లో ఉన్న మన ఇండియన్ డైరెక్టర్ తరుణ్ తేజ్ తెరకెక్కించారు. స్క్రీన్‌ప్లే రైటర్, ఫిల్మ్‌మేకర్‌గా తరుణ్ తేజ యూరప్‌లోని పలు యూరప్ ఇంటర్నే షనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్, ఇండిపెండెంట్ ఫిల్మ్ కమ్యూనిటీల్లో తన షార్ట్‌ఫిలింస్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించుకున్నారు.. గురువారం అశ్విన్స్ మూవీ ఫస్ట్‌లుక్‌ను బ్లాక్‌బస్టర్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచంద్రన్ విడుదల చేశారు. ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు పొందిన 20 నిముషాల పైలట్ ఫిల్మ్ ఆధారంగా అశ్విన్స్‌ను రూపొందించారు దర్శకుడు తరుణ్ తేజ, ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెలిపారు. చీకటి ప్రపంచం నుంచి మానవులకు చెడును చేసే 1500 ఏళ్ల నాటి శాపం.. దీని కారణంగా అమాయకులైన కొంతమంది యూ ట్యూబర్స్ బలైపోతుంటారు. వసంత్ తోపాటు విమలారామన్, మురళీధరన్, సారస్ మీనన్, ఉదయదీప్ (జాతీయ అవార్డు గ్రహీత), సిమ్రాన్ పరీక్ నటిస్తున్నారు. విజయ్ సిద్ధార్థ్ సంగీతం అందిస్తున్నారు.

# 'అగ్నినక్షత్రం' తెలుసా..తెలుసా.. పాట

మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీప్రసన్న కలిసి నటించిన తొలి చిత్రం 'అగ్నినక్షత్రం'.. వంశీకృష్ణ మళ్ల దర్శకత్వం వహించారు.. లక్ష్మీప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు, మంచులక్ష్మీ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని తెలుసా తెలుసా.. పాటను ఉమెన్స్‌డే సందర్భంగా హీరోయిన్ సమంత తన సోషల్‌మీడియా ద్వారా



విడుదల చేశ్మారు. ఈపాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. ఈపాటలో లక్ష్మీప్రసన్నతోపాటు ఆమె తనయ విద్యా నిర్వాణ మంచు కూడ కనువిందు చేయటం విశేషం.. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించనున్నారు. ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిక్, యువ హీరో విశ్వంత్,చైత్ర శుక్లతోపాటు భారీ తారాగణంతో ఈసినిమా తెరకెక్కుతోంది.. వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. గోకుల్ భారతి సినిమాటోగ్రఫీ అందించారు. మధురెడ్డి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

# బాలకృష్ణ మూవీ షూటింగ్‌లో జాయిన్

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్‌రావిపూడి క్రేజీ ప్రాజెక్టు ఎన్‌బికె 108... షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. వరుస హిట్‌లతో దూసుకుపోతున్న నటి శ్రీలీల ఈసినిమాలో చాలాకీలకపాత్రలో నటిస్తున్నారు.. గురువారం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈసినిమా షూటింగ్‌లో శ్రీలీల జాయిన్ అయ్యారు. ఈసందర్భంగా శ్రీలీల, బాలకృష్ణ చేయి పట్టుకున్నట్టుగా ఉన్న బ్యూటిఫుల్ స్టిల్‌ను విడుదల చేశారు. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కొన్ని ముఖ్యమైన



సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. బాలకృష్ణను మునుపెన్నడూ చూడని పాత్రలో మనకు కన్పించనున్నారు. ఈసినిమాలో డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్నారు. బాలకృష్ణ మార్క్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, అనిల్ రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి.. ఈ మూవీలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. బాలకృష్ణ గత రెండు సినిమాలకు సంగీతం అందించిన థమన్ ఈచిత్రానికి కూడ సంగీతం అందిస్తున్నారు.

# విశ్వక్‌సేన్ 'దాస్ కా ధమ్కీ' 22న రిలీజ్

డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా చిత్రం దాస్ కా ధమ్కీ... విడుదలకు సిద్ధమవుతోంది. ఈచిత్రం మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు మేకర్స్ అధికారికంగా తెలిపారు. సినిమాలో విశ్వక్ పాత్రలోని రెండు షేడ్స్‌ను చూపించే అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోస్టర్‌లో క్లాస్‌తోపాటు మాస్ అవతార్‌లో కన్పించారు.. అత్యంత



భారీ బడ్జెట్‌తో ఉన్నత ప్రమాణ విలువలతో రూపొందిన ఈచిత్రానికి విశ్వక్‌సేన్ హీరో.. దర్శకుడు, నిర్మాత... ఈచిత్రంలో ఆయనకు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. మేకర్స్ ఇప్పటి వరకు విడుదల చేసిన మూడు పాటలు చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి.. లియోన్ జేమ్స్ సంగీతం అందించారు.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ డైలాగులు రాశారు.తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల

# 'లవ్ యూ రామ్' సాంగ్ రిలీజ్

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో ఆకట్టుకున్న దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్న చిత్రం లవ్ యూ రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరథ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని



నిర్మిస్తున్నారు. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి ఉండాలని ఉంది నీతో.. అనే పాటను విడుదల చేశారు. కె.వేద ఈ పాటను లవ్లీగా కంపోజ్ చేశారు.. కథానాయిక మనసులోని భావాలను అందంగా ఆవిష్కరించింది.. రోహిత్, అపర్ణల కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. సుధాకర్ బొర్రా, డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు..

# భారత ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకం: ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, మార్చి 8:** భారత ప్రగతి అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా నిరంతరం పనిచేస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారిశక్తి విజయాలను మరోసారి స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రగతిలో మహిళల పాత్రను ఎప్పటికీ మరువలేమని అన్నారు. నవీనభారతావనికి నారీశక్తి ఎంతో కీలకమని అన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో అవిరళ కృషిచేసిన మహిళా మహనీయుల పేర్లను, వారి జీవిత ప్రయాణాలను ఈసందర్భంగా పేర్కొన్నారు. మన్‌కీ బాత్‌లోకూడా ఈ మహిళా మణుల జీవితగాథలను ప్రస్తావించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు.

## హోలీ వేడుకల్లో సందడి చేసిన యుఎస్ అత్యున్నత అధికారి

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీలోని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధికారిక నివాసంలో బుధవారం హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్ర మంత్రులు జైశంకర్, కిరణ్ జిజుతో పాటు యుఎస్ అత్యున్నత అధికారి గినా రైమోండో పాల్గొన్నారు. ఆమె ముఖానికి రంగులు పులుముకుని, ఓ దండ ధరించి డ్రమ్ బీట్‌లకు లయబద్ధంగా స్టెప్‌లు వేసి సందడి చేశారు. ఆ వేడుకలో కృష్ణుడి వేషధారణలో ఒక కళాకారుడు అక్కడున్న ప్రేక్షకులను బాగా అలరించాడు. కాగా ఇండో యుఎస్ సిఇఒ ఫోరమ్‌లో పాల్గొనేందుకు యుఎస్ వాణిజ్య కార్యదర్శి రైమోండో న్యూఢిల్లీ వచ్చారు. ఆమె మార్చి 7 నుంచి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆమె భారత్ యుఎస్‌ల మధ్య కొత్త వాణిజ్య, పెట్టుబడి అవకాశాలకు మార్గం సుగమం చేసేలా వివిధ రంగాల సహకారంపై చర్చిస్తారు. గతేడాది యుఎస్ ఇండియా సిఇఒ ఫోరమ్‌ను కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ఎంఎస్ రైమోండో గత నవంబర్‌లోనే



ప్రారంభించారని యుఎస్ వాణిజ్య విభాగం పేర్కొంది.

## పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే

### ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంభోజ్ విమర్శలు




**న్యూయార్క్, మార్చి8:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితిలో మహిళల భద్రతపై చర్చ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాక్‌కు భారత్ గట్టి సమాధానమిచ్చింది. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని దుయ్యబట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో మహిళ, శాంత, భద్రత అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మరోసారి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఐక్యరాజ్యసమితికి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఘాటుగా స్పందించారు. ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు భద్రత, శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలనే ముఖ్యమైన అంశంపై చర్చ జరుపుతున్నాం. ఈ చర్చ ఆవశ్యకతను మేం గుర్తించి దానికి పూర్తి గౌరవిస్తున్నాం. దానిపైనే మా దృష్టంతా. ఈ సమయంలో జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధులు చేసిన పనికిమాలిన, నిరాధారమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని ఆమె మండిపడ్డారు. కశ్మీర్ అంశాన్ని ఎత్తిచూపి అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను దోషిగా నిలబెట్టాలని పాక్ గతంలోనూ పలుమార్లు ప్రయత్నించి భంగపాటుకు గురైన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ పూర్తిగా భారత్‌లో అంతర్భాగమేనని, వాటిపై ఎవరూ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ ఇదివరకే దాయాదికి గట్టిగా చెప్పింది. పొరుగు దేశంతో తాము సాధారణ సంబంధాలనే కోరుకుంటున్నామని న్యూఢిల్లీ మరోసారి స్పష్టం చేసింది. అయితే ఆ బంధం కొనసాగాలంటే భీభత్సం, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ఇస్లామాబాద్‌పైనే ఉందని నొక్కి చెప్పింది.

## బాద్‌షా మేకప్‌రూమ్‌లో నక్కిఉన్న ఆగంతకులు

**ముంబయి, మార్చి 8:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడిన ఆగంతకులు పోలీసులనుంచి తప్పించుకోవడంకోసం బాద్‌షా మేకప్‌రూమ్‌లోనే ఎనిమిది గంటలపాటు నక్కి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గత వారంలో కొందరు గుర్తుతెలీని వ్యక్తులు షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడ్డారు. ఇద్దరు యువకులు పఠాన్ సాహిల్ సలీమ్‌ఖాన్, రామ్ సరాఫ్ కుష్వాహేలుగా పోలీసులు వీరిని గుర్తించారు. గుజరాత్‌లోని బారుచ్‌ప్రాంతంనుంచి వచ్చినవీరు పఠాన్ హీరోను కలిసేందుకు వచ్చారు. అయితే సెక్యూరిటీ గార్డులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. చొరబాటుకు యత్నించిన అభియోగాలకింద వీరిపై ఐపిసి కింద కేసులునమోదుచేసారు. షారూఖ్‌ఖాన్ భవనంలోని మూడో అంతస్తులో ఉన్న మేకప్‌రూమ్‌లో వీరు దాక్కున్నట్లు గుర్తించారు. ఇద్దరు నిందితులు కూడా ఖాన్‌ను కలిసేందుకు ఆయన నివాసం మన్నత్‌లోకి చొరబడ్డారు. ఆయన మేకప్‌రూమ్‌లోకి వెళ్లి ఖాన్ వస్తాడని ఎనిమిది గంటలపాటు వేచి ఉన్నారు. తెల్ల వారుఝామున మూడు గంటలకు ప్రవేశించిన వీరిని పోలీసులు మరుసటిరోజు ఉదయం పదిన్నర గంటలకు పట్టుకున్నారు. బంగ్లా మేనేజర్ కల్లీన్ డి సౌజా మాట్లాడుతూ ఇద్దరి చొరబాటుపై ఫిర్యాదుచేసారన్నారు.

## మనీష్ సిసోడియా హత్యకు కుట్ర: ఆప్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయి జ్యుడిసియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలుకు వెళ్లిన ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య నేత మనీష్ సిసోడియా భద్రత విషయంలో ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యకనతం చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన నేరస్తులను ఉంచే తీహార్ జైలుకు సిసోడియాను పంపించడంతో ఆయనభద్రత పట్ల ఆందోళన చెందుతున్నట్లు ఆప్ నేత సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. మొదటి సారి ఖైదీని ఎవరినైనా అలాంటి నేరస్తుల మధ్య లోగడ ఉంచారా? అని ప్రశ్నించారు. విచారణలో ఖైదీని తీహార్‌జైలు ఒకటో సెల్‌కు పంపిచడం ఇదే మొదటిసారి అని ఆప్‌నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. ఒకటో సెల్‌లో ప్రమాదకర నేరస్తుల మధ్య ఉంచినట్లు ఆరోపించారు. విచారణలో ఉన్న వ్యక్తిని సెల్ నంబర్‌లో ఒకటిలో ఉంచ లేదు. హత్యలకు పాల్పడినవారు అక్కడ ఉన్నారు. మనీష్ సిసోడియాకు విపాసన సెల్‌లో ఉంచాలని కోర్టు నుంచి ఆదేశాలున్నాయి. మేము రాజకీయ ప్రత్యర్థులం. కేంద్రం రాజకీయహత్య లకు పాల్పడుతుందా? అని సౌరభ్ పేర్కొన్నారు.

## ప్రపంచదేశాల్లో 68 కోట్లు దాటేసిన వైరస్ కేసులు

### 68.06 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, మార్చి 8: ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.06 లక్షలమంది చని పోయారు. మరో 40,518 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 65.38 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమందిచనిపోయారు. మరో 6484 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.66 లక్షలమంది ఇప్పటికి మృత్యువుతోపోరాటంచేస్తు న్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.13 లక్షలమంది చనిపోయారు. మరో 7733 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.01కోట్లవరకూ నమోదుకాగా మరో 30.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.46 కోట్లకుపైగా కేసులురాగా 15.37 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,186 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయి 2,58,603 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,62,747 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 26,221 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 1,39,703 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

## భారత్‌లో అమెరికా రాయబారిగా గార్సెట్టి నియామకం

### సెనేట్ ఓటింగ్‌కు అధ్యక్షుడు బైడెన్ ప్రతిపాదన

**వాషింగ్టన్, మార్చి 8:** భారత్‌లో అమెరికా రాయబారిగా ఎరిక్ గార్సెట్టి నియామకానికి అమెరికా సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంది. అధ్యక్షుడు జోబైడెన్ లాస్ ఏంజెల్స్ మాజీ మేయర్ ఎరిక్ గార్సెట్టిని భారత రాయబారిగా నియమిస్తున్నట్లుప్రకటించారు.



అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఆమోదించాలిసన ఉంది. అయితే 52 ఏళ్ల గార్సెట్టిపై లైంగిక అనైతిక ప్రవర్తన వంటివి ఉన్నాయి. మేయర్ కార్యాలయంలోని సిబ్బందిపట్ల అనుచితంగా వ్యవహరించేవారన్న ఆరోపనలున్నాయి. భారత్‌లో గడచిన రెండేళ్లుగా అమెరికా రాయబారి పదవి ఖాళీగానే ఉంది. బైడెన్ యంత్రాంగం గత ఏడాది ఎలిజెబెత్ జోన్స్‌ను ఛార్జ్‌డి అఫైర్స్‌గా తాత్కాలికంగా నియామకంచేసారు. గార్సెట్టిని జోబైడెన్ గత 2021 జులైలోనే నియమించారు. అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఓటింగ్‌కెఉ తెచ్చారు. అధికార డెమొక్రాట్లు ఆయనకు సానుకూలంగా మెజార్టీ సభ్యులు రాలేదు. రిపబ్లికన్లు, మరికొందరు గార్సెట్టిపార్టీ ప్రతినిధులు ఆతని నామినేషన్‌ను తిరస్కరించారు. ప్రత్యేకించి లాస్‌ఏంజెల్స్ మేయర్ కార్యాలయ సిబ్బందిపై లైంగిక హింసకు పాల్పడిన ఆరోపణలే ఆయనకు అడ్డంకిగా మారాయి. ఆయనపై ఉన్న అనిశ్చితి తొలగిపోయినా కాంగ్రెస్‌ప్రతినిదుల సభ ఆమోఎదం పొందలేదు. బైడెన్ మరోసారి గార్సెట్టిని ఈ జనవరిలో ప్రతిపాదించారు. సెనేట్ విదేశీ వ్యవహారాలకమిటీ ఓటింగ్ విధిగా పూర్తిచేయాల్సి ఉంది. ఇప్పటివరకూ ఓటింగ్ వాయిదాపడుతూ వచ్చింది. రిపబ్లికన్ సెనేటర్ చుక్ గ్రాస్లీ గార్సెట్టి నామినేషన్ స్తంభింపచేయడంలో కీలకంగా వ్యవహరించారు. సెనేట్‌సభ్యులు ఆతనికి వ్యతిరేకంగా ఓటువేయాలని కోరారు. మేయర్‌గా ఉన్న కాలంలో ఉన్న ఆరోపణలపై గార్సెట్టి ఉద్దేశ్యపూర్వకంగా తప్పించుకున్నారని ఆయన ఆరోపించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 326

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,88,693

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 326 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,693కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,842 మంది కోలుకోగా 3076 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా,79,89,207 మంది వరకు కోలుకున్నారు.

# త్రిపుర సిఎంగా రెండోసారి మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం



### కేబినెట్‌లోకి తొమ్మిది మంది మంత్రులు

**అగర్తలా, మార్చి 8:** ఈశాన్యంలోని అత్యంత సున్నిత సరిహద్దు కలిగిన రాష్ట్రం త్రిపురలో రెండోసారి ముఖ్యమంత్రిగా మాణిక్‌సాహా బుధవారం ప్రమాణస్వీకారంచేసారు. 70 ఏళ్ల సాహాతోపాటు ఎనిమిది మంది మంత్రులు కూడాప్రమాణం చేసారు. వారిలో రతన్‌లాల్‌నాథ్; పరంజిత్ సింఘరాయ్, శాంతన చక్మా, బికాస్ దెబ్‌బర్మ, శుక్లాచరణ్ నోవాటియాలు ప్రమాణ స్వీకారంచేసినవారిలో ఉన్నారు. రాష్ట్ర గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్య వీరందరిచేత ప్రమాణంచేయించారు. ప్రధాని నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్‌లు కూడా మాణిక్‌సాహా ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. ఎనిమిది మంది మంత్రులు బిజెపినుంచి కాగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టినుంచి కూడా ఒకరికి స్థానం కల్పించారు. వారే నోవాటియా. తొమ్మిది మంది మంత్రుల కేబినెట్‌లో నలుగురు కొత్తవారుకాగా ఐదుగురు మంత్రులు అంతకుముందు కేబినెట్‌లో పనిచేసినవారే. భగబాన్‌దాస్, మనోజ్‌కాంతిదేబ్; రామ్‌ప్రసాద్‌పాల్, రామాదా జమాతియాలు గత ప్రభుత్వంలో పనిచేసారు. ఇపుడు వీరందరినీ కొత్తకేబినెట్‌లో స్థానం కల్పించలేదు. ముగ్గురు గిరిజన ప్రాంతాల ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో బెర్తులు లభించాయి. కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ ఈ ఎన్నికల్లో ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. అయితే ఆమె మాత్రంప్రమాణంచేయలేదు. మరో మూడు మంత్రుల స్థానాలు కూడా భర్తీచేయాల్సి ఉరంది. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేసాయి. ఎన్నికలనంతర హింసపై వారు నిరసన తెలిపారు. పిసిసి అధ్యక్షుడు బిరజిత్ సిన్హా మాట్లాడుతూ మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం బాయ్‌కాట్‌చేస్తున్నట్లు ప్రకటించారు. తిప్రా మోతానుంచి ఎన్నికయిన 13 మంది ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. అయితే పార్టీ సుప్రీమో ప్రద్యోత్‌కిశోర్ మాణిక్య దేబ్‌బర్మ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ టిప్రా ఎప్పటికీ వేచిచూసే ధోరణికి అంగీకరించదని పేర్కొన్నారు. మా రాజ్యాంగపరమైన సమస్య పరిష్కారానికి కేంద్రంతో సంప్రదింపులు కోరుతున్నామని, 14 లక్షల మందిటిప్రా ప్రజల భవిష్యత్తును కోరుతున్నట్లు తెలిపారు.

త్రిపురలోని అసెంబీన లెన్నికల్లో బిజెపి 32 స్థానాలు గెలుచుకోగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టి ఒకస్థానం దక్కించుకుంది. గతంలో 2022లో కూడా మాణిక్‌సాహా ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆనాటి సిఎం బిప్లబ్‌కుమార్‌దేవ్‌ను మార్చి ఆయనస్థానంలో సాహాను నియమించారు. త్రిపురలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నందున బిప్లబ్‌దేబ్ ప్రభావం తగ్గుతున్నందున బిజెపి వెంటనే ఆతడిని మార్చి సాహాను నియమించింది.

## అతివ ఆలోచన.. సంపన్న దేశాన్ని సృష్టించగలదు




**న్యూఢిల్లీ, మార్చి 8:** మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నప్పటికీ, లింగ సమానత్వం కోసం ఇంకా కృషి చేయాల్సిన అవసరముందని భారత ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె దేశ మహిళలకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఆడపిల్లలు ఇంటికే కాదు, యావత్ దేఆనికి గర్వకారణమని తెలిపారు. అటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా నారీశక్తిని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. నేడు మహిళలు అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మునుపెన్నడూ లేని రికార్డులు సాధిస్తున్నారు. నాయకత్వ స్థానాల్లోనూ ప్రతిభ చాటుతున్నారు. వారి ఆలోచనలు, విలువలు, సంతోషకరమైన కుటుంబాన్ని, ఆదర్శవంతమైన సమాజాన్ని, సంపన్న దేశాన్ని తయారుచేయగలవు. లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధించడానికి మనం ఇంకా కృషి చేయాల్సిన అవసరముంది. నాణ్యమైన విద్య ద్వారా మన ఆడ బిడ్డలను మరింత శక్తిమంతం చేసేందుకు దేశం కట్టుబడి ఉంది. మన ఆడపిల్లలు మన కుటుంబాలకు కాదు, యావత్ దేశానికే గర్వకారనం. అతివల భవిష్యత్తు మరింత సంతోషకరంగా ఉండాలని, వారు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ తెలిపారు. దేశ నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మన జీవితంలో అతివల సహకారాన్ని గుర్తించడానికి ఇది ఒక సందర్భం. మహిళా సాధికారతతోనే సమాజ సాధికారత. మెరుగైన ప్రపంచ నిర్మాణం కోసం మన సోదరీమణులు, కుమార్తెలకు అండగా నిలబడాలనే సంకల్పంతో ముందుకెళ్దాం అని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన నారీ శక్తి సాధించిన విజయాలకు అభినందనలు. దేశ పురోభివృద్ధిలో మహిళల పాత్రకు మేం ఎంతో గర్విస్తున్నాం. మహిళా సాధికారత కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నారీ శక్తికి యావత్ భారతం గర్విస్తోంది. దేశ నిర్మాణంలో వారి త్యాగాలు అనంతరం. వారి ధైర్యం, సాహసం, దృఢ సంకల్పం మనలో ఎంతో స్ఫూర్తి నింపుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ సెల్యూట్ అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

## ముంబయి తీరంలో నేవీ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

**ముంబయి, మార్చి 8:** భారత నౌకాదళానికి చెందిన తేలికపాటి హెలికాప్టర్ రోజువారి విధినిర్వహణలో ఉండగానే ఆకస్మికంగా విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ అయింది. అయితే హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు నావికాదళ సిబ్బంది పైలట్లకు ఎలాంటిప్రమాదం లేదు. వెనువెంటనే నావికాదళం పెట్రోలింగ్ విమానం వారిని సురక్షితంగా బయటకి తరలించింది. వెంటనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అల్లంత ఎత్తున ప్రయాణించే హెలికాప్టర్ వెంటనే దూసుకుంటూ సముద్రజలాల్లోకి వచ్చేసింది. జలాలపైనే తేలియాడేవిధంగా పైలట్ ప్రయత్నిస్తున్న తరుణంలో నౌకాదళం రక్షక వాహనం అక్కడికి చేరుకుని అందరినీ రక్షించింది. ఐఎన్‌ఎస్ శిక్రాలో నేవి హెలికాప్టర్‌లోనే వారిని వైద్యపరీక్షలకు తరలించినట్లు తెలిపారు. ముగ్గరు ప్రస్తుతం ఎలాంటి హాని లేకుండా సురక్షితంగా ఉన్నారన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు కూడా నౌకాదళం అధికారులు ఆదేశించారు. ముంబయి కోస్తా తీరప్రాంతంలో తరచూ నావికాదళం హెలికాప్టర్లు తనిఖీలకు గస్తీలు తిరుగుతుంటాయి. అదేపనిలో ఈ హెలికాప్టర్ చక్కర్లు కొడుతున్న సమయంలోనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. పైలట్ నేర్పుతో కొంతమేర ప్రమాదంనుంచి బయటపడినట్లు నావికాదళంప్రకటన విడుదలచేసింది.

## మహిళాహక్కుల అణిచివేతలో ప్రపంచంలో అధ్వాన్నదేశం అఫ్ఘానిస్థాన్

### ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ నివేదిక




**ఐక్యరాజ్యసమితి,మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచదేశాల్లో మహిళల హక్కులనను హరించివేస్తున్న దేశాలపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగందృష్టిపెట్టింది. ప్రపంచ వ్యాప్తంగా మహిళా సంరక్షణలో అత్యంత అధ్వాన్నమైన దేశంగా ఆఫ్ఘనిస్తాన్‌ను పేర్కొంది. తాలిబన్లు పాలన చేపట్టిన తర్వాత మహిళలపై విధించిన ఆంక్షలు, ఉన్నతవిద్యపై నిషేధం, బురఖా ధారణ వంటివి అమలుచేస్తోంది. అంతేకాకుండా మహిళలు ఇల్లు విడిచి బయటకు రాకూడదన్న ఆంక్షలు కూడా అక్కడ ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆఫ్ఘనిస్తాన్‌మిషన్ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదలచేస్తూ ఆఫ్ఘన్‌లోని తాలిబన్ పాలకులు ఇప్పటికీ ఏకపక్ష విధానంతో మహిళలను చూస్తున్నారని, వారిని ఇంటికేపరిమితంచేస్తున్నారని వెల్లడించింది. మహిళా హక్కులపరంగాచూస్తే తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచంలోనే అధ్వాన్నదేశంగా నిలుస్తోందని స్పష్టంచేసింది. ప్రజాబాహుళ్యంలోకి ఆఫ్ఘన్ మహిళలు, యువతులను రానీయడంలేదని, యుఎన్ మిషన్ ప్రతినిది రోజా ఒతున్‌బయేవా పేర్కొన్నారు. 2021 ఆగస్టులో పాలన పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఆఫ్ఘన్‌లోని కొత్త నాయకులు బాలికలు, మహిళలకు ఉన్నతవిద్యను నిషేధించారు. జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వ,ప్రైవేటు సంస్థల్లో పనిచేయడాన్ని నిషేధించారు. తలనుంచి కిందిభాగంవరకూ కప్పుకునే తిరగాలని ఆదేశించారు. ఇళ్లనుంచి బయటకు రాకూడదని, ప్రభుత్వ నిర్ణయాల్లోకూడా వీరి పాత్ర ఉండకూడదని ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ కార్మికసంస్థ గణాంకాలప్రకారం ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల ఉపాధి 25శాతం తగ్గింది. తాలిబన్లు తమ ఆంక్షలను సమర్థించుకుంటున్నారు. మహిళలకు ఒక డ్రెస్‌కోడ్ అవసరమని, ఇంజనీరింగ్, వ్యవసాయం చదివేవారికి కూడా ఈ డ్రెస్‌కోడ్ వర్తిస్తుందన్నారు. అయితే ఈ ఆంక్షలు తాత్కాలికమేనని చెపుతున్నారు. అయితే ఈ ఆంక్షలకారణంగా ఆఫ్ఘన్‌లో అనేకమంది మహిళలు యువతులు ఆత్మహత్యల పాలవుతున్నారు.

బాలికా వివాహాలు, నిర్ణీత వయసుకుముందే గర్భధారణ వంటివి కొనసాగుతున్నాయి. పేదరికం తాండవిస్తున్నది. గృహహింస, లైంగిక హింస మహిళలపై పెచ్చుమీరిందని సమితి మానవహక్కుల మిషన్ అభిప్రాయపడింది. తాలిబన్ పాలకులపై అమెరికా వీసా ఆంక్షలను కూడా ప్రకటించింది.

## గ్యాస్ పైపులైన్‌ను ఉక్రెయిన్ మద్దతుదారులే పేల్చివేసి ఉండొచ్చు: అమెరికా

**వాషింగ్టన్, మార్చి 8:** జర్మనీ సహా ఇతర ఐరోపా దేశాలకు గ్యాస్ సరఫరా చేసే నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతపై అమెరికా సరికొత్త వాదనను తెరపైకి తెచ్చింది. తమకు వచ్చిన ఇంటెలిజెన్స్ ఆధారంగా ఉక్రెయిన్ అనుకూల గ్రూపు ఈ పని చేసి ఉండొచ్చని పేర్కొంది. అమెరికా దర్యాప్తు బృందాలు సంపాదించిన సరికొత్త ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. ఈ దాడిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ లేదా ఆయన సహాయకుల హస్తం లేదని వెల్లడించింది.



రష్యా నుంచి పశ్చిమ ఐరోపాలోని దేశాలకు అనుసంధానిస్తూ నిర్మించిన నార్డ్‌స్ట్రీమ్ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగింది. దీనికి ఓ దేశం బాధ్యత తీసుకోలేదు. ఉక్రెయిన్ గత కొన్నేళ్లుగా ఈ గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈనేపథ్యంలో కీవ్ హస్తం ఉండొచ్చన్న అనుమానాలు వెల్లడైనా, ఆ తర్వాత ప్రభుత్వం, సైన్యం తమకు సంబంధం లేదని వెల్లడించాయి. ఆ తర్వాత ఏకంగా అమెరికా ప్రత్యేక దళాలే ఈ గ్యాస్ పైపులైన్‌ను పేల్చివేశాయని, తద్వారా ఐరోపా రష్యాపై ఆధారపడే పరిస్థితి నుంచి దూరం చేసిందని ప్రముఖ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ సిమౌర్ హెర్ష్ కొన్నాళ్ల కిందట ఓ కథనం విడుదల చేశారు. దీనికి అప్పట్లో అమెరికా ఖండించింది. తాజాగా అమెరికా సరికొత్త ఇంటెలిజెన్స్ రిపోర్టులో పుతిన్ వ్యతిరేకులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు వెల్లడించారు. కానీ, వారెవరనే విషయాన్ని పేర్కొనలేదు. తమ వద్ద ఉన్నది ఎటువంటి ఇంటెలిజెన్స్ సమాచారమో వివరించేందుకు అమెరికా నిరాకరించింది. ఉక్రెయిన్‌తో సంబంధం ఉన్న పరోక్ష దళాలు దీనిలో పాల్గొన్నాయని మాత్రం వెల్లడిస్తోంది. వాస్తవానికి ఈ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగిన సమయంలో తొలుత రష్యానే ఈ పనిచేసి ఉంటుందని అమెరికా సహా పలు దేశాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. కానీ తాజాగా రష్యా ప్రభుత్వానికి ఈ దాడితో సంబంధం ఉందనడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదని అమెరికా అధికారులు వెల్లడించారు. మరోవైపు అమెరికా లేదా బ్రిటన్ జాతీయులకు ఈ దాడితో ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. మాకు ఎలాంటి సంబంధం లేదు: ఉక్రెయిన్ నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతలో తమ అనుకూల గ్రూపు హస్తం ఉందని అమెరికా మీడియాలో విడుదలైన నివేదికలపై ఉక్రెయిన్ స్పందించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడి సలహాదారు దీనిపై స్పందిస్తూ మా ప్రభుత్వంపై వచ్చే కుట్ర కోణాలను తెలుసుకోవడాన్ని ఎంజాయ్ చేస్తాను.

# వైభవంగా రంగనాధస్వామి రథోత్సవం



**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని తల్పగిరి శ్రీ రంగనాథస్వామి రథోత్సవం గురువారం వేడుకగా నిర్వహించారు. ముందుగా సంతపేటలో నాలుగుకాళ్ల మండపంలో అలకలతోపు ఘణంగా నిర్వహించారు. వేదగిరి లక్ష్మీనరసింహస్వామి, రంగనాథస్వామి వేడుకగా తరలిరాగా ఉత్సవం నిర్వహించారు. అనంతరం మాజీమంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ శతాబ్ధాల చరిత్ర కలిగి నెల్లూరు ప్రజలను ఎల్లవేళలా రక్షిస్తున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి రథోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రథోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. రథోత్సవం ముందు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు దారి పొడవునా ప్రసాదాలు, అన్న ప్రసాదాలు, కూల్‌డ్రింక్స్, జ్యూస్‌లు భక్తులకు అందజేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే శాఖ ఉన్నతాధికారుల బదలీలు

## - గుంతకల్లు సీనియర్ డిఓఎంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్

## - హైదరాబాద్ సీనియర్ డిసిఎంగా వై.బాలాజీ కిరణ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, దక్షిణ మధ్య రైల్వే రవాణా, వాణిజ్య విభాగాల్లో పని చేస్తున్న పలువురు ఉన్నతాధికారులకు స్థానచలనం, పదోన్నతులు కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేస్తున్న వై.బాలాజీ కిరణ్‌ను, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డిసిఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంతకల్లులో డిఓఎం (గూడ్స్)గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డాక్టర్ శ్రావణ్‌కుమార్‌ను జెఎ గ్రేడ్‌లో పదోన్నతి కల్పించి, గుంతకల్లు డివిజన్‌లోనే సీనియర్ డిఓఎంగా నియమించారు. సికింద్రాబాద్ డివిజన్‌లో డిసిఎం-1గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న కుమార్‌గౌరవ్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి సికింద్రాబాద్ ఆర్ఇ విభాగంలో డిప్యూటీ సీఓఎంగాను, అలాగే సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎం (గూడ్స్)గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డా.ఎ.సురేష్‌రెడ్డిని జెఎ పదోన్నతి కల్పించి ఎస్‌సిఎంగా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డాక్టర్ అన్షు యాదవ్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి జోనల్ ప్రధాన కేంద్రంలోనే ప్రత్యేక డిప్యూటీ సీసీఎంగా, సికింద్రాబాద్‌లో డిఓఎంగా సీనియర్ స్కేల్ హోదాలో పని చేసుత్ను ఎం.ధినేష్‌కుమార్‌ను గుంటూరు డివిజన్ సీనియర్ డిసిఎంగా నియమించారు.

# నేడు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలక మండలి ఎన్నికలు

## - ఓటు హక్కును వినియోగించుకోనున్న గుంతకల్లు, గుత్తి, రాయచూరు ఓటర్లు



గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గుంతకల్లు, గుత్తి, రాయచూరు రైల్వే ఇన్స్‌ట్యూట్‌ల పాలక మండలిల కాల వ్యవధి పూర్తి అయినందున వీటి నిర్వహణ నిమిత్తం రాన్ను రెండేళ్ల కాల వ్యవధికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలనునిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధి అధికారులు తెలిపారు. గుంతకల్లు రైల్వే ఇన్సిట్యూట్‌కు సంబంధించి మొత్తం 927 మంది సభ్యులు తమ ఓటు హక్కును స్థానిక డిఆర్ఎం కార్యాలయం రోడ్డులోని వైస్ హౌస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గటల వరకు జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలవుతుందని ఎన్నికల నిర్వహణకై ప్రత్యేకంగా ఎన్నికల అధికారులతోపాటు మరో 12 మంది ఉద్యోగులను ఎన్నికల విధుల నిర్వహణకై ప్రత్యేకంగా నియమించారు. రైల్వే ఇన్సిట్యూట్‌ల పాలక మండలిలలో మొత్తం 24 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా కీలకమైన కార్యదర్శి పదవికి ముగ్గురు, సంయుక్త కార్యదర్శి పదవికి ముగ్గురు, కోశాధికారి పదవికి మరో ముగ్గురు చొప్పున కీలక పదవులకు సంబంధించి మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు రంగంలో ఉండగా, ఆరుగురు కమిటీ సభ్యులకుగాను మరో 15 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఇదిలా ఉండగా, రైల్వేమజద్దూర్ యూనియన్, రైల్వే ఎంప్లాయిస్ సింగ్ కార్మిక సంఘాలు ఈ ఎన్నికలను సజావుగా తీసుకని తమతమ ప్యానళ్లను నిలపగ, రైల్వే, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కూడా తొలి సారిగా కీలక పదవులకు తమ అభ్యర్థులను బరిలో దింపింది. గత ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ ప్యానల్‌లో పోటీ చేసి తమ నియంతృత్వ పోకడలతో అవినీతి, అక్రమాల ఆరోపణలతో పాలక మండలికే చెడ్డపేరు, అపఖ్యాతి తెచ్చిన ఒకరిద్దరు అభ్యర్థులను ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పక్కనపెట్టి తమ ప్యానల్‌ను తిరిగి నిలుపుకునేందుకు మజ్దూర్ యూనియన్ గట్టిగా కృషి చేస్తుండగా, ప్రత్యర్థి కార్మిక సంఘమైన రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మాత్రం, మల్లికార్జున నేతృత్వంలో ప్యానల్‌తో ఎ న్నికల బరిలో దింపి గత పాలక మండలి వైఫల్యాలనే తమ అస్త్రాలుగా ఓటర్ల దృష్టికి తీసుకెళ్లి ఓట్లను అభ్యర్థిస్తోంది.

# నైపుణ్యాల ద్వారానే ఉన్నత ఉద్యోగాలు

## కెఎల్ యూనివర్శిటీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో మంత్రి జోగి రమేష్

**మంగళగిరి, మార్చి 09,ప్రభాతవార్త :** విద్యార్థులకు అత్యుత్తమ విద్యతోపాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యవసరమని తద్వారానే అత్యధిక ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రి జోగి రమేష్ స్పష్టంచేశారు.వడ్డేశ్వరంలోని కె.ఎల్.యూనివర్ సిటీ క్యాంపస్‌లో గురువారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించటమని గర్వకారణమని కొనియాడారు. వర్సిటీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని,ప్రపంచస్థాయి మౌలిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. యూనివర్సిటీతో నాకు చాలా మంచి అనుబంధం ఉందని,43సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదివి దేశ విదేశాల్లో స్థిరపడ్డారని ఆయన ప్రశంసించారు. విద్యార్థులందరూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మంచి ప్రతిభ చూపించి నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధించడం గొప్ప ఘనతని కొనియాడారు.రాష్ట్రంలో మంచి వనరులున్నాయని వాటిని సది ్వనియోగం చేసి ప్రతి ఒక్కరికి ఉన్నత అవకాశాలు లభించేలా ప్రభుత్వం అనేక పథకాలు రూపొందిస్తుందని జోగి రమేష్‌చెప్పారు.రాష్ట్రాభివృద్ధికి యువత తమ వంతు సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు.కెఎల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.అత్యధిక వార్షిక ప్యాకేజీ పొందిన విద్యార్థులకు ఆయన




మెమోంటోలను అందజేశారు.వర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ గత 4దశాబ్దాలుగా కెఎల్ విద్యాసంస్థ సాధించి ప్రగతిని వివరించారు. 2005వ సంవత్సరం నుండి 17సంవత్సరాలుగా నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నామని చెప్పారు.ప్రతి విద్యార్థికి ప్లేస్‌మెంట్ వచ్చేలా మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.కె.ఎల్ యూనివర్సిటి ఉప కులపతి డాక్టర్ సారధివర్మ,ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్,నైపుణ్యాల అభివృద్ధి డీన్ డాక్టర్ శ్రీనాధ్, ప్లేస్‌మెంట్ విభాగం డీన్ డాక్టర్ ప్రసాద్,వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి:ఆర్డీఓ

## - పిఓ, ఎపిఓ, సెక్టోరల్ అధికారులకు శిక్షణ

**శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదీన జరిగే తూర్పురాయలసీమ ప్రాంత ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఎంఎల్‌సి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించి ఎన్నికలకు ప్రశాతంగా నిర్వహించాలని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కెఎస్.రామరావు అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్డీవో రామారావు ఆధ్వర్యంలో పిఓ, ఏపిఓ, సెక్టోరల్ అధికారులు,రూట్ ఆఫీసర్లు ఇతర సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని తహశీల్దార్ జరీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8మండలాలైన శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కెవిబిపురం, నాగలాపురం, పిచ్చాటూరు, రేణిగుంట, నారాయణవనం మండలాల్లో మొత్తం 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామని వివరించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 15030మంది పట్టభద్రుల ఓటర్లు, 811మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో మొత్తం 6 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు, 1 టీచర్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో తెలుగుగంగ కాలనీలోని సరస్వతీబాయి మున్సిపల్ పాఠశాలలో 1, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 3 పట్టభద్రుల ఓటర్లు పోలింగ్ కేంద్రాలు, 1 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కొత్తపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2 పట్టభద్రుల ఓటరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవోవివరించారు. వారం రోజులు క్రితం తిరుపతిలో ఎన్నికల విధులు కేటాయించిన వారికి తిరుపతి కలెక్టరేట్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారని,ఇక్కడ రెండోవిడత శిక్షణ ఇస్తున్నామన్నారు. పట్టభద్రులను, ఉపాధ్యాయ ఎంఎల్‌సిలను ఎన్నుకునే ప్రక్రియ విధానం విభిన్నంగా ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే బ్యాలెట్‌పేపర్లు, బ్యాలెట్ బాక్సులు చేరాయని ఇటీవలే కలెక్టర్ వెంకటరమణారెడ్డి కూడా స్కిట్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూంను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారన్నారు. పట్టభద్రులు ఓటర్లలో మొత్తం 22మంది అభ్యర్థులు ఉన్నారని ఎవరైతే ఓటు వేస్తారో వారు ఓటరు స్లిప్పుతో పాటు ఆధార్‌కార్డు, లేదా ఓటరు కార్డు తప్పక తీసుకెళ్ళాలని కోరారు. ఎవరికైతే ఓటు వేస్తారో అభ్యర్థి ఎదురుగా 1 అని అంకె వేయాలని అప్పుడే చెల్లుతుందన్నారు. ఒకవేళ ఓటర్లు అభ్యర్థి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో సంతకం పెట్టినా, వేలిముద్రవేసినా, టిక్‌మార్కు, ఇంటు మార్కు, రోమన్ అంకెలు పెట్టినా చెల్లదని స్పష్టంచేశారు. ఈనెల 13వతేదీన ఎన్నికలు జరుగుతాయని ఇందుకు సంబందించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని సూచనలు అందించామని బ్యాలెట్‌బాక్సులను తరలించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని ఇందుకు సంబందించి స్ట్రాంగ్‌రూం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పిఓలు ఇచ్చే పెన్నుతోనే ఓటింగ్ చేయాలని స్పష్టంచేశారు.



ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి సూచనలిస్తున్న శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు

అనంతరం ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు సూచనలు, సలహాలతో కూడిన బుక్‌లెట్‌ను అందించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టబందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్చి 13న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్ జరీనా, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత జగన్ తల్లి అనారోగ్యంతో మృతి

## ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలు నిర్వహించి ఆర్థిక సహాయం అందించిన పోలీసులు



**గూడెం కొత్తవీధి, మార్చి 9 ప్రభాతవార్త:** గూడెం కొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ కొమ్ములవాడ గ్రామంలో మావోయిస్టు అగ్రనేత కాకూరి పండన్న అలియాస్ జగన్ తల్లి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గత 25సం.లుగా కుమారుడు మావోయిస్టు ఉద్యమంలో ఉంటూ కుటుంబానికి దూరమయ్యాడు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమెను పోలీసు శాఖ అధికారులు పలుమార్లు గ్రామానికి వెళ్లి సందర్శించి ఆర్థికంగా సహాయపడుతూ ఉండేవారు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమె తుది శ్వాస విడిచింది. సీతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎస్పీ సతీష్ కుమార్ గూడెంకొత్తవీధి మండలం పోలీసులకు అంత్యక్రియలకు హాజరు కావాలని ఆదేశించారు. గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ వెంటనే సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు సంఘటన స్థలానికి చేరుకుని అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీలేరు ఎస్సై రామకృష్ణ గ్రామస్తుల సహాయంతో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మానవత దృక్పథంతో మావోయిస్టు తల్లి అనే భావన లేకుండా పోలీసులు సహాయం అందించడాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరిని కలిసిన ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 9** సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో గురువారం కలిశారు. ఆయనను జంతర్ మంతర్ వద్ద దీక్షకు ఆహ్వానించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ దేశంలో పరిస్థితులు,.మహిళా రిజర్వేషన్ బిల్లు రావాల్సిన ఆవశ్యకతపై చర్చించామన్నారు. ఎస్పీ,ఆర్జేడీ పార్టీలకు ప్రాథమి కంగా మహిళా రిజర్వేషన్లపై ఎలాంటి అభ్యంతరం లేదని కవిత అన్నారు. మజ్లీస్ పార్టీని కూడా ధర్నాకు ఆహ్వానించామని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్‌లో సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 18 పార్టీలకు చెందిన నేతల ప్రతినిధులు శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద దీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. బిల్లు పెట్టి బిజెపి చిత్తశుద్ధి నేరవేర్చుకోవాలని, బిజెపి హైదరాబాద్‌లో దీక్ష చేపడుతుందంటే ఢిల్లీలో నా దీక్ష సక్సెస్ అయినట్లే కదా అని పేర్కొన్నారు.

# నేడు మహిళా గోస - బిజెపి భరోసా దీక్ష

ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డికె అరుణసహా దీక్ష చేయనున్న మహిళా మోర్చా నేతలు

కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల ఎండగట్టడమే లక్ష్యం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పిలుపు

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిలలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలకు చేసిన మోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యవత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంన గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబంమే అధికారంలో ఉందన్నారు. అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగానీ, మహిళా సమస్యలపైగానీ స్పందించలేదన్నారు. కెసిఆర్ తొలి కేబినెట్‌లో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించలేదన్నారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ బిడ్డకు తప్ప ఏ ఒక్క మహిళకు కూడా ఎంపి టికెట్ ఇవ్వలేదన్నారు. 2019లో ఇద్దరికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలంటు నలుగురికి మాత్రమే టికెట్లిచ్చారన్నారు. కెసిఆర్ కుటుంబం ఏనాడు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై స్పందించలేదన్నారు. మద్యాన్ని ఏరులై పారించారన్నారు. ఊరూరా బెల్టుషాపులను తెరిపిం చారన్నారు. కవిత నిజంగానే మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళలను మోసం చేస్తున్న తన తండ్రి ఇంటి ముందు దీక్ష చేయాలన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణ మహిళలకు చేస్తున్న అన్యాయాలను, మోసాలను ఎండగట్టడమే లక్ష్యంగా చేపట్టిన మహిళా గోస - బిజెపి భరోసా దీక్షకు భారీ ఎత్తున మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వచ్చే యేడాది నుంచి బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సు

## కోర్సుల్లో సైబర్ సెక్యూరిటీ సబ్జెక్టుకు అవకాశం

## కామన్ అకడమిక్ క్యాలెండర్ అమలు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో బీఎస్సీలో కంప్యూటర్ సైన్స్ కోర్సును ప్రారంభించనున్నారు. అలాగే డిగ్రీ కోర్సుల్లో సైబర్ సెక్యూరిటీని కూడా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యా మండలి గురువారం వీసీలతో జరిపిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు ఉన్నత విద్యకు సంబంధించి పలు నిర్ణయాలను వీసీల సమావేశంలో తీసుకున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. రాష్ట్రంలోని 6 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న వీసీలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, కేయూ వీసీ ప్రొఫెసర్ రమేష్ కుమార్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, శాతవాహన వర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేషం, తెలంగాణ వర్సిటీ వీసీ రవీందర్ గుప్తా, పాలమూరు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న బకెట్ సిస్టంను బాగా అమలు చేయాలని నిర్ణయించారు. దీనిపై విద్యార్థులోలన పూర్తిస్థాయిల్లో అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడమే కాకుండా.. వారికి ఉపాధికి అవకాశాలు ఉన్న కోర్సులు.. సబ్జెక్టులను ఎంచుకునే వీలును కల్పించారు. ప్రస్తుతం ఉన్న అనుబంధ గుర్తింపు అంశంపై చర్చించారు. ప్రస్తుతం కోర్సుల వారీగా ఉన్న అనుబంధ గుర్తింపు ప్రక్రియను ఇకపై జనరిక్ అప్లియేషన్ సిస్థంగా మార్చనున్నారు. అంటే లైఫ్ సైన్సెస్ పేరుతో కాలేజీలకు అనుబంధ గుర్తింపును ఇస్తారు. అపుడు ఆయా కాలేజీలు లైఫ్ సైన్సెస్‌లో ఉన్న గ్రూపులను వేటిలోనైనా వారు ప్రవేశాలను తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు ప్రత్యేకంగా కోర్సుల వారీగా గుర్తింపును యూనివర్సిటీ ఇవ్వనుంది. ఇందుకోసం కాలేజీల యాజమాన్యాలు యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టం(యుఎంఎస్) ద్వారా అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఇకపై సర్టిఫికెట్లని.. ఇతర పత్రాలు అంటూ యూనివర్సిటీల చుట్టూ తిరగకుండా యుఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. అలాగే యూనివర్సిటీలన్నీ కూడా ఒకే కామన్ అకడమిక్ క్యాలెండర్‌ను పాటించేలా వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత విద్యా సంస్థలు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) గుర్తింపు పొందేలా ప్రోత్సహించాలని నిర్ణయించారు. న్యాక్ అక్రిడేషన్‌కు వెళ్లాలనుకునే కాలేజీలకు ఉన్నత విద్యా మండలి ప్రత్యేకంగా రూ. లక్ష సాయం చేయనున్నట్టు ప్రకటించారు.

# పిఆర్‌టియు టిఎస్ బలపరచిన అభ్యర్థికే మా మద్దతు

## స్టేట్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్‌తో పాటు టీటీజేఏసీ బలపరచిన గుర్రం చెన్నకేశవరెడ్డికి తమ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నట్టు తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్ఈయూ) ప్రకటించింది. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి గురువారం సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆఫీసుకు వెళ్లి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తామ బలపరిచిన అభ్యర్థి చెన్నకేశవరెడ్డికి మద్ధతు తెలపాలని కోరారు. ఇందుకు అంగీకరించిన సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నగేస్ గౌడ్ తెలిపారు. పాత పెన్షన్ వ్యతిరేక శక్తులను అంతం చేయాలనే ఉద్దేశంతో సంఘం ప్రాధమిక సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా మరియు పాత పెన్షన్ స్కీమ్(సీపీఎస్) సాధన దృష్ట్యా నియోజకవర్గ, జిల్లా శాఖలతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. మార్చి 13న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అసోసియేషన్ సభ్యులు చెన్నకేశవరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేలా కృషి చేస్తామని తెలిపారు.

# వైద్యరంగానికి పెద్దపీట: మంత్రి కెటిఆర్




బుధవారం వరంగల్ జిల్లాఎనుగల్ గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

### ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్యకేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించిన కెటిఆర్

**పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసి పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య కేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసిఆర్‌తో మాట్లాడి ఏనుగల్లు గ్రామానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఈ గ్రామం చుట్టూ ఉన్న తండా ప్రజల కోసం గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా గడ్డపార తండాకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పిస్తామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్య మని కరోనా వల్ల ఎంతో మంది ఎన్నో నరకాల ఇబ్బందులు పడ్డారని, విద్య, వైద్య రంగాలకి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లాకు ఒకటి మెడికల్ ఆసుపత్రి కట్టిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రతిమ పౌండేషన్ మూడు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం గొప్ప విషయమని, డబ్బును అందరు సంపాదించాలని, కానీ కొందరు మాత్రమే దానిని మంచి పనులు కోసం ఖర్చు చేస్తారని, పుట్టిన ప్రాంతం మీద ఉన్న మక్కువతోని ప్రతిమ ఫౌండేషన్ వారు ఇంత మంచి కార్యక్రమం చేపట్ట డం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. స్వచ్ఛమైన నీరు,గాలి,ఆహారం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా గోదావరి, కృష్ణ, నీరు ప్రతీ ఇంటికి అందిస్తున్నామన్నారు. హరిత హారంలో 240 కోట్ల మొక్కలను పెట్టి స్వచ్ఛమైన గాలి ని అందిస్తున్నామన్నారు. ఎండాకలంలో కూడా చెరు వులు, కాలవలు, నిండుగా ఉన్నాయి. ప్రతీవాగు మీద చెక్ డ్యాము కనిపిస్తుందని కేసీఆర్ అంటే కేఅంటే కాలు వలు, సీఅంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు మొత్తం జయలమయం చేయి రైతన్నలకు అండగా నిల బడి రైతుబంధు ఇచ్చి రైతు బీమా ఇచ్చిన గొప్పవ్యక్తి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలకు నేను ఎంత సేవ చేసిన తక్కువే అని ఈ గ్రామ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చానన్నారు. మీ అందరికి రుణపడి ఉంటామన్నారు. ఎవరి సాయం లేకున్నాబాగా ఎదిగి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న బోయినపల్లి కుటుంబ సభ్యులను అందరు అభినందించాలన్నారు. నా శక్తి కొద్ది ఈ గ్రామం కోసం రోడ్డు సదుపాయాలను కల్పించామన్నారు. మహిళల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా ఎక్కువ గ్రామాల్లో మహిళలకు ఎక్కువ అవగాహన లేకపోవడం వల్ల టెస్టులు చేయించుకోవడం లేదు. బయట ప్రైవేటుగా ఏయించుకోవాలంటే చాలా ఖర్చు అవుతుందని ప్రతిమ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా క్యాన్సర్ శిబిరం మీకు ఉపయోగపడుతుందన్నారు. మీరు అందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ డా. హరిణి, ప్రతీక్, బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వంగల్ రూర్బ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపీలు పసునూరి దయాకర్, ఒద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ జడ్జిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కవితను చూసి తెలంగాణ సిగ్గుతో తలవంచుకుంటోంది: ఎంపి అరవింద్

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ మొదటి, ఇటీవలం ఉద్యమంలో ఎవరికి తలవంచలేదని, కానీ ఇప్పుడు మీ ప్రమేయం చూసి దేశం ముందు సిగ్గుతో తెలంగాణ తలవంచుతోందని ఎంపి అరవింద్ అన్నారు. బుధవారం ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు జారీ చేయడంపై ఎంటి అరవింద్ ట్వీట్టర్ వేదికగా పలు వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం 2014-2018 వరకు ఒక్క మహిళా కూడా మంత్రిగా లేదన్నారు. అప్పుడు నిజామబాద్ నుంచి ఎంపిగా ఉన్న కవిత పార్టీలో ఆధిపత్యానికి స్పష్టమైన కారణాల వల్ల మహిళలకు కేబినెట్‌లో అవకాశం లేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చేతిలో ఓడిపోయి, ఆ తరువాత నెపోటిజం కోటాలో కవిత ఎమ్మెల్సీ అయ్యారన్నారు. ఇప్పుడు ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలకకుట్రదారుగా రూపుదిద్దుకున్న తరువాత మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడాలని ఆమె హఠాత్తుగా భావించడం, ప్రజల దృష్టిని మరల్చడానికి ఆమె చేరిన వ్యర్థప్రయత్నం మాత్రమే అన్నారు.

## దర్యాప్తు సంస్థలకు, బిజెపికి ఏం సంబంధం?

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబంలో ఎవరిపై ఆరోపణలు వచ్చినా అది మొత్తం తెలంగాణ సమాజంపై వచ్చినట్లు చిత్రీకరించడం సబబుకాదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కవితకు నోటీసులు వస్తాయని ముందే తెలిసి, మహిళా చట్టంపై ధర్నా అని కొత్త రాగం అందుకున్నట్లు ఉం దన్నారు. దర్యాప్తు సంస్థలు వారి పని వారు చేసుకుంటారని, దానికి బిజెపికి ఏమీ సంబంధం ఉండదన్నారు. కక్షసాధింపు చర్యలకు మీరు పాల్పడుతారు కాబట్టి అందరూ మీ లాగే ఉంటారని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులు అన్ని కక్ష సాధింపేనా అని అన్నారు.

## 250 మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకోవాలి

### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో ఆర్డర్ కాపీ లేదని 250 మంది హోంగార్డులను తొలగించారని, వారిని విధుల్లోకి తీసుకోవాలని సిఎం కెసిఆర్‌ను ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. తొలగించిన నాటి వరకు వారు 10 సంవత్సరాలు వివిధ జిల్లాలో హోంగార్డులుగా విధులు నిర్వహించారన్నారు. ఆర్డర్ కాపీ లేదని విధుల నుంచి తొలగించడం దారుణం అన్నారు. 10 సంవత్సరాల నుంచి ఉద్యోగాలు లేక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ ఈ 250 మందిని విధుల్లోకి తీసుకుంటామని అసెంబ్లీలో హామీ ఇచ్చా ర న్నారు. కానీ వారిని విధుల్లోకి తీసుకోవడంలో జాప్యం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 250 హోంగార్డులను విధుల్లోకి తీసుకుంటామని మాట ఇచ్చారని, వారిని తీసుకోవాలన్నారు. కేబినెట్ సమావేశంలో ఈ 250 మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదు

### టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. బిఆర్ఎస్ (అప్పుడు టిఆర్ఎస్ పార్టీ) పార్టీలో 2014 నుంచి 2018 వరకు మహిళలకు పార్టీ పదవి కానీ మంత్రి పదవి కానీ ఇవ్వలేదన్నారు. ఇదేనా మీ మహిళా ప్రాధాన్యత అంటూ ప్రశ్నించారు. సోనియాగాంధీ ఎక్కువ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పనిచేశారన్నారు. అదేవిధంగా యుపిఏ చైర్ పర్సన్‌గా పని చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ, ఏఐసిసి అధ్యక్షురాలు, భారత ప్రధానిగా పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ అత్యున్నత పదవిని అధిరోహించారన్నారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ప్రభుత్వాలది అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించడంవల్ల ఎంతోమంది మహిళలు రాజకీయంగా చైతన్యవంతులు అయ్యారన్నారు. సాంకేతిక రంగంలో మహిళలు అభివృద్ధి చెందడం వారి కాళ్ల మీదవాళ్లు నిలబడ్డారంటే అది రాజీవ్‌గాంధీ కృషి ఫలితమేనన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ రాహుల్‌గాంధీ నక్సలైట్ భావాలు ఉన్నాయని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యం చేయడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీది శాంతియుత విధానం, సిద్ధాంతం అన్నారు. కవితకు ఈడి నోటీసులపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో తాను ఎలాంటి కామెంట్స్ చేయలేనన్నారు. గతంలో టిడిపిలో ఉన్న సుజనాచౌదరి లాంటి వారికి ఇలాంటి నోటీసులు ఇచ్చారన్నారు. బిజెపిలో జాయిన్ అవ్వగానే వారికి ఏమైందో అందరికి తెలుసునన్నారు. బిజెపిరాజకీయం కోసం ఏమైనా చేస్తుందన్నారు. ప్రతిపక్షాలపై ఈడీ, సిబిఐ దాడులు బిజెపికి అలవాటే అన్నారు.

## ఇడి, సిబిఐ, ఐటి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలు

### తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఇడి, సిబిఐ, ఐటి వంటి దర్యాప్తు సంస్థలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారాయని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులపై మంత్రి స్పందించి మీడియాతో మాట్లాడారు. కేంద్ర సంస్థలన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. వాటిని ఉపయోగించి ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. విపక్షాలను నిలువరించేందుకు నాయకులను బ్లాక్ మెయిల్ చేసేందుకు కేంద్ర వ్యవస్థలైన సిబిఐ, ఈడి, ఐటిలను బిజెపి వాడుకుంటున్నారన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కోసం ఈనెల 10వ తేదిన ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష చేయాలని నిర్ణయించగానే, ఈ నేపథ్యంలో నోటీసులు జారీ చేయడం బిజెపి కక్ష సాధింపు రాజకీయాలకు ఇది నిదర్శనం అన్నారు. తెలంగాణలో బిజెపి ఆటలు సాగవని, సిఎం కెసిఆర్ ఎవరికి తలవంచే రకం కాదని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ పార్టీ ఎండగడుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రతిపక్ష నాయకులను టార్గెట్ గా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారన్నారు. మరి బిజెపి నేతలపై ఎందుకు దాడులు జరగడం లేదని, వారందరూ నీతిమంతులేనా అని ప్రశ్నించారు.

## ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులు కక్ష సాధింపే: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం ఒక కక్ష సాధింపు చర్య అని, ఇది దుర్మార్గపు చర్య అని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. బుధవారం మేయర్ మాట్లాడుతూ లిక్కర్ స్కాం పేరుతో బిజెపి నాటకాలు ఆడుతుందన్నారు. మోడి విధానాలను ఎమ్మెల్సీ కవిత దారుణంగా ఉన్నాయన్నారు. బిజెపి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను వేధించేందుకు వాడుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. కవిత బిఆర్ఎస్ పార్టీ విస్తరణలో క్రియాశీలంగా ఉన్నందునే బిజెపి కక్ష కట్టిందన్నారు. సిబిఐ, ఈడిల విచారణ తీరు సరిగా లేదని, తప్పుడు కేసులు బనాయిస్తున్న బిజెపికి తెలంగాణలో తగిన గుణపాఠం చెబుతారని, కవితకు అందరూ అండగా ఉంటారన్నారు. ఢిల్లీలో మహిళ హక్కుల రక్షణకు, రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్న సమయంలో ఇటువంటి చర్యలు దురదృష్టకరమన్నారు.

## కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం?

### మహిళా దినోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం? కవిత దొంగ దందాను ప్రజల కోసం చేస్తున్నారా? రుణ మాఫీకి చేస్తున్నారా? జీతాలు ఇస్తున్నారా? నిరుద్యోగ భృతి ఇస్తున్నారా అం టూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. లిక్కర్ స్కాంతో బిఆర్ఎస్ వికెట్ క్లీన్‌బౌల్డ్ కాబోతుందన్నారు. ఈ స్కాంలో దోషులెవరిని మోడీ ప్రభుత్వం వదలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బండి సంజయ్‌తో పాటు మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి, కార్యదర్శి జయశ్రీ, జాతీయ మహిళా మోర్చా నాయకులు నళిని, కరుణాగోపాల్, తుల ఉమలు పాల్గొన్నారు. మహిళల గురించి ఆలోచించి, గౌరవించి, ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సాహించే పార్టీ బిజెపి మహిళలు శక్తి స్వరూపలు, దేవతలుగా కొలిచే సంస్కృతి మనదన్నారు. మహిళా ఇంకా వంట గదికే పరిమి తం కావాలనుకోవద్దన్నారు. అయినప్పటికీ వంటకే పరిమితమైన వాళ్లెందరో ఒకవైపు కుటుం బాన్ని పోషిస్తూనే, మరోవైపు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. వంటు చేసే యాదమ్మ మోదీగారికే వంటి పెట్టిందన్నారు. గంగమ్మ వంటి వాళ్లు ఈ రోజు టీవీల్లో యువతతో పోటీ పడుతున్నారన్నారు. తెలంగాణలో మహిళలకు అడుగడుగునా అవమానాలే, ప్రీతి హత్య జరిగితే కెసిఆర్ కొడుకుకు పరామర్శించే టైం లేదని, కానీ సానియా మీర్జా వద్దకు మాత్రం వెళతాడన్నారు. నరేంద్ర మోడి మహిళల గొప్పతనాన్ని అమెరికాలో చెప్పారన్నారు. బిజెపి సంస్థాగత పదవుల్లో 30శాతం మహిళలకు అవకాశం కల్పిస్తున్నాం అన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి మహిళలు కీలక పాత్ర పోషించాలని, మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలన్నారు.

## ఎస్‌బిఐలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. భారత రాష్ట్రపతిగా మహిళ ప్రాతినిధ్యం వహించడం ద్వారా దేశ సమాజం ఎదుగుదలలో పాలుపంచుకోవడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా సిజిఎం అమిత్‌జింగ్రాన్ అన్నారు. ఎస్‌బిఐలో వివిధ స్థాయిలో అత్యధిక పోసుల్లో మహిళలు ఉన్నారని చెప్పారు. తమ సంస్థలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ ఎండి గౌరీ, సీనియర్ రిపోర్టర్ కట్టా కవిత, హోప్ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ హిమజ, ఎస్‌బిఐ పదవీ విరమణ చేసిన మహారాఅలీలను అభినందించారు. అలాగే ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ నుపుర్‌జింగ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో డిజిపి భేటీ



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో భేటీ అయిన డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులతో బుధవారం నాడు డిజిపి అంజనీ కుమార్ భేటీ అయ్యారు. లక్డికాపూల్‌లోని తన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మహిళా జర్నలిస్టుల సాధక బాధకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు పోలీసు శాఖలో మహిళలకు పెరిగిన ప్రాధాన్యతను ఆయన వివరించారు. పోలీసు శాఖ అందిస్తున్న ఉత్తమ సేవలను, పురుషుల తో పోటీపడి మహిళా పోలీసులు అందిస్తున్న సేవలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కోవిడ్ సమయంలో పోలీసు శాఖ చేబట్టిన చర్యలను వివరించే చిన్నపాటి పుస్తకాన్ని మహిళా జర్నలి స్టులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐడి అదనపు డిజి మహేష్ భగవత్, శాంతి భద్ర తల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, తరుణ్ జోషి, డిఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ వి రవిందర్, ఆయన సతీమణి నిర్మల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగినులను సన్మానించారు. అలాగే వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన పి ఇందిర, ప్రవీణత, కల్యాణి, భవాని, పద్మా వతి, విద్య, పావని, సునీత, సంపతి, అన్నపూర్ణలను సన్మానించగా, పోటీల్లో గెలుపొందిన లీగల్ సెల్ విభాగ టైపిస్ట్ దివ్యాంగురాలైన నమితను ప్రత్యేకంగా అభినందించారు.

## బాసర అమ్మవారి సన్నిధిలో మహిళా ట్రైనీ ఐఎఎస్‌లు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** బాసర అమ్మవారిని ట్రైనీ ఐఎఎస్‌లు సందర్శించుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం బాసర అమ్మవారి సన్నిధికి దేశంలోని వివిధ రాష్ట్రాల క్యాడర్లకు చెందిన 15 మంది మహిళా ట్రైనీ ఐఎఎస్‌లు బాసరలోని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ ఆనవాయితీ మర్యాదలతో మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకకుంకుమార్చన పూజా కార్యక్రమాల తదుపరి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరిని పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఆలయ చిత్ర విశిష్టతను గూర్చి వీరికి వివరించారు.

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ను బెదిరించిన పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ నల్ల గొండ జిల్లాల్లో బడుగు, బలహీనవర్గాలను రాజకీయాలలో, ప్రధాన పార్టీ నేతలుగా ఉండకుండా అడ్డుపడుతూ తమ ఆధిపత్యం కోసం ఇలాంటి బెదిరింపులు, హత్యా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అవినీతి సొమ్ముతో అక్రమ కాంట్రాక్టర్లతో రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న కోమటిరెడ్డి అహంకారంతో ఈ విధంగా బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ మహాసభను నిర్వహించి నాటి నుంచి నేటివరకు అనేక పోరాటాలు నిర్వహించిన చెరుకు సుధాకర్‌గౌడ్‌ను చంపుతానని బెదిరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. కోమటిరెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి నిలబడినా చిత్తుచిత్తుగా ఓడించకతప్పదని, ఆయన పతనం నేటితో ప్రారంభమైందని హెచ్చరించారు. ఈ సంఘటనలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీనుంచి బహిష్కరించాలని, చెరుకు సుధాకర్ గౌడ్ ప్రాణానికి హానీ జరగకుండా పూర్తి బాధ్యత కోమటిరెడ్డి వహించాలని, అంతేకాకుండా సుధాకర్‌కు పూర్తి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ కుమార్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పోతగాని ఐలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్ తదితరులు



బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీచర్లు

## స్పౌజ్ బదలీలను వెంటనే చేపట్టండి

### సిఎం కెసిఆర్‌కు మహిళా టీచర్ల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** 2100 దరఖాస్తుల్లో కేవలం 30శాతం మాత్రమే స్పౌజ్ బదిలీలు చేపట్టి పూర్తిగా అవకాశం ఉన్న క్యాడర్లను పక్కకు పెట్టం వల్ల బదిలీల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆవేదన మిగిలిందని మహిళా ఉపాధ్యాయులు వాపోయారు. మిగిలిన 70శాతం స్పౌజ్ బదిలీలలను వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మహిళా టీచర్లు విజ్ఞప్తి చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మహిళల అవేదన తీర్చండి -స్పౌజ్ బదిలీలతో దంపతుల ను కలపండి అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. దంపతులుగా వేరువేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుండటంతో ఇటు కుటుంబానికి సరైన న్యాయం చేయలేకపోతున్నామని తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని వాపోయారు. చిన్నచిన్న పిల్లలకు కలిగిన ఉపాధ్యాయుల పరిస్థితి ఒకరకంగా ఉంటే వృద్ధాప్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన టీచర్ల పరిస్థితి మరోరకంగా ఉందని అన్నారు. సుమారు 2100మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు కేవలం 650మందినే బదిలీ చేశారని, మిగిలిన వారంతా బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎన్నో క్లిష్ట సమస్యలను పరిష్కరించి సిఎం కెసిఆర్ తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టీచర్లు విజయలక్ష్మి, రమాదేవి, షబానాలతోపాటు వివిధ జిల్లాలను నుంచి వచ్చిన టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాజిక న్యాయమేది?

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా బిసిలకే అవకాశం ఇవ్వాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనలో ముగ్గురు అగ్రకుల సామాజిక వర్గాల వారికి కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 50శాతం పదవులు బడుగు, బలహీనవర్గాలకు ఇస్తామని పార్టీ రాజ్యాంగంలో రాసుకున్నామని చెప్పిన సిఎం కెసిఆర్ గతంలో జరిగిన ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో, అదేవిధంగా రాజ్యసభ పదవుల్లో,మళ్ళీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాలకే పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పక్కరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి తమ రాష్ట్రంలో 18ఎమ్మెల్సీ ఎన్నికల భర్తీలో ఎస్సీ,ఎస్టీ ,బిసిలకు 14పదవులు ఇచ్చి రాజకీయంగా అవకాశం కల్పిస్తే...కెసిఆర్ మాత్రం అగ్రకులాల వారికి అగ్రతాంబూలం ఇస్తున్నాడమన్నారు. గతంలో ఉన్నటువంటి ముగ్గురు ఎమ్మెల్సీలలో ఒకరైన గంగాధర్‌గౌడ్ బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని పక్కకు పెట్టి ,వెలమ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కుమార్‌కు మాత్రం మళ్ళీ అవకాశం కల్పించడం వెనక ఉన్న మతలబేంటని ప్రశ్నించారు. జెండాలు మోసి, జిందాబాదులు కొట్టేది బిసిలైతే పదవులు మానరతం అగ్రకులాలకు ఇస్తారా అని ప్రశ్నించారు. ఇదే వైఖరి అవలంభిస్తే బిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో మనుగడ సాధించడం కష్టమవుతుందని ఆయన అన్నారు. త్వరలో ప్రకటించే గర్నర్‌కోటాలైనా ఇద్దరు బిసిలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -25

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగాతగ్గాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజు లో 25పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,855 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3996మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,30,054 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,608మంది కోలుకోగా (99.50శాతం) బుధ వారం 21 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 136 కు చేరింది. బుధవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## వాగులో పడి తాత, మనవడు మృతి



పిట్టల వెంకటయ్య, జశ్వంత్ (ఫైల్)

**ములుగు, మార్చి 8 ప్రభాతవార్త:** మనవడికి ఈత నేర్పడానికి వెళ్లి వాగులో పడి తాత, మనవడు మృతిచెందిన సంఘటన అడవిమజీద్ గ్రామంలో చోటు చేసుకుంది. ములుగు ఎస్ఐ రంగాకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలపరిధిలోని అడవిమజీద్‌గ్రామానికి చెందిన పిట్టల వెం కటయ్య(60), మనవడు జశ్వంత్(12) ఇద్దరు కలిసి మంగళవారం మధ్యా హ్నం పొలం వద్దకు వెళ్ళొస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు. రాత్రి 7అవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్ళి చూడగా అక్కడ కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాలు అంతా వెతికినప్పటికీ కనిపించకపోగా కొండపోచమ్మ సాగర్ కాలువ సమీపంలో మృతుని టివిఎస్ వాహనం, బట్టలు, చెప్పులు కనిపించాయి. దీంతో వెం టనే కాలువలో వెతికిన ఫలితం లేకపోగా పక్కనే ఉన్న కుడిగుంట్ల వాగు గుంతలో వెతకగా అందులో తాత, మనవడి శవాలు దొరికాయి. మనవడికి ఈత నేర్పించడం కోసం తాత వాగు వద్దకు వెళ్ళగా వాగుగుంత లోతుగా ఉండడంతో అదుపుతప్పి గుంతలో పడిపోయారని బుధవారం పోలీస్‌స్టేషన్‌లో కుటుం బసభ్యులు ఫిర్యాదు చేశారు. వీరి మరణానికి ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాత, మనవడి మృతితో గ్రామంలో విషా దఛాయలు అలుముకున్నాయి. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సిరీస్ కోసం రెండు జట్లు అమీ తుమీ



## నేడు అహ్మదాబాద్‌లో బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్ట్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టుకు భారత్ సిద్ధం అవుతోంది. ఆసీస్ కూడా సిరీస్‌ను సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సిరీస్‌ను కైవసంచేసుకోవాలంటే టీమిండియా విధిగా గెలవాలి లేదా డ్రాగా ముగియాలి. అదేసమయంలో ఆస్ట్రేలియాకు తప్పక నెగ్గాల్సిన పరిస్థితి. ఇక ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.

ఈమ్యాచ్‌కోసం భారత్ రెండు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. బ్యాట్‌తో విఫలం అవుతున్న వికెట్ కీపర్ శ్రీకర్‌భరత్, శ్రేయస్ అయ్యర్‌లను పక్కటనపెట్టి వారిస్థానాల్లో సూర్యకుమార్‌యాదవ్ ఇషాన్‌కిషన్‌లను తుదిజట్టులోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. ఇక పిచ్‌లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలిమూడు టెస్టులు స్పిన్‌ట్రాక్‌పై జరగ్గా నాలుగో టెస్టుకోసం ఆల్‌రౌండ్ వికెట్‌ను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. తొలిరెండురోజులపాటు బౌన్స్ ఉండటంతో చివరిరెండురోజులు స్పిన్నర్లకు అనుకూలించేలా పిచ్‌ను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. ఇక ఈమ్యాచ్‌కోసం రెండు పిచ్‌లను సిద్ధంచేసారు. పేస్‌ట్రాక్‌ను రెడీచేస్తేమాత్రం భారత్‌ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగుతుంది. ఆసందర్భంగా శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నేరుగా ఫైనల్‌కు చేరాలంటే భారత్ విధిగా చివరి టెస్టులో గెలిచి తీరాలి. డ్రాచేసుకున్నా ఓడినా భారత్ ఫైనల్‌కు చేరే అంశం.

న్యూజిలాండ్, శ్రీలంక జట్లమధ్య జరిగే సిరీస్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. మూడో టెస్టులో నెగ్గిన ఆసీస్ ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు అర్హత సాధించింది. నాలుగో టెస్టులోభారత్ ఒకవేళ ఓడితే అప్పుడు కివీస్‌చేతిలో శ్రీలంక టెస్టుసిరీస్‌ను ఓడాలిస ఉంటుంది. ఇక టీమిండియా తుదిజట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పూజారా, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, ఉమేశ్‌యాదవ్,సిరాజ్‌లున్నారు.

# సిరీస్ డ్రాగా ముగిసినా మేం బేఫికర్



## ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్

**మోతేరా:** భారత గడ్డపై జరుగుతున్న నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని డ్రాచేసుకున్నా చాలని ఆస్ట్రేలియా టీమ్ తాత్కాలిక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పేర్కొన్నాడు. గురువారంనుంచి గుజరాత్‌లోని మోతేరా స్టేడియంలో నాలుగోటెస్టు ప్రారంభం నేపథ్యంలోస్టీవ్‌స్మిత్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. తొలిరెండు టెస్టుల్లోభారత్, మూడో టెస్టులో ఆసీస్ విజయం సాధించాయి. ప్రస్తుతం 1:2తో సిరీస్‌లో వెనకబడిన ఆసీస్‌టీమ్ చివరిటెస్టులో గెలిస్తేనే సిరీస్ డ్రా అవుతుంది. తల్లి ఆరోగ్యం క్షీణించడంతో ఆసీస్ కెప్టెన్ కమిన్స్ స్వదేశానికి వెళ్లిపోయాడు. దీనితోనాలుగోటెస్టులోను కెప్టెన్గా టీమ్‌ను స్మిత్‌నడిపిస్తున్నాడు. భారత్‌గడ్డపై టీమిండియాతో రెండు టెస్టుల్లో గెలవడం ఏ జట్టుకైనా చాలా పెద్దరికార్డు అని, కానీ సిరీస్ ప్రారంభంలో మేం గెలిచే అవకాశాలు సృష్టించుకోలేకపోయామన్నారు. వాస్తవానికి ఆసీస్‌కంటే భారత్‌కే ఇపుడు చివరిటెస్టులో గెలుపు అవసరమని, సిరీస్‌లో 2:1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా అహ్మదాబాద్ టెస్టులో గెలిస్తే ఐసిసి వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్‌ని ఖరారుచేసుకుంటుంది. ఒకవేళ ఓడితేమాత్రం న్యూజిలాండ్, శ్రీలంక మధ్యజరిగే రెండు టెస్టుల సిరీస్‌పలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆసీస్‌జట్టు ఫైనల్ బెర్తును ఖరారుచేసుకుంది. అందువల్లనే చివరిటెస్టులో ఆసీస్ చెలరేగిపోయే అవకాశం కూడా లేకపోలేదు.

# పీలే ఆస్తుల్లో 70% పిల్లలకే!






**బ్రాసిలియా:** బ్రెజిల్ లెజండరీ ఫుట్‌బాల్ ఆటగాడు పీలే గత ఏడాది డిసెంబరులో కన్నుమూసిన సంగతి తెలిసిందే. తాజాగా పీలేకు సంబంధించిన ఆస్తుల పంపకాలు లాయర్ల సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించారు. పీలే కోరికమేరకు వీలునామాలో ఆస్తిలో 30శాతం ఆతని భార్యకు చెందితే మిగిలిన 70శాతం వాటా ఆయన పిల్లలకు పంచాడని తేలింది. పీలే మొత్తం మూడు వివాహాలుచేసుకోగా ఇద్దరితో విడిపోయాడు. చివరిగా 2010నుంచి మార్సియా సిబెలే హోకితో సంబంధం కొనసాగించాడు.

2016లో ఆమెను పెళ్లిచేసుకున్నాడు. పీలే తుదిశ్వాసవరకూ మార్సియా ఆతని పక్కనే ఉండి సపర్యలుచేసింది. అందుకు మరణానంతరం తన ఆస్తిలో 30శాతం వాటా ఇవ్వాలని వీలునామారాసాడు. పీలే చివరిరోజుల్లో గడివపిని గౌరోజాలోని మాన్షన్ హౌస్ విల్లా మార్సియాకు వెళ్లింది. సావోపోలోలోని రిసార్టుకూడా ఆమెకే దక్కుతుంది. మిగిలిన 70శాతం ఆస్తులు పీలే పిల్లలు పంచుకుంటున్నారు. పీలేకు ఏడుగురు పిల్లలు ఉన్నారు. ప్రపంచానికి పరియంలేని మరో కుమార్తెకూడా వీరితో సమానంగా ఆస్తిని పంచుకుంటున్నది. 70శాతం ఆస్తులను ఎనిమిది మంది సమానంగా పంచుకోవాలని రాసాడు. ఆప్రకారమే ఆస్తుల పంపకాలు జరుగుతాయని లాయర్లు తెలిపారు.

# బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ పూర్తి



**న్యూఢిల్లీ:** టీమిండియా అగ్ర శ్రేణి ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్ లోశస్త్రచికిత్స పూర్తి అయిం ది. 2019 నుంచి వెన్నుగాయంతో బాధపడుతున్న బుమ్రా గడచిన ఆరునెలలుగా క్రికెట్‌కి దూరంగా ఉంటున్నా డు. దాంతో వెన్నుగాయం సమస్య పూర్తిగా తొలగిపోవాలంటే సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించడంతో ఇటీవల న్యూజిలాండ్‌కువెళ్లిన బుమ్రా సర్జరీ చేయించుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్టుప్లేయర్ కావడంతో ఈస ర్జరీ ఖర్చుమొత్తం బిసిసిఐ భరిస్తోంది. న్యూజి లాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కౌటె న్ పర్యవేక్షణలో బుమ్రాకి సర్జరీ విజయవం తంగాపూర్తి అయినట్లు బిసిసిఐ ప్రకటించిం ది. బుమ్రా కనీసం ఒక ఆరునెలలు క్రికెట్‌కి దూరంగా ఉండాలి. మార్చి 31నుంచి ప్రారం బం అయ్యే ఐపిఎల్ 2023తోపాటు పాక్‌గ డ్డపై జరగాల్సిఉన్న ఆసియాకప్ 2023కి కూడా బుమ్రా దూరంఅవడం ఖాయమని తెలుస్తోంది.భారత్ వేదికగా ఈఏడాది అక్టోబరునవంబరులో వన్డేప్ర పంచకప్ జరగనుంది. ఈ టోర్నీ టూమ్‌కి బుమ్రా ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంది. బిసిసిఐ టార్గెట్‌కూడా బుమ్రాని వరల్డ్‌కప్‌టైమ్‌కి ఫిట్‌గా ఉంచాలని తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఆసియా కప్ 2022, టి20 వరల్డ్‌కప్2022లో బుమ్రా లేకపోవడంతో భారత్ జట్టు బౌలింగ్‌లో బలహీనంగా కనిపించింది.



# నేనుకూడా ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు వెళతా!

## బాలీవుడ్‌నటి సైయామి ఖైర్

**ముంబయి:** మహిళా క్రికెట్ ఫీవర్ ప్రతి ఒక్కరికీ పాకింది. తొలిసారిగా బిసిసిఐ ఆధ్వర్యంలో మహిళల ప్రీమియర్‌లీగ్ జరుగుతుంఒది. కొత్తతరం చిన్నారులు క్రికెట్‌ను కెరీర్‌గా మలుచుకోడానికి ఈ లీగ్ అక్కరకొస్తుందని క్రీడా విశ్లేషకులు చెపుతున్నారు. సంపాదనతోపాటు క్రేజ్‌ను కూడా దక్కించుకున్నారు. తాజాగా ఒక బాలివుడ్ క్వీన్ కూడా వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కు వెళతానని వెల్లడించింది. అంతేకాకుండా తానుప్రాక్టీస్‌చేస్తున్న విడియోను తన సోషల్‌మీడియా ఖాతాలో షేర్‌చేసింది. బాలివుడ్‌నటి సైయామి ఖేర్ తెలుగులో సాయిధరమ్‌తేజ్ తొలిసినిమా రేయ్ హీరోయిన్. నాగార్జునతో వైల్డ్‌డాగ్‌చిత్రంలోనూ నటించింది. హిందీ మరాఠి భాషల్లోను సినిమాలుచేసింది. తాజాగా తన స్నేహితులతోకలిసి క్రికెట్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియోను సోషల్‌మీడియాలో పోష్టుచేసింది. ఇపుడు 11 మందిని జట్టుగా కట్టి ఆడుతున్నానని, మహిళల ప్రీమియర్‌లీగ్‌చూడటం ఆనందంగా ఉంది. నా చిన్ననాటికలను నిజంచేసుకోడానికి ఎలాంటి షూటింగ్‌లు లేకపోతే వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కోసం వెళ్తానని ప్రకటించింది

# వాణిజ్యం

# పదోన్నతుల్లో గూగుల్ సెన్సేషన్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉద్యోగుల విషయంలో కంపెనీలు ఆచితూచి అడుగు వేస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా యుఎస్ టెక్ దిగ్గజం గూగుల్ ఇటీవలి కాలంలో అనేకమంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా ప్రమోషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ యేడాది తక్కువ మందిని సీనియర్ స్థానాలకు ప్రమోట్ చేయనున్నట్లు ఇప్పటికే ఉద్యోగులకు వెల్లడించినట్లు సమాచారం. ప్రమోషన్ ప్రక్రియ మేనేజర్ నేతృత్వంలో ఉండనుంది. గత సంవత్సరం ప్రక్రియకు సమానం ఉంటుంది. నియామకాలు నెమ్మదిగా ఉన్నందున ఎల్6, అంతకంటే ఎక్కువ స్థాయిలో తక్కువ ప్రమోషన్లు ఉండనున్నట్లు తెలుస్తోంది. గూగుల్ తీసుకొచ్చిన కొత్త పనితీరు సమీక్ష వ్యవస్థ గ్రేడ్‌ని అమలు చేస్తున్నందున ఈ పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ వృద్ధికి అనుగుణంలో సీనియర్, నాయకత్వ పాత్రల్లో సరిపడా సంఖ్యలో గూగ్లర్లను ఉండేలా చూడడమే కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇ-మెయిల్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం. కంపెనీలో మిడిల్ మేనేజ్ మెంట్ స్థాయిలో ఉద్యోగుల పనితీరు, ఉత్పత్తులను సమర్థవంతంగా తీసుకురాగల సామర్థ్యం గురించి ఆందోళనల నేపథ్యంలో ప్రమోషన్ల విధానంలో మార్పులకు కంపెనీ దిగిందని తెలుస్తోంది. అయితే కంపెనీ గత యేడాది దీనికి సంబంధించి ఒక అంతర్గత సర్వేను కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పదోన్నతి పొందాలనుకునే టెక్నికల్ ఉద్యోగుల 6-8 మధ్య తమను తాము స్వయంగా నామినేట్ చేసుకోవచ్చని గూగుల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొంది. ఆర్థిక సంక్షోభం కారణంగా టెక్ దిగ్గజం భారీగా ఆదాయ కోతలను ఎదుర్కొంది. ఈ క్రమంలో జనవరిలో ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. అయితే తొలగించిన ఉద్యోగులకు స్థానిక చట్టాలకు అనుగుణంగా పరిహారాలను అందిస్తున్నట్లు అప్పట్లో వెల్లడించారు.



## ఫెడ్ రిజర్వ్ హెచ్చరికలతో మార్కెట్లకు బ్రేక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆర్థిక అస్థిరతలకు కారణమైన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఫెడ్ చేస్తున్న చర్యలు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఇకపై వడ్డీరేటు కూడా వేగంగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా ఫెడ్ చైర్మన్ రేట్ల పుంపు గురించి సంచలన ప్రకటన చేయడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. సెంట్రల్ బ్యాంకు పాలసీ రూపకర్తలు ఊహించిన దానికంటే వడ్డీరేట్ల పెంపు ఎక్కువగా ఉండే అవకాశంఉందని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ఈ ప్రకటనతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కుప్ప కూలాయి. దీనికి తోడు డాలర్ భారీగా బలప



డింది. తాజా ఎకనమిక్ డేటా ప్రకారం రానున్న కాలంలో వడ్డీరేట్ల పెంపు గతంలో ఊహించినదాని కంటే ఎక్కువగా ఉండనుందని పావెల్ హెచ్చరించారు. ఎకనమిక్ డేటా వేగవంతమైన పాలసీ టైటనింగ్ అవసరమని సూచించినట్లయితే, దానికి అనుగునంగా రెట్ల పెంపు వేగాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పావెల్ తెలిపారు. గత డిసెంబరులో ఫెడ్ అధికారులు టర్మినల్ రేటును 5.1శాతంగా నిర్ణయించారు. అయితే తాజాగా పావెల్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఇది రానున్న రోజుల్లో 5.5శాతం-575శాతం మధ్యకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే అంతిమంగా రేట్లు ఎంత వరకు పెరుగుతాయనే విషయాన్ని మాత్రం పావెల్ ప్రకటించలేదు. ద్రవ్యోల్బణం విషయంలో అమెరికా సెంట్రల్ బ్యాంకు తీసుకునే నిర్ణయాలను భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల సెంట్రల్ బ్యాంకులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటాయి. అయితే ఈసారి పావెల్ ప్రకటన చూస్తుంటే రేట్ల పెంపు 50 బేసిస్ పాయింట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది.

## ఈవీలు పెరుగుతున్న కొద్దీ చైనాపై ఆధారపడాల్సిందే: జిటిఆర్ఐ

**న్యూఢిల్లీ, మార్చి 8:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ మద్దతుతో పాటు ప్రజలు కూడా పర్యావరణహితమైన వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెరుగుతున్నా కొద్దీ చైనాపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుందని ప్రముఖ ఎకనామిక్ థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. ముఖనంయగా భారత్ ముడి సరుకులతో పాటు బ్యాటరీ, మినరల్స్ ప్రాసెసింగ్ కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని జిటిఆర్ఐ నివేదిక తెలిపిం ది. అంతేకాకుండా ఈవీల వల్ల బ్యాటరీ తయారీ, వినియోగం, రీసైక్లింగ్ పెరగడంతో కాలుష్యం కూడా అధికంగా పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఉత్పత్తి అవుతున్న లిథియంలో 60శాతం చైనాలోనే ప్రాసెస్ అవుతోంది. ఇదికాకుండా 65శాతం కోబాల్ట్, 93శాతం మాంగనీస్‌లను ఆ దేశం ప్రాసెస్ చేస్తోంది. లిథియం అయాన్ సేల్స్‌లో వాడే కేథోడ్, యానోడ్స్‌ను చైనాకు చెందిన కంపెనీలు తయారు చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా ఈవీల ఉత్పత్తి ఊపందుకుంటే ముడి సరుకుల కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో ఈవీల వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై ప్రభావం ఉంటుందని, దిగుమతులు, విద్యుత్ వినియోగం పెరగడం, ప్రభుత్వ రవాణా నెమ్మదించడం, లిథియం లభ్యత వంటి అంశాల్లో సవాళ్లను పరిష్కరించే చర్యలు ఉండాలని జిటిఆర్ఐ సహ-వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు. ముఖ్యంగా ఈవీల్లో వాడే లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్ వంటి ఖనిజాల వాడకం వల్ల వాటి వెలికితీత, ప్రాసెస్, రవాణా, నీటి కాలుష్యం వంటి అంశాలను మరువకూడదని అజయ్ పేర్కొన్నారు.



## మార్కెట్ వాటాలో మారుతి వెనుకంజ!

**చెన్నై, మార్చి 8:** ఈ యేడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి రిటైల్ వాహన అమ్మకాల్లో గణనీయమైన వృద్ధి నమోదైన విషయం విదితమే. అందులో ప్రధాన వాహన తయారీ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుండాయ్‌లు మార్కెట్ వాటా కోల్పోయాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) ప్రకటనలో తెలిపింది. టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా కంపెనీలు తమ వాటాను పెంచుకు న్నాయి. తాజా ఫాడా రిటైల్ డేటా ప్రకారం గత నెల మారుతి సుజుకి మార్కెట్ వాటా 42.36 శాతం నుంచి 41.40 శాతానికి, హుండాయ్ వాటా 14.95 శాతం నుంచి 13.62 శాతానికి తగ్గాయి. ఇదే సమయంలో టాటా మోటార్స్ తన వాటాను 13.16శాతం నుంచి 13.57శాతానికి, మహీంద్రా గతేడాది 7.06శాతం నుంచి ఏకంగా 10.22 శాతంతో రెండంకెల వృద్ధిని, కియా ఇండియా 5.27 శాతం నుంచి 6.81శాతానికి మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. వీటితో పాటు టయోటా కిర్లోస్కర్ మోటార్, స్కోడా ఆటో కూడా తమ వాటాలో గణనీయంగా వృద్ధిని సాధించాయి. హోండా, ఎంజీ మోటార్స్, నిస్సాన్, రెనాల్ట్ కంపెనీల వాటా తగ్గిందని ఫాడా పేర్కొంది.

## హాట్‌స్టార్‌లో హెచ్‌బిఒ కంటెంట్ క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యూజర్లకు బ్యాడ్ న్యూస్. ఇప్పటికే ఐపిఎల్ ప్రసారాలు దూరం కాగా, ఇప్పుడు హాలీవుడ్ సినిమాలు అందించే హెచ్‌బిఒ కంటెంట్ కూడా కనుమరుగు కానుంది. మార్చి 31 నుంచి ఈ ప్రసారాలు నిలిచిపోనున్నాయి. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ విషయాన్ని ధృవీకరించింది. హెచ్‌బిఒ కంటెంట్ ఇక హాట్‌స్టార్‌లో ఉండబోదని తెలిపింది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఇప్పటికే 10 భాషల్లో లక్ష గంటలకుపైగా అందుబాటులో ఉన్న టివిషోలు, సినిమాలు, ప్రధాన స్పోర్ట్స్ ఈవెంట్లను ఆనందించొచ్చని ట్వీట్‌లో పేర్కొంది. హెచ్‌బిఒ ఒరిజినల్ షోలను డిస్నీస్టార్ 2016 నుంచి ప్రసారం చేస్తోంది. ఇందుకోసం హెచ్‌బిఒతో 2015 డిసెంబర్‌లో ఒప్పందం చేసుకుంది. హాట్‌స్టార్ కాస్త 2020లో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌గా మారిన తర్వాత కూడా ఈ ఒప్పందం కొనసాగింది. ముఖ్యంగా హెచ్‌బిఒలో ప్రసారం అయ్యే గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కు భారత్‌లో చాలా మందే అభిమానులు ఉన్నారు. అమెరికాలో ప్రసారం అయ్యే రోజే హాట్‌స్టార్‌లనూ అందుబాటులోకి వచ్చేది. వీటితో పాటు హెచ్‌బిఒలో అందుబాటులో ఉండే హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను వీక్షించేవారు. ఇకపై హాట్‌స్టార్‌లో ఆ కంటెంట్ లభించదు.

## చివరి నిమిషంలో స్టాక్ సూచీలకు లాభాలు

**ముంబై, మార్చి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, చివరి నిమిషంలో లాభాల్లోకి మళ్లాయి. వడ్డీరేట్ల పెంపుపై ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, మన సూచీలు మాత్రం సానుకూలంగా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,916.10 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 123.63 పాయింట్లు పెరిగి 60,348.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్లు లాభపడి 17,754.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెండేళ్ల తర్జనభర్జనల తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లయిన కపిల్ వాద్వాన్, ధీరజ్ వాద్వాన్‌లను ఐడిబిఐ బ్యాంకు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించింది. బుధవారం ఐడిబిఐ బ్యాంకు షేరు 0.51 శాతం నష్టపోయి రూ.48.95 వద్ద ముగిసింది. అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వరుసగా ఆరో రోజూరాణించాయి. రుణాల ముందస్తు చెల్లింపు, జీక్యూజీ పార్ట్‌నర్స్ మరిన్ని వాటాలను కొనుగోలు చేయనుందన్న సమాచారం నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి.





## ఎయిర్ ఇండియాలోనే మహిళా పైలట్లు ఎక్కువ

**న్యూఢిల్లీ, మార్చి 8:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తన 1,825 మంది పైలట్లలో 15శాతం మంది మహిళా పైలట్లు ఉన్నారని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లను కలిగిన ఏకైక విమానయాన సంస్థగా తాము అవతరించామని తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థలోని ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని 90 కంటే ఎక్కువ విమానాలను మొతనంత మహిళలతోనే షెడ్యూల్ చేశామని, ఈ విమానాలను దేశీయ, అంతర్జాతీయ రూట్లలో నడుపుతున్నట్లు సంస్థ పేర్కొంది. పూర్తిగా మహిళలలో నడుస్తున్న ఈ 90కిపైగా విమానాల్లో ఎయిర్ ఇండియా నుంచి 40, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గల్ఫ్ రూట్లో 10 అంతర్జాతీయ ఫ్లైట్లు, ఎయిర్ ఏసియా ఇండియాలోని 40కిపైగా విమానాలు దేశీయంగా ప్రయాణిస్తున్నాయి. అంతేకాకుండా ఎయిర్ ఇండియాలోనే మొత్తం సిబ్బందిలో 40 శాతానికిపైగా మహిళలు ఉన్నారని, 1825 మంది పైలట్లలో 275 మంది అంటే 15శాతం మహిళా పైలట్లతో ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లు దేశంలో ఉన్నారని ఎయిర్ ఇండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ అన్నారు. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని మొత్తం సిబ్బందిలో మూడింట ఒక వంతు మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14